www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 331 | శనివారం | 02-11-2024 | కరీంనగర్ Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar** పేజీలు: 12+8 | వెల రూ. 5.00

బిజెపిని ఓడించేందుకు ఐక్యత అనివార్యత

చైనా పెట్టుబడులకు గేట్లు తెరిచిన మోడీ సర్కార్

తూర్పు లడాఖ్ సరిహద్దులో... 'ఇక సాధారణ గస్తీ'

లోపలి పేజీల్లో

ఒత్తిళ్లకు తలొగ్గం

- ప్రజల ఆశలను బిసి కమిషన్ వమ్ము చేయదు
- ప్రతిష్టాత్మకంగా బిసి కులగణన సర్వే
- క్షేత్రస్థాయి పరిశీలనలో విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- ప్రతిపక్షాలు అపోహలు సృష్టించొద్దు
- బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నవంబర్ 6 నుంచి చేపడుతున్న కులగణన సమగ్రకుటుంబ సర్వే ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందని బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ వెల్లడించారు. ఇది బృహత్తర కార్యక్రమని మిస్ కాకుండా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశలను బిసి కమిషన్ వమ్ము చేయదని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిడికి తలొగ్గే ప్రసక్తే లేదన్నారు. బిసిల రిజర్వేషన్ అంశంపై ఉన్నది ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనకు సంబంధించిన విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు వివిధ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. వారి సమస్యలను ఓపికగా చైర్మన్‌తో పాటు సభ్యులు ఆలకించారు. దాదాపు 9 గంటల పాటు ఓపికగా అందరి నుంచి విన్నపాలు అందుకున్నారు. సాయంత్రం బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే మిస్ అయితే మళ్లీ ఎప్పుడు జరుగుతుందో తెలియదని, రాష్ట్రంలో ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారు? బిసిలు, ఒసిలు, ఎస్సి, ఎస్టిలు, మైనార్టీలు , సంచార జాతులు ఎంతమంది ఉన్నారో ఈ సర్వే ద్వారా వెల్లడవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రాష్ట్రంలో ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితిని అంచనా వేయడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలందరూ ఈ సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబర్6నుంచి 90 వేల మంది ఎన్యుమరేటర్లతో సమగ్ర కుటుంబ సర్వే జరపబోతున్నదని తెలిపారు. ప్రతిపక్షాలు లేని అపోహలు సృష్టించకుండా సర్వేకు సహకరించాలని కోరారు. కోర్టులంటే తమకు అపార గౌరవం

తరువాయి 2లో

6 నుంచి 'ఇంటింటికీ సమగ్ర సర్వే'

సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు

ప్రజాపక్షం/హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'ఇంటింటికి సమగ్ర సర్వే'(కులగణన)కు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభంకానున్న ఈ సర్వేలో 85 వేల మంది ఎన్యూమరేటర్లు పాల్గొననున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక అబ్జర్వర్, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు పర్యవేక్షించనున్నారు. 'ఇంటింటికీ సమగ్ర సర్వే'లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనున్ననేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలు ఒక పూట మాత్రమే పని దినం పనిచేయనుంది. ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలలో హాజరై, ఆ తర్వాత మధ్యాహ్నం నుంచి సర్వేలో పాల్గొనన్నారు. ఈ సర్వేలో ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు సర్వే నుంచి మినహాయించారు. ఈ సర్వేలో విద్యాశాఖ నుంచి సుమారు 50 వేల ఉపాధ్యాయులు పాల్గొనున్నారు. ఇందులో సెకండరీ గ్రేడ్ టీచర్లు

తరువాయి 2లో

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంపు

అన్ని ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు 40 శాతం పెంపు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ప్రజాపక్షం/హైదరాబాద్:

దీపావళి పండుగ సందర్భంగా అన్ని ప్రభుత్వ వసతి గృహ విద్యార్థుల డైట్,కాస్మోటిక్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకులతో పాటు వికలాంగుల, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని విద్యా సంస్థలలోని విద్యార్థులకు సుమారు 40 శాతం వరకు చార్జీలను పెంచారు. పెంచిన చార్జీలు నవంబర్ 1 నుంచి (శుక్రవారం) అమలులోనికి రానున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. గడిచిన ఏడు సంవత్సరాల నుంచి ఆహార ధాన్యాలు, ఇతర ధరలు పెరిగిన నేపథ్యంలో డైట్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం వరకు పెంచాలని అధికారుల కమిటీ ప్రభుత్వానికి ప్రతిపాధించింది. దీంతో పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచింది. పెంచిన ధరలను తక్షణమే అమలులోనికి తీసుకొచ్చింది. కాగా 2016–17 సంవత్సరంలో మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన విషయం తెలిసిందే. పెరిగిన ధరలు రాష్ట్ర వ్యాప్తంగా 7,65,705 మంది విద్యార్థులు

తరువాయి 2లో

ముసుగు తొలగిస్తే కోర్టుకెళతాం

- మేం చేసిన 20 ఫిర్యాదులకు జవాబివ్వలేదు
- మీకు సలహాలిచ్చేదెవరో మాకుతెలియదు
- రాజ్యాంగ విధులు మరచిపోయారా?
- హర్యానా ఫలితాలపై ఇసికి కాంగ్రెస్ లేఖ

న్యూఢిల్లీ : హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు, అవకతవకలు జరిగాయన్న ఆరోపణలను ఎన్నికల సంఘం తిరస్కరించడంతో కాంగ్రెస్‌పార్టీ తీవ్రస్థాయిలో ప్రతి విమర్శలు చేసింది. తటస్థ విధానం అనుసరించాల్సిన ఎన్నికల సంఘం హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఒకవేళ పూర్తిగా ముగుసు తొలగించేసి నిజస్వరూపం చూపించే వ్యాఖ్యలు చేయడమే లక్ష్యంగా భావించినట్లయితే అదంతా తప్పు అని చెప్పేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతప్ప తమకు వేరేమార్గం లేదని కాంగ్రెస్‌పార్టీ ఘాటుగా స్పందించింది. ఈ మేరకు శుక్రవారం నాడు భారత ఎన్నికల సంఘానికి (ఇసిఐ) కాంగ్రెస్‌పార్టీ ఒక లేఖ రాసింది. ''మీకు సలహాలిచ్చేదెవరో, మార్గదర్శనం చేసేదెవరో మాకు తెలియదు, మీరు రాజ్యాంగ విధులు మరచిపోయినట్లు కనిపిస్తున్నది'' అని లేఖలో విమర్శించింది. ఎక్స్ వేదికగా ఆ లేఖను కాంగ్రెస్‌పార్టీ షేర్ చేసింది. ఇరవై అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మేం చేసిన ఫిర్యాదులకు మీరు సమాధానం చెప్పలేదని ఎన్నికల సంఘాన్ని విమర్శించింది. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి–క మ్యూనికేషన్ల విభాగం ఇన్‌ఛార్జి జైరామ్ రమేశ్ సహా తొమ్మిది మంది కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈ లేఖపై సంతకాలు చేశారు. ''మేం చేసిన ఫిర్యాదులపై మీరు ఇచ్చిన స్పందనను మేం చాలా జాగ్రత్తగా, శ్రద్ధగా అధ్యయనం చేశాం, కేంద్ర ఎన్నికల సంఘం తనకుతాను 'క్లీన్‌చిట్' ఇచ్చుకోవడం ఆశ్చర్యం కాదు, కానీ ఆ సమయంలో మేం దీనిని సాధారణ విషయంగానే తీసుకుని వదిలేశాం, ఐనప్పటికీ కూడా ఎన్నివకల సంఘం ఆ స్పందనలో చూపించిన నమ్రత, హెచ్చరిక చేస్తూ ఉపయోగించిన భాష, భారత జాతీయ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా చేసిన ఆరోపణలు చదవిన తర్వాత మేం తిరిగి సమాధానం సమర్పించవలసిన

తరువాయి 2లో

శంషాబాద్ విమానాశ్రయంలో

రూ.7 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు స్మగ్లింగ్

ప్రజాపక్షం/హైదరాబాద్

బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ స్మగ్లింగ్ ముఠా గుట్టును డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు రట్టు చేశారు. ఈ క్రమంలోనే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు యువకులను అరెస్టు చేసి వారి నుంచి రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు యువకులు బ్యాంకాక్ నుంచి శుక్రవారం తెల్లవారు జామున శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అప్పటికే విశ్వసనీయ సమాచారం అందుకున్న డిఆర్ఐ అధికారులు వారి లగేజీలను తనిఖీ చేయగా.. చాక్లెట్ల ద్వారా హైడ్రోఫోలిక్ వీడ్ ను స్మగ్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. వారి నుంచి 7.096కిలోల హైడ్రోఫోలిక్ వీడ్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరిపై ఎన్‌డిపిఎన్‌డిపిఎస్ఎ చట్టం కింద కేసు నమోదు చేశారు. వీరిద్దరిని కోర్టు ఆదేశాల మేరకు మరింత లోతుగా విచారించనున్నారు. ఈ స్మగ్లింగ్ ఎప్పటి నుంచి కొనసాగుతుంది, దీని వెనుక ఉన్న వారి వివరాలను రాబట్టే

తరువాయి 2లో

కాళేశ్వరం విచారణ కమిషన్ గడువు మరోసారి పొడిగింపు?

ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం కమిషన్ విచారణ గడువు మరోసారి పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వంద రోజుల్లోనే విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వుల్లో పేర్కొంది. అందు కు అనుగుణంగా జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. కాగా మొదటి వంద రోజుల గడువు జూన్ నెలాఖరుతో పూర్తకాగా, దీనిపై విచారణ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రెండు సార్లు మరో రెండు నెలల చొప్పున

కమిషన్ గడువును పొడిగించింది. ప్రభుత్వం పొడిగించిన ఈ గడువు కూడా గురువారంతో పూర్తికానుంది. అయితే జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విచారణ ప్రక్రియ ఇంకా పూర్తి కాక పోవడం, ఇంజినీర్లు,

తరువాయి 2లో

రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రాగల రెండు, మూడురోజులు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. నైరుతి బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో శుక్రవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందన్నారు. మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాపల్లి, ములుగు, మహమూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క వానలు పడే అవకాశాలున్నాయని చెప్పారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఈ నెల 4 వరకు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఉపరితల ఆవర్తనం కారణంగా హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శుక్రవారం

తరువాయి 12లో

ఇక పురోగమనమే...

- త్యాగధనుల కాణాచి కమ్యూనిస్టు పార్టీ
- పెరుగుతున్న ఆర్థిక అంతరాలతో ప్రమాదం : కూనంనేని
- బైరవునిపల్లిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ

ప్రజాపక్షం/ ఖమ్మం

ప్రజల కోసం సర్వం ఒడ్డి పోరాడిన వేలాది మంది త్యాగధనులకు కాణాచి కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుదీర్ఘ పోరాట చరిత్రలో అనేక మంది త్యాగాలు, పోరాటాలు దాగి ఉన్నాయని కమ్యూనిస్టు పార్టీకి ఇక పురోగమనమే తప్ప తిరోగమనం లేదని ఆయన స్పష్టం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత సంవత్సర వేడుకల్లో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి మండలం బైరవునిపల్లి గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. గ్రామ పొలిమేరల వరకు వచ్చి సిపిఐ నాయకులకు డప్పు నృత్యాలు, కోలాట దళాలతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి సభాస్థలి వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు కనకబండి సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కష్ట జీవులకు న్యాయం జరగాలని చారిత్రక పోరాటాలు నిర్వహించి పేదల జీవన గతిని మార్చిన ధన్యులు ఉన్న పార్టీ సిపిఐ అన్నారు. డిసెంబరు 26 నుండి

తరువాయి 2లో

మహోన్నతంగా మహాత్మా ఘాట్

- ప్రపంచంలో ఎత్తయిన గాంధీ విగ్రహం
- ఎడ్యుకేషన్ హబ్‌గా గాంధీ ఆశ్రమం
- నమూనాలు, డిజైన్లపై చర్చలు, విస్తృత సంప్రదింపులు

ప్రజాపక్షం / హైదరాబాద్

హైదరాబాద్ లంగర్‌హౌస్ వద్ద మూసీ తీరంలోని 'బాపూఘాట్'ను అద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంది. మహాత్మ ఘాట్‌ను మహోన్నతంగా నిర్మించడంతో పాటు ప్రపంచంలో ఎత్తయిన గాంధీ విగ్రహం ఏర్పాటుతో పాటు ఎడ్యుకేషన్ హబ్‌గా గాంధీ ఆశ్రమాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందు కోసం నమూనాలు, డిజైన్లపై చర్చలు, విస్తృత సంప్రదింపులు జరపనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఒక వైపు ఉస్మాన్‌సాగర్, మరోవైపు హిమాయత్‌సాగర్ నుంచి వచ్చే మూసీ, ఇసీ నదుల సంగమ ప్రాంతంలో బాపూఘాట్ ఉంది. అందుకే ఈ ప్రాంతాన్ని గాంధీ సరోవర్‌గా అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. గాంధీ బోధనలు, ఆయన ఆచరణ, ఆశయాలను ప్రతిబింబించేలా ఐడియాలజీ సెంటర్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ కోర్సులు నిర్వహించే ఎడ్యుకేషన్ హబ్‌గా గాంధీ ఆశ్రమం కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే ఎత్తయిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని, బాపూఘాట్ వద్ద బ్రిడ్జి కమ్ బ్యారేజీతో పాటు గాంధీ ఐడియాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాలతో బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులను ప్రభుత్వం వేగవంతం చేసింది. బాపూఘాట్‌ను

తరువాయి 2లో

నేటి నుంచి లాంచీ ప్రయాణం

నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం సోమశిల నుంచి శ్రీశైలం

ప్రజాపక్షం/హైదరాబాద్

సోమశిల నుంచి శ్రీశైలానికి అలాగే నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ (క్రూయిజ్) సేవలు శనివారం నుంచి ప్రారంభిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణమ్మ ఒడిలో, నల్లమల పచ్చదనం అందాలను వీక్షిస్తూ కృష్ణా నదిలో సాగే జల విహారానికి తెలంగాణ పర్యాటక శాఖ అన్ని

తరువాయి 12లో

నిర్మాణానికి ఆర్భాటం.. వినియోగంలో తాత్సారం

అలంకారప్రాయంగా 'రూర్బన్' నిర్మాణాలు

ప్రజాపక్షం/ ఎడపల్లి

అన్ని విభాగాల్లో పట్టణాలకు ధీటుగా పల్లె ప్రాంతాలను అభివృద్ధి పర్చాలనే దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ పథకం కింద నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలాన్ని ఎంపిక చేసి రూ.30 కోట్ల నిధులను మంజూరు చేసి ఎడపల్లి మండలానికి వన్నె తెచ్చింది. పర్యాటక ప్రదేశాలు, ఆధ్యాత్మిక ప్రాంతాలు, రైతులకు గోదాములు, యంత్రాలు, వీధి దీపాలు, పంక్షన్ హాళ్లు, వంతెనలు, కూరగాయాల, చేపల మార్కెట్లు వంటి వాటి నిర్మాణాలు చేపట్టి పట్టణ వసతులు కల్పించేందుకు కేంద్రం రూ.30కోట్ల నిధులు ఇచ్చింది. ఇందులో భాగంగానే యువత క్రీడా సాధన చేసేందుకు, ప్రజలు ఉదయం, సాయంత్రం ఉల్లాసం పొందాలనే ఉద్దేశ్యంతో ఎడపల్లి మండల కేంద్రంతో చేపట్టిన ఇండోర్ మినీ స్టేడియం, అలాగే ప్రజల సౌకర్యార్థం వివాహాలు, పంక్షన్‌లు నిర్వహించుకునేందుకు ఆడిటోరియం, నిర్వహించుకునేందుకు ఆడిటోరియం, కన్వెన్షన్ సెంటర్‌ను గ్రామంలోని విలువైన స్థలంలో నిర్మాణాలు

తరువాయి 2లో

బోత్స్వానాలో రాజకీయ సంచలనం

ప్రపంచం

బిడిపి 58 ఏళ్ల పాలనకు తెర... ఓటమి అంగీకరించిన అధ్యక్షుడు మసిసి

గాబరోన్: బోత్స్వానాలో రాజకీయ సంచలనం నమోదైంది. 1966లో ఆ దేశం స్వాతంత్ర్యాన్ని పొందినప్పటి నుంచి ఇప్పటి వరకూ, 58 సంవత్సరాలు అప్రతిహతంగా పాలించిన బోత్స్వానా డెమోక్రాటిక్ పార్టీ (బిడిపి) ఆధిపత్యానికి తెరపడింది. ప్రధాన ప్రతిపక్షం అంబ్రెల్లా ఫర్ డెమోక్రాటిక్ ఛేంజ్ (యుడిసి) అధికారాన్ని చేజిక్కించుకునే దివగా పరుగులు తీస్తున్నది. ఈ ఓటమిని తాను అంగీకరిస్తున్నానని బిడిపి నేత, దేశాధ్యక్షుడు మోక్వీట్సీ మసిసి అన్నారు. యుడిసి నాకుడు డ్యూమా బొకోను ఆయన అభినందిచారు. 'నేను స్వయంగా బొకోను కలిసి అభినందించాను. గౌరవంగా పదవి నుంచి వైదొగుతాను. ప్రజా తీర్పును శిరసావహిస్తాను' అని ప్రకటించారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు సజావుగా సాగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మార్పును అంగీకరించాల్సిందేనని అన్నారు. కాగా, 61 స్థానాలున్న బోత్స్వానా పార్లమెంటులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కనీసం 31 సీట్లు సాధించాల్సి ఉంటుంది. కడపటి వార్తలు అందే సమయానికి యుడిపి 26 స్థానాల్లో గెలుపొందింది. బోత్స్వానా కాంగ్రెస్ పార్టీ 7, బోత్స్వానా పాట్రియాటిక్ ఫ్రంట్ 5 చొప్పున సీట్లు సంపాదించాయి. అధికార బిడిపి కేవలం మూడు సీట్లు సంపాదించుకోగలిగింది.

మసిసి

డ్యూమా బొకో

అమెరికా దౌత్య కార్యాలయ మాజీ ఉద్యోగి

షానోవ్‌కు జైలుశిక్ష

మాస్కో: రష్యా తూర్పు ప్రాంతంలోని వ్లాదివొస్టక్ నగర కోర్టు అమెరికా దౌత్య కార్యాలయ మాజీ ఉద్యోగి రాబర్ట్ షానోవ్‌కు జైలు శిక్ష విధించింది. రష్యా చట్టాలకు వ్యతిరేంగా అత్యంత కీలకమైన సైనిక సమాచారాన్ని విదేశాలకు చేరవేస్తున్నాడన్న అభియోగంపై 2023 మే మాసంలో అతనిని అరెస్టు చేశారు. అభియోగాలు రుజువుకావడంతో షానోవ్‌కు 4 సంవత్సరాల, 9 నెలల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పుచెప్పింది. అయితే, షానోవ్‌పై వచ్చిన ఆరోపణలను అమెరికా తోసిపుచ్చింది. వ్లాదివోస్టక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం కొవిడ్ కారణంగా 2020లో మూతపడింది. ఆ తర్వాత దానిని తిరిగి తెరవలేదు. కాగా, ఉక్రెన్‌లో ప్రత్యేక సైనిక బృందానికి సంబంధించిన సమాచారాన్ని షానోవ్ సేకరించాడని రష్యా ఆంతరంగిక భద్రతా విభాగం ఎఫ్ఎస్‌బి తన చార్జిషీట్‌లో పేర్కొంది. దేశానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ఇతర దేశాలతో పంచుకోవడం నేరమని పేర్కొంది. ప్రాసిక్యూషన్ వాదనతో ఏకీభవించిన కోర్టు అతనికి జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

సాయం కోసం ఎదురుచూపు

కనీవినీ ఎరుగని వరదలతో స్పెయిన్ అతలాకుతలం

మాడ్రిడ్: గతంలో ఎన్నడూ లేని రీతిలో విరుచుపడిన వరదలతో స్పెయిన్ అతలాకుతలమవుతున్నది. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. సాయం కోసం ఎదురుచూస్తున్నారు. మూడు రోజులు కొనసాగిన వరదలు తగ్గుముఖం పట్టినప్పటికీ, దక్షిణ వలెన్సియాలోని పలు నగరాలు, పట్టణాలు బురదతో నిండిపోయాయి. చెత్తాచెదారం రోడ్ల మీద పేరుకుపోయింది. ఎన్నో ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మందుల కొరత ఏర్పడిందని అల్ఫాఫర్ నివాసం ఒకరు టిఇవి టెలివిజన్‌కు చెప్పారు. తాను ఎన్నడూ ఇలాంటి విధ్వంసాన్ని చూడలేదని అన్నాడు. కనీస సౌకర్యాలు కూడా మృగ్యమయ్యాయని, పరిస్థితిని చక్కదిద్దంలో ప్రభుత్వం విఫలమవుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశాడు. కాగా ఇప్పటి వరకూ 158 మృత దేహాలను వెలికితీశారు. వాటిలో 155 వలెన్సియాలో, రెండు కాస్టిలా లా మాన్చా ప్రాంతంలో, ఒకటి ఆండలూసియాలో లభించాయి. వందలాది మంది ఆచూకీ లభించడం లేదు. ఫలితంగా మృతుల సంఖ్య పెరగవచ్చన్న అనుమానాలున్నాయి. రెస్క్యూ సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో నిమగ్నమైనప్పటికీ, బాధితుల సంఖ్య ఎక్కువ కావడంతో, సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

ఒకవేళ కమలా గెలిస్తే...ట్రంప్ ఏం చేస్తారు?

అమెరికాలో మళ్ళీ హింస తప్పదా?

ఆరోతేదీ పరిణామాలపై ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ
విజయం తథ్యమనే వాతావరణం సృష్టించేందుకు ట్రంప్ యత్నాలు!

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఈనెల ఐదో తేదీన పూర్తిచేసేందుకు రంగం పూర్తిగా సిద్ధమైంది. ఇప్పటికే ఆ దేశంలో వివిధ వయసులకు చెందిన ఆరు కోట్లమంది ప్రజలు ఆన్‌లైన్ సహా వివిధ రూపాలలో పోలింగ్‌లో పాల్గొన్నారు. కీలకమైన ఏడు రాష్ట్రాలపైనే ప్రపంచ మీడియా దృష్టి కేంద్రీకరించినప్పటికీ నవంబరు ఆరో తేదీన ఎలాంటి పరిణామాలు సంభవిస్తాయనే విషయంపై కూడా ప్రపంచవ్యాప్తంగా ఆలోచనాపరులు పోల్‌స్టర్స్ ఉత్కంఠతో పరిశీలన, విశ్లేషణ చేస్తున్నారు. ఎన్నికలు కొద్ది గంటల సమయానికి చేరుకున్న తరుణంలో కూడా కమలా హారిస్ రేజర్ ఎడ్జ్ లీడ్ లో ఉన్నారన్న విషయం రిపబ్లికన్‌పార్టీ కార్యకర్తలకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ''మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్'' (మాగా) అనే నినాదంతో ట్రంప్ ఇప్పటికే ప్రజల్లోకి వెళ్ళారు. ఒకవేళ హారిస్ తిరుగులేని విజయం సాధిస్తే దానిని జనాల్లో పలుచన చేయడానికి, హింసరేపడానికి కూడా పథకం సిద్ధం చేసినట్లు ''మాగా'' మద్దతుదారులు వెస్ట్రన్ మీడియాకు లీకులు ఇస్తున్నారు. ''మాగా'' ఫాలోయర్స్‌లో శక్తిమంతమైన ప్రముఖులు ఉన్నారు. ''2020లో అమెరికాలో జరిగిన ఎన్నికలు ఛీటింగ్–ఫ్రాడ్'' అని ట్రంప్ పిలుపు ఇవ్వడంలో, తదనంతర పరిణామాల్లో కీలకపాత్ర వహించిన ఇవాన్ రైక్లిన్ ఇప్పుడు కూడా ఈ 'మాగా'' ఫాలోయర్స్‌లోకీలకవ్యక్తిగా ఉన్నారు. అమెరికా ఆర్మీలో ప్రత్యేక దళాలకు మాజీ అధికారిగా పనిచేసిన ఇవాన్ రైక్లిన్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, రాజకీయ వ్యూహకర్త కూడా. ''ఈ ఎన్నికలు ఈసారి నిజాయతీగా, నిష్పక్షపాతంగా గనుక జరిగితే డోనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో కాలుమోపి జయకేతనం ఎగురవేయడం ఖాయమని, నిష్పక్షపాత ఎన్నికలు ట్రంప్ విజయాన్ని అడ్డుకోలేవని రిపబ్లికన్‌పార్టీ కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. తన విజయం ఖాయమని, తన విజయం ఏనాడో ఖరారైందని డోనాల్డ్ ట్రంప్ ప్రజల్లో విస్తారంగా ఎప్పటినుండో ప్రచారం ప్రారంభించారు. కానీ ట్రంప్ మాత్రం తన విజయం ఖాయమని చాలా కృతనిశ్చయంతో ఉన్నారు. ఈసారి తాను ఓడిపోవడమంటూ జరిగితే అది డెమోక్రాట్స్ చేసే మోసం వల్ల మాత్రమే ఓడిపోతానని, తనది ప్రజల వలన జరిగే ఓటమికాదనే వాదనను ఇప్పటినుండే సిద్ధం చేశారు. ఇదే విషయాన్నా రిపబ్లిక్ పార్టీ ఇప్పటికే పదే పదే ఉద్ఘాటించి చెబుతున్నది. కీలక రాష్ట్రాలలో హారిస్‌వైపు మొగ్గుచూపించడం, భారత సంతతి ఓటర్లలో 'ఇండియా సెంటిమెంట్' బలంగా వేళ్ళూనుకున్న ఈ తరుణంలో ఒకవేళ డోనాల్డ్ ట్రంప్ ఓటమిపాలైతే మళ్ళీ ఆయన కార్యకర్తలు ఏం చేస్తారన్న ప్రశ్నలు ఇప్పటినుండే మరోవైపు తలెత్తుతున్నాయి. ఇంతకుముందు జరిగిన అధ్యక్ష ఎన్నికలప్పుడు ట్రంప్, ఆయన కార్యకర్తలు ఎలాంటి బీభత్సం సృష్టించారో, అమెరికా ప్రజాస్వామ్యానికి ఎలాంటి మచ్చ తీసుకువచ్చారో అందరూ మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ట్రంప్ గెలిస్తే ఇండియా టెక్ సిబ్బందికి కష్టకాలం మొదలవుతుందన్న ప్రచారం కూడా జోరుగా జరుగుతున్నది.

6 నుంచి 'ఇంటింటికి సమగ్ర సర్వే'

(మొదటి పేజీ తరువాయి)

(ఎస్‌జిటి) 36,559, ప్రైమ రీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ 3414 మంది, 6256 మంది ఎంఆర్‌సి , మరోరెండు వేల మంది మినిస్టిరియల్ స్టాఫ్ మొత్తంగా 50వేల మంది సర్వే లో పాల్గొనున్నట్టు విద్యాశాఖ శుక్రవారం వెల్లడించింది. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులు ప్రణాళిక శాఖతో సమన్వయంతో చేసుకోవాలని విద్యాశాఖ వారికి సూచించింది.

'ఇంటింటికి సమగ్ర సర్వే'లో భాగస్వాములు కావాలి : మంత్రి పొన్నం

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 'ఇంటింటికి సమగ్ర సర్వే'(కులగణన)లో రాష్ట్ర ప్రజలు భాగస్వాములు కావాలని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. ఇంటింటి నుంచి సమగ్ర సమాచారం సేకరించి ఆ డేటాను ఎంట్రీ చేయడంతో పాటు నవంబర్ 30లోపు ఈ సమాచార సేకరణ పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కర్నాటక సిఎం సిద్దరామయ్య సమక్షంలో కామారెడ్డిలో ప్రకటించిన బిసి డిక్లరేషన్ ప్రకారం సర్వే నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో బిసి,ఎస్‌సి,ఎస్‌టితో పాటు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాది రాజకీయ అవకాశాలను ప్లాన్ చేసి,వాటిని అమలు చేసేందుకు శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే తొలిసారి ఈ సర్వేను ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదన్నారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను అందించేందుకు ఒక మెగాహెల్త్‌చెకప్ తరహా ఉపయోగపడుతుందన్నారు.

గడువు మరోసారి పొడిగింపు?

(మొదటి పేజీ తరువాయి)

విశ్రాంత ఇంజినీర్లకు సంబంధించిన క్రాస్ ఎగ్జామినేషన్ కొనసాగుతూ వస్తుండడం, అటు ఐఏఎస్ అధికారులు, మాజీ ఐఎఎస్ అధికారులను కమిషన్ విచారించాల్సి ఉండడంతో మూడో సారి విచారణను పొడగించాల్సిన అవసరం నెలకొంది. వీరితో పాటు విజిలెన్స్, ఎన్‌డిఎస్‌ఎ, కాగ్ నివేదికల ఆధారంగా ఇతర అంశాలపైనా విచారణ జరపాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత అప్పటి ప్రభుత్వపెద్దలను కూడా దర్యాప్తు చేసేందుకు కమిషన్ సిద్ధమవుతుందా? లేదా అన్నది తేలాల్సి ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ గడువును మరోసారి పొడిగించనుంది. ఇందుకు గాను దస్త్రం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ క్రమంలో మరో రెండు నెలల పాటు పొడిగింపు ఇస్తూ నేడో, రేపో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం ఉంది.

కోర్టుకెళతాం

(మొదటి పేజీ తరువాయి)

తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది'' అని ఆ లేఖలో కాంగ్రెస్ పేర్కొంది.''గౌరవనీయమైన ఎన్నికల సంఘానికి ఎవరు సలహాలు ఇస్తున్నారో, ఎవరు మార్గదర్శనం చేస్తున్నారో మాకు తెలియదు, కానీ భారత ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా ఏర్పడింది, ఎన్నికల సంఘానికి పరిపాలనపరమైన పాక్షిక హక్కులు ఉంటాయి, ఫిర్యాదులు పరిశీలించడం,దర్యాప్తు చేయడం, విచారణ జరపడం వంటి న్యాయస్థానానికి ఉండే అధికారాలు పాక్షికంగా ఎన్నికల సంఘానికి ఉంటాయి, ఈ అధికారాలను, విధులను కేంద్రఎన్నికలసంఘం విస్మరించినట్లు కనిపిస్తున్నది'' అని పేర్కొంది. హర్యానాలో యావత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రక్రియ గతంలో జరిగిన విధంగానే పునరావృతమైందని ప్రజల్లో వస్తున్న సర్వసాధారణ సందేహాలనే కాంగ్రెస్‌పార్టీ కూడా ప్రస్తావించిందని పేర్కొంది. హర్యానా ఎన్నికల్లో పవనాలు, ప్రజలనాడి కాంగ్రెస్‌కు అనుకూలంగా బిజెపి ఎన్‌డిఎ కూటమికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ ఆ రాష్ట్రంలో మూడోసారి బిజెపి అధికారం చేపట్టడంతో కాంగ్రెస్‌పార్టీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో అక్రమాలు అవకతవకలు జరిగాయని ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించిన కొద్దిరోజుల తర్వాత తీవ్రంగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆరోపణలపై ప్రతిస్పందించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.సి.వేణుగోపాల్, అశోక్ గెహ్లోత్, భూపిందర్‌హూడా, అజయ్‌మకాన్, అభిషేక్‌సింఘ్వి, ఉదయ్ భాన్, ప్రతాప్‌బజ్వా, పవన్ ఖేరా కూడా ఈ లేఖపై సంతకాలు చేశారు. తటస్థవైఖరితో వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం ఆ 'తటస్థత' అడుగుజాడలను తనంతటతాను పూర్తిగా వదిలేసి ముగుసు తొలగించడమే తన లక్ష్యంగా భావిస్తే ప్రజల్లో అలాంటి అభిప్రాయం సృష్టించేందుకు ఎన్నికల సంఘం ''చాలా ఆశ్చర్యకరమైన, అసాధారణ పని'' చేస్తున్నట్లేనని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతిస్పందించారు. ఎన్నికల సంఘం ఈ విషయంలో చాలా నమ్రతగానూ, హెచ్చరికలు చేసేవిధంగానూ లిఖిత సమాధానం చెప్పిందని, ఒకవేళ కేంద్ర ఎన్నికల సంఘం గనుక అదే మొండి పట్టుదలతో అదేభాషలో మాట్లాడేందుకు కట్టుబడి ఉంటే అలాంటి వ్యాఖ్యలను కొట్టిపారేసేందుకు, అది తప్పు అని నిరూపించేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతప్ప తమకు మరో గత్యంతరం, ప్రత్యామ్నాయ మార్గం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆ లేఖలో పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా ఎన్నికల సంఘానికి సమాధానం రాస్తూ, ''మేం ప్రత్యేకించి హర్యానాలోని ఇరవై అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి చేసిన ఫిర్యాదులకు ఇసిఐ సమాధానం చెప్పలేదు'' అని జైరామ్ రమేశ్ విమర్శించారు. ఒక గుర్తింపు పొందిన జాతీయ రాజకీయపార్టీపై విశ్వాసం చూపించి ఆ పార్టీ చేసిన ఫిర్యాదులపై విచారణ లేదా పరిశీలన జరపాలేగానీ, అదేమీ బుజ్జగించే ప్రక్రియ కాదు, ఇసిఐ తన విధులను నిర్వహించాల్సిన అవసరం ఉంది, ఒకవేళ ఇసిఐ విచారణకులేదా ఫిర్యాదులపైగతంలోలాగానే స్పందించేందుకు తిరస్కరిస్తే ఇక అప్పుడు న్యాయస్థానమే అందుకు సమాధానం చెరబుతుంది, న్యాయస్థానం తన విధులు నిర్వర్తిస్తుంది'' అని ఆ లేఖలో పేర్కొన్నారు.ఇప్పటివరకూ ఇసిఐకి ఎలాంటి ఫిర్యాదులు చేసినాగానీ విధినిర్వహణ పరంగా స్పందించకుండా వ్యక్తిగతంగా నాయకులపైనో లేక పార్టీమీదో విమర్శలు చేస్తూ వస్తోందని జైరామ్ రమేశ్ విమర్శించారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనం చేకూరనున్నట్టు విద్యాశాఖ తెలిపింది.

పది రోజుల్లోనే అమలు చేయాలి : సిఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలని, పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీలను పది రోజుల్లోగా అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వసతిగృహ విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో జుబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో మంత్రి ధనసరి అనసూయసీతక్క, ఎంపిలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్‌ఎలు వంశీకృష్ణ, సంజయ్, బిసి,ఎస్‌సి శాఖ ముఖ్యకార్యదర్శులు బుర్ర వెంకటేశం, ఎన్.శ్రీధర్ శుక్రవారంసిఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

డైట్ చార్జీలు కేటగిరీ	ప్రస్తుత చార్జీలు	సవరించిన చార్జీలు
3తరగతి నుంచి 7వ తరగతి వరకు	రూ.950	రూ.1330
8వ తరగతినుంచి 10వ తరగతి వరకు	రూ.1100	రూ.1540
ఇంటర్ నుంచి పిజి వరకు	రూ.1500	రూ.2100

కాస్మోటిక్ చార్జీలు తరగతి	ప్రస్తుత చార్జీలు	సవరించిన చార్జీలు
3 నుంచి 7వ తరగతి బాలికలు	రూ.55	రూ.175
8 నుంచి 10వ తరగతి వరకు (11 సంవత్సరాలు దాటిన బాలికలు)	రూ.75	రూ.275
3 నుంచి 7వ తరగతి బాలురు (హెయిర్ కటింగ్‌తో కలిపి)	రూ.62	రూ.150
8 నుంచి 10వతరగతి (11 సంవత్సరాల వయసు బాలురు,హెయిర్ కటింగ్ కలిపి)	రూ.62	రూ.200

ఒత్తిళ్లకు తలొగ్గం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని, వాటి ఆదేశాల ను తూచ తప్పకుండా పాటిస్తామన్నారు. బిసి కమిషన్ నిర్విగ్నంగా బిసిల సామాజిక ఆర్థిక పరిస్థితులను పర్యవేక్షించేందుకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. బిసిలకు సంబంధించిన అనేక సమస్యలు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై సమగ్రంగా క్రోడీకరించి తగిన నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వానికి సి ఫారసు చేస్తామని తెలిపారు. బిసి రిజర్వేషన్ల ప్రక్రి య సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాన్నారు. గత బిఆర్‌ఎస్ నిర్వహించిన సమగ్ర కు టుంబ సర్వే నివేదిక ఎక్కడుందో ఆ దేవుడికి సైతం తెలియదన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని, ఎవరైనా కులాలపై తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చ ర్యలకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు. సమ గ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు ఉన్నది ఉన్నట్లు వివరా లు నమోదు చేయాలని సూచించారు. బహిరంగ విచారణలో పేరు తెలియని కులాలు సైతం తమ దృష్టికి వచ్చాయని, వారి బాధలు హృదయ విదారకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయపరమైన అన్ని విషయాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. బిసి కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ మా ట్లాడుతూ బహిరంగ విచారణలో బిసి కులాలు, జాతుల్లో నెలకొన్న ఆవేదన తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. తమ కమిషన్ పట్టుదలతో బిసిలకు రిజర్వేషన్ల కల్పనకు ముందుకెళ్తుందని తెలిపారు. బిసి కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మి కొన్ని దశాబ్దాల ప్రజల కల రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చబోతున్నదని తెలిపారు. సమావేశంలో బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి తో కలిసి నాలుగు జిల్లాల నుంచి బిసి సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకుని విజ్ఞప్తులు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా నుంచి 99, జగిత్యాల నుంచి 29, పెద్దపల్లి నుంచి 32, రాజన్న సిరిసిల్ల నుంచి 53 విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సంధర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు తమకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. ఈ సంధర్భంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప డెస్క్, రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్లు , జిల్లా ఉన్నత అధికారులు, బిసి సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

రూ.7 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు ఉన్నాయి.గతంలో కూడా ఇదే మాదిరిగా డ్రగ్స్ హైదరాబాద్‌కు తీసుకువచ్చారా అనే కోణంలో డిఆర్‌ఐ అధికారులు ఆరా తీస్తున్నారు.

వినియోగంలో తాత్సారం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టారు. అవి ఇప్పుడు నిరూపయోగంగా మారాయి. నిర్వహణ సరిగా లేకపోవడంతో నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకొంటున్నాయి. నిరుపయోగంగా మారిన రూర్బన్ నిర్మాణాలపై **ప్రజాపక్షం/ ప్రత్యేక కథనం.**

శిథిలావస్థకు చేరిన నిర్మాణాలు....

ఎడపల్లి మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మాణాన్ని రూ. ఒక కోటితో చేపట్టారు. క్రీడాకారుల విశ్రాంతి భవనంతో పాటు ఇండోర్ స్టేడియాన్ని నిర్మించారు. షటిల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ వంటి క్రీడల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 2023లో ఆ స్టేడియాన్ని ప్రారంభించారు. క్రీడా పరికరాలు లేకపోవడం, నిర్వహణకు నిధులు కేటాయించకపోవడం, కాపలాదారు లేకపోవడంతో ఆ నిర్మాణాలన్నీ శిథిలావస్థకు చేరాయి. కోట్ల రూపాయాలతో నిర్మాణం చేపడితే దశాబ్దాల కాలం పాటు నిలవాల్సిన నిర్మాణాలు నాణ్యతా లోపంతో గోడలకు పగుళ్లు, ప్లోరింగ్ టైల్స్ ఊడిపోవడం చూస్తుంటే దశాబ్దాల కాలం దేవుడెరుగు ఐదు ఏండ్లయిన నిలుస్తాయా..? లేదా..? అనే అనుమానం కలుగకమానదు.

అదే కోవలో ఆడిటోరియం , కన్వేన్షన్ సెంటర్... పేదల కోసం గ్రామాల్లో వివాహాలు వంటి శుభ కార్యాలు నిర్వహించుకునే సౌలభ్యం కోసం ఆడిటోరియం తో పాటు కన్వేన్షన్ సెంటర్ నిర్మాణానికి రూర్బన్ నిధులు రూ. కోటి మంజూరు చేసింది. వీటితో సకాలంలో నిర్మించినా ప్రజలకు అందుబాటులోకి తేవాలి. సంవత్సరాలు గడిచినా భవనాలు మాత్రం వినియోగంలోకి రావడం లేదు. వీటిని ఎంత ఆర్భాటంగా అసంపూర్తిగా నిర్మించారో అదే నిర్లక్ష్యంతో నిరూపయోగంగా పడేస్తున్నారు. ఆడిటోరియంలో డైనింగ్ హాల్లో ఫ్లోరింగ్ సరిగ్గా లేకపోవడం, కరెంట్ వైరింగ్ మొత్తం చోరికి గురవడం, నీటి ట్యాంక్‌లను ధ్వంసం చేయడం, గేట్ల తాళాలు పగలగొట్టడం చూస్తుంటే కాపలాదారులు లేకపోవడంతో రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఈ ఆడిటోరియం అడ్డాగా మారిందని అక్కడున్న ఖాళీ బీరు సీసాలు చూస్తుంటేనే తెలుస్తుంది. సర్కాలు నిధులు మంజూరు చేసినా ఉపయోగం లేకుండా పోతోందున్న విమర్శలు వెలువడుతున్నాయి.**పార్కింగ్‌లకు అడ్డాగా కూరగాయాల మార్కెట్..**వారాంతపు సంతలో కూరగాయాలు విక్రయించేందుకు వీలుగా రూ. 50లక్షలతో కూరగాయాల షెడ్ ను నిర్మించారు. అయితే అది ప్రస్తుతం పార్కింగ్ లకు అడ్డాగా మారింది. షెడ్డుల కింద కార్లు ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. అలాగే పంచాయతీలకు రచ్చ బండ లాగా మారింది. అంతేగాకుండా రూ. 50లక్షల వ్యయంతో చేపట్టిన చేపల మార్కెట్ సముదాయం నిర్లక్ష్యపు నీడలో నిరుపయోగంగా మారింది. చేపల విక్రయం కోసం నిర్మించిన చేపల మార్కెట్‌లో విక్రయదారులు దుకాణాలు ఏర్పాటు చేయకుండా మార్కెట్ బయట దుకాణాలు ఏర్పాటు చేసుకొని అమ్మకాలు కొనసాగిస్తున్నాయి. కోటి రూపాయాల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ రెండు నిర్మాణాలు వినియోగంలో లేకపోవడంతో ఇవి కూడా శిథిలావస్థకు చేరుకొనే ప్రమాదముందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా ఈ రూర్బన్ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాల్సిన అవసరం ఏంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు. నిరూపయోగంగా మారిన కోట్ల రూపాయాల నిర్మాణాలు వినియోగంలోకి తీసుక వస్తారో..? లేదో..? వేచి చూడాలి మరీ.

ఇక పురోగమనమే...

(మొదటి పేజీ తరువాయి)

100వ సంవత్సరంలోకి సిపిఐ అడుగిడుతున్న సందర్భంగా గ్రామాగ్రామాన, వాడ వాడలా శత సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉందని ఆ చరిత్ర వెనక కమ్యూనిస్టులు ఉన్నారని ఆయన తెలిపారు. పేద ప్రజలకు దన్నుగా నిలిచిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని బూర్జువా పార్టీలు పదవుల కోసం, పంపకాల కోసం, అధికారం కోసం మాత్రమే పని చేస్తారని వారు చేసే చట్టాలు సైతం సంపన్నులకే అనుకూలంగా ఉంటాయని కూనంనేని తెలిపారు. ఎర్రజెండా పేదలకు ధైర్యాన్ని ఇచ్చిందని, బాధితులకు బాసటగా నిలిచిందని అనేక చారిత్రిక విజయాలను సాధించిందని ఆయన తెలిపారు. శక్తివంతమైన నాయకులు వారి త్యాగాలు కమ్యూనిస్టు పార్టీని చరిత్ర శిఖరాన నిలిపాయని ఉద్యమ చిలీక కమ్యూనిస్టు పార్టీని బలహీనపర్చిన ఇప్పుడు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందన్నారు. దేశంలో మతోన్మాద చర్యలు పెరిగిపోవడం, ఆర్థిక అంతరాలు నిత్యం పెరుగుతుండడం ప్రజలకు రక్షణ కరువైన ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీల అవసరం పెరుగుతుందన్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ప్రజాపక్షం/బోడుప్పల్/మేడ్చల్ ప్రతినిధి : ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పలు పథకాలను అమలు పరుస్తోందని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ ప్రాంతాల్లో 7 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతంలతో కలిసి ఆయన శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో 10వేల కోట్ల రూపాయలు గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి కోసం కేటాయించామన్నారు. గత ప్రభుత్వం మాటలతో వంచన తప్ప ఏమీ చేయలేకపోయిందని, దానికి భిన్నంగా తమ ప్రభుత్వం గ్రేటర్‌లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు స్పష్టంగా కనపడుతున్నాయన్నారు. గాయత్రినగర్‌లో సిసి రోడ్లు, చిలుకానగర్ ప్రధాన రహదారిలోని హెచ్‌పి పెట్రోల్ పంపు సమీపంలో డ్రైనేజి లైన్లు, రహదారి, అంబేద్కర్ విగ్రహం సమీపంలో తాగునీటి సరఫరా లైన్లు, సాయి రెసిడెన్సీ కమ్యూనిటీ హాల్ వద్ద సిసి రోడ్లు, క్రాంతి కాలనీ రోడ్ 4వ నంబరు వద్ద బిటి రోడ్డు, బొల్లిగూడెం చౌరాస్తా వద్ద సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం, తహసీల్దార్ హసీనా, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బోడుప్పల్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

బోడుప్పల్ ప్రాంతంలోని చిరకాల సమస్యలైన వక్ఫ్ బోర్డు, ఎస్సీ ల్యాండ్ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ఎస్సీ ల్యాండ్ సమస్య న్యాయస్థాన పరిధిలో ఉన్నందున న్యాయ సలహాలు తీసుకొంటామని, వక్ఫ్‌బోర్డు సమస్యను ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. బోడుప్పల్‌లో ఎన్ఎన్‌డిపి పనులలో తీవ్ర జాప్యం జరిగిందని, త్వరలోనే దాన్ని సైతం పరిష్కరిస్తానన్నారు. మూసీ దుర్వాసనతో పరీవాహక ప్రాంతవాసులు ఎదుర్కొంటున్న బాధల నుండి శాశ్వత విముక్తి కలిగించాలన్న లక్ష్యంతోనే మూసీ సుందరీకరణ పనులు చేపట్టామే తప్ప పేద ప్రజానీకాన్ని ఇబ్బంది పెట్టాలన్నది కాదని స్పష్టం చేశారు. మహిళల ఉచిత బస్ ప్రయాణం కోసం ప్రభుత్వం రూ.300 కోట్లు చెల్లిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్, కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో సాగర్ అభివృద్ధి

పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాపక్షం/నందికొండ : నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతోపాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం ఆయన నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీరామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ దాజితో కలిసి పరిశీలించారు. ముందుగా విజయ విహార్‌లో బుద్ధవనం లేఅవుట్, విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు. మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి.ప్రకాష్ రెడ్డి, బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి, దాజికి వివరించారు. నాగార్జున సాగర్, బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని, ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువమంది వస్తారని, వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని, అప్పుడు ఇంకా విదేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్‌లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టు పక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను ఆదేశించారు. అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్సన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు.స్థానిక శాసనసభ్యులు కె.జయవీర్ మాట్లాడుతూ నాగార్జునసాగర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా ఇక్కడ కృష్ణానది సమీపంలో ఉండడం, చుట్టూ కొండలు, ఇక్కడి పరిసరాలు, బుద్ధవనాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి ప్రకాష్ రెడ్డి, ఓఎస్‌డి. సూధన్‌రెడ్డి, బుద్ధిస్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇన్‌చార్జి శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు.

ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీల పెంపు

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్

ప్రజాపక్షం / హైదరాబాద్: విద్యార్థుల పక్షాన ఎఐఎస్ఎఫ్ చేసిన పోరాటాలు ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచిందని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని ఏళ్లుగా సంక్షేమ, గురుకుల హాస్టళ్ళలో ఉన్న విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని, హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని హాస్టళ్లను సందర్శించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందని వారు ఒక ప్రకటనలో వివరించారు. విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుకూలంగా పెంచాలని డిమాండ్ చేసినప్పటికీ గత బిఆర్ఎస్ నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చార్జీలల్లో 40శాతం పెంచిందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఫీజుల బకాయిల విడుదల చేయాలని విద్యార్థులు రోడ్డెక్కి ఉద్యమిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి నేడు విస్మరించడం సరికాదని, వెంటనే రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేయాలని, ఫీజుల బకాయిలు విడుదల చేసేవరకు ప్రభుత్వంపై పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ, గురుకుల హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి సంక్షేమ, గురుకుల హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని వారు వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని రకాల సంక్షేమ హాస్టళ్ళలో ఉన్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కార్మికవర్గ రాజ్యస్థాపనకు సమస్యల పరిష్కారానికి పోరాటం

ఎఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్

ప్రజాపక్షం / హైదరాబాద్ : ఎఐటియుసి లక్ష్యమైన కార్మికవర్గ రాజ్య స్థాపన, కార్మికుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల ప్రయోజనాలు, సంక్షేమం కోసం ఎఐటియుసి అనేక పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను సాధించిందని, అలాంటి చట్టాలను ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 కోడ్‌లుగా మార్చి యజమానులకు అనుకూలంగా ఉండే విధంగా సవరణలు తీసుకురావడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి ఉన్నదన్నారు.

ఎఐటియుసి 105వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం వద్ద అరుణపతాకాన్ని బాలరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బాలరాజ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో కార్మికవర్గాన్ని శ్రమ దోపిడీకి గురిచేసే విధంగా చట్టాలను మారుస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి కార్మికవర్గం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చిందని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కూడా ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కి అనే చందంగా ఉన్నాయని విమర్శించారు. సభకు ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.ప్రేమ్‌పావని అధ్యక్షత వహించగా, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య, ఉప ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కిషన్, మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మనంపల్లి జైపాల్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, మెడికల్ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు హసీనా బేగం, ఎం.లక్ష్మీ బాయి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో పాడి రైతులు పాల ఉత్పత్తిలో గణనీయ ప్రగతిని సాధించారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ స్పెషల్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఉచిత పశువైద్య శిభిరాల వివరాలను విడుదల సందర్భంగా రాష్ట్రంలో పాడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024–25 బడ్జెట్ లో 1980 కోట్ల రూపాయలు పశు సంవర్ధక శాఖకు ప్రత్యేకంగా కేటాయించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో, రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో 2210 ఉచిత పశువైద్య గర్భకోశ శిబిరాలు అక్టోబర్ 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ వైద్య శిభిరాలలో దీర్ఘకాలికంగా ఎదకు రాకుండా గర్భం దాల్చని పశువులను గుర్తించి, వాటికి తగు చికిత్స చేయడం, ఎదలో వున్న పశువులలో కృత్రిమ గర్భధారణలు చేయడం, చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్ ఇంజెక్షన్లు, పాడి పశువులలో పాలదిగుబడి పెంచడానికి ఖనిజ లవణమిశ్రమాలు అందించడం, ఇతర చికిత్సలు చేయడం జరుతుందని ఆయన అన్నారు.

పిఎసిఎస్‌ల పనితీరుపై అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

ప్రజాపక్షం/హైదరాబాద్ : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోఆపరేటివ్, మార్కెటింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పిఎసిఎస్, మార్కెటింగ్ యార్డులలో సంస్థాగతంగా చేపట్టాల్సిన చర్యల గురించి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక సహకార సంఘాలకు (పిఎసిఎస్)లకు సంబంధించి రైతులకు మరింత సులభతరంగా, సమర్థవంతంగా సేవలు అందేలా రీఆర్గనైజేషన్ చేసి, అవసరమున్న చోట కొత్త శాఖలు ఏర్పాటు, సంఘాల పరిపుష్టికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డిసిసిబి, డిఇసెమ్ఎస్‌లలో గతంలో జరిగిన అవకతవకలు అన్నింటి మీద శాఖాపరమైన విచారణను త్వరితగతిన పూర్తి చేసి, బాధ్యులపై చర్యలతో పాటు, సర్ చార్జీలు ఆదేశాలు వెలువడిన చోట నిధుల రికవరీ చేయాల్సిందిగా ఆదేశించారు. ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రయోగాత్మకంగా ప్రతి జిల్లాకు ఒక మోడల్ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మార్కెట్ల ఆధీనంలో ఉన్న గోదాముల నిర్వహణ మరియు ఖాళీ స్థలాలను వాణిజ్య అవసరాలకు ఉపయోగపడే విధంగాచేసి మార్కెట్ల ఆదాయం పెంచి, ఆ నిధులను రైతులకు మరింత మెరుగుసేవలు అందించేవిధంగా సౌకర్యాల కల్పనకి వినియోగించుకోవాలని కోరారు. మార్కెట్, జిన్నింగ్ మిల్లులకు వచ్చిన పత్తిని వెంటనే కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేయాలని, జిల్లా అధికారులు, సెక్రటరీలు రైతులకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. వాట్స్ యాప్ సేవల (8897281111) ద్వారా వెయిటింగ్ టైమ్, పేమెంట్ స్టేటస్,కంప్లయింట్ ఫోరం, ఇతర సేవలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. అకాల వర్షాలు వస్తున్నందున మార్కెటింగ్, మార్కెటింగ్ వ్యవసాయ అధికారులు, సిసిఐ అధికారులు అప్రమత్తంగా ఉండి, రైతు తీసుకు వచ్చిన పంటలు తడవకుండా కావాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ళ విషయంలో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదని, తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్ మరియు డైరెక్టర్ కొఆపరేటివ్ ఉదయ్ కుమార్, కోఆపరేటీవ్ అడిషనల్ రిజిస్ట్రార్ జి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

మహిళా కార్మికుల.. సమస్యల పరిష్కారానికి ఉద్యమం

ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి

ప్రజాపక్షం / హైదరాబాద్ : వేతన వివక్ష, అధిక పని భారం, అభద్రతా, సామజిక సమానత్వం పొందలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న అసంఘటిత రంగంలోని మహిళా కార్మికుల సమస్యల పరిష్కరానికి ఉద్యమించాలని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి అన్నారు. హైదరాబాద్ ఖైరతాబాలోని ఐఎన్‌టియుసి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రముఖ మహిళా కార్మిక నాయకురాలు నర్సేటి జ్యోతిని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రగతిశీలమైన భారత రాజ్యాంగం స్త్రీ, పురుషులకు సమాన హక్కులకు హామీ ఇచ్చినప్పటికీ, విద్య, నైపుణ్యంతో మహిళలు పురుషుల కంటే ముందుకు దూసుకు పోతున్న తరుణంలో దేశంలో ఇంకా ప్రతిచోటా మహిళలకు రెండవ ప్రాధాన్యత ఇస్తుండడం అన్యాయమన్నారు. దేశంలోని శ్రామికశక్తిలో దాదాపు 31 శాతం మంది మహిళలు ఉన్నారని, అందులో 85 శాతానికి పైగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వీరికి తక్కువ వేతనం అందుతుందని, చట్టాల ప్రకారం మహిళా కార్మికులకు అందే ప్రయోజనాలు కూడా అందడంలేదని అయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సేటి జ్యోతి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా మహిళల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక పోరాటాలు నిర్వహించానని తెలిపారు. ఈ అవకాశం తనపై మరింత బాధ్యతను పెందించిందని, మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి మరింత కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జాతీయ ఉపాధ్యక్షులు పులిపాటి సత్యదేవ్, జాతీయ కార్యదర్శి ఎస్.రాజలింగం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.నాగరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన ద.మ రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ బి.నాగ్య

ప్రజాపక్షం / హైదరాబాద్ : దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ బి.నాగ్య అక్టోబర్ 31, 2024న పదవీ విరమణ పొందారు. సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన బి. నాగ్య విద్యాభ్యాసం ఎన్ఐటి వరంగల్ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బిటెక్ పూర్తి చేశారు. అనంతరం ఐఐటి ఢిల్లీ నుండి ఎమ్‌టెక్‌ను విజయవంతగా పూర్తి చేశారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ 1989 బ్యాచ్‌కు చెందిన వీరు 1991 సెప్టెంబర్ 15న రైల్వే సేవలో ఉద్యోగ ప్రస్థానం ఆరంభించారు. భారతీయ రైల్వేలో 33 సంవత్సరాలపాటు విజయవంతమైన సేవలను అందించారు. రామగుండం, భద్రాచలం రోడ్ మొదలైన ప్రాంతాలలో ఏరియా ఆఫీసర్‌గాను, కర్ణాటక రాష్ట్రంలోని హుబ్బల్లిలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ గాను, గుంతకల్, పాల్ఘాట్ డివిజన్‌లలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్‌గాను అనతరం సికింద్రాబాద్‌లో డిప్యూటీ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ ఫ్రైట్‌గాను, హుబ్బల్లిలో చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్‌గాను, భువనేశ్వర్‌లో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా ఇలా వివిధ హోదాల్లో ఆయన తన బాధ్యతలను నిర్వర్తించారు. హుబ్బల్లిలో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్‌గా బాధ్యతలను నిర్వహించే సమయంలో అత్యంత కష్టతరమైన కాజిల్ రాక్ నుండి కులెం వరకు రైళ్లకు ఘాట్ క్లియరెన్స్‌ను విజయవంతగా నిర్వహించేవారు. ఈ విభాగాన్ని మీటర్ గేజ్ నుండి బ్రాడ్ గేజ్‌కి మార్చినప్పుడు, ఘాట్‌పై ఇనుప ఖనిజం తరలింపుపై భారీ ఒత్తిడి ఏర్పడేది. కాగా రైల్వే సేవలో వారి ముఖ్యమైన భూమిక ద్వారా అనేక విజయాలు చోటుచేసుకున్నాయి. అధికమైన డిమాండ్ ఉన్నప్పుడు గోవా ప్రాంతంలో మెరుగైన ఐరన్ ఓర్ అన్‌లోడింగ్ చేయించారు. ఈ క్రమంలో డివిజన్ విభజన జరిగినప్పుడు గుంతకల్ డివిజన్‌లో ఐరన్ ఓర్ లోడింగ్ మెరుగుపడింది. ఇలా తన సుదీర్ఘ రైల్వే సేవలో అతను దాదాపు 5 సంవత్సరాల పాటు మెస్సర్స్ సింగరేణి కాలరీస్‌కు ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్)గా డిప్యుటేషన్‌పై సేవలను అందించడం విశేషం.

ప్రతీ ఏటా గవర్నర్ ప్రతిభా పురస్కారాలు

నేటి నుంచి నవంబర్ 23 వరకు దరఖాస్తుల ఆహ్వానం : బుర్రా వెంకటేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : పర్యావరణం, వికలాంగులు, క్రీడలుఆటలు, సాంస్కృతిక రంగాలలో తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి సేవలను అందిస్తున్నవారికి ప్రతి ఏటా ''గవర్నర్ ప్రతిభా పురస్కారాలను'' (గవర్నర్ అవార్డ్స్ ఎక్స్‌లెన్సీ) ఇవ్వనున్నట్టు గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ప్రకటించారు. నెల 2వ తేదీ నుంచి (శనివారం) నవంబర్ 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించనున్నట్టు తెలిపారు. జనవరి 26న గవర్నర్ రాజ్‌భవన్‌లో ఇచ్చే 'ఎట్ హోమ్' కార్యక్రమంలో ప్రతిభాపురస్కారాలను అందజేస్తారని, ఈ అవార్డుకు ఎంపికైన వారికి రూ.2 లక్షల నగదుతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేస్తామని వివరించారు.

హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుర్ర వెంకటేశం మాట్లాడుతూ గత ఐదేళ్లుగా 2019 నుంచి నాలుగు విభాగాలలో వ్యక్తిగతంగా, సంస్థ పరంగా రెండు కేటగిరీలలో అవార్డులను అందజేస్తామన్నారు. అవార్డులకు వచ్చే దరఖాస్తులను పద్మనాభయ్య ఆధ్వర్యంలోని జూరీ పరిశీలించి, అర్హులను గుర్తిస్తుందని వివరించారు. అనుకున్న మేరకు దరఖాస్తులు రాకపోతే జూరీ బృందమే నాలుగు రంగాలలో తమకు తెలిసిన వారిని ఎంపిక చేస్తుందని, కానీ రాష్ట్రంలో అటువంటిపరిస్థితులు రావని, ఆశించిన స్థాయిలో దరఖాస్తులు వస్తాయని తెలిపారు. గవర్నర్ ప్రతిభ పురస్కారానికి అర్హులైన వారిని ఎంపిక చేయడంలో రాజ్‌భవన్ జోక్యం ఉండబోదన్నారు.

http://governor.telangana.gov.in లో ఆన్‌లైన్ ద్వారా లేదా రాజ్‌భవన్ అడ్రస్‌కు నేరుగా దరఖాస్తులను పంపించాలని కోరారు. ఏట్ హోమ్ కార్యక్రమానికి వివిధ రంగాలలో సేవలను అందిస్తున్న యువతను కూడా ఆహ్వానించాలని గవర్నర్ ఆలోచన అని బుర్రా వెంకటేశం తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ ప్రతిభాపురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు.

కాలుష్యరహితంగా రాజ్‌భవన్ :

కరెంటు, నీటిని రీసైకిలింగ్ చేయాలన్నదే గవర్నర్ ఆలోచన అని, మరో ఆరు నెలల కాలంలో రాజ్‌భవన్‌ను కాలుష్యరహిత రాజ్‌భవన్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని బుర్రా వెంకటేశం తెలిపారు. ప్రజల భాగస్వామ్యం కూడా పెంచనున్నట్టు వివరించారు. ఇటీవల రాష్ట్రపతి వద్ద గవర్నర్లతో జరిగిన సమావేశంలో కాలుష్యం, రీసైకిలింగ్ అంశంపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రస్తావించారని, రాజ్‌భవన్ నుంచే కాలుష్యరహితమైన కార్యచరణ ప్రారంభంకావాలని గవర్నర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు బుర్రా వెంకటేశం తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం, హయత్‌నగర్ సర్కిల్-3. ఎంఆర్ఓ ఆఫీసు పక్కన, సరూర్‌నగర్, హైదరాబాద్.
ఇ–మెయిల్ : eec3.ghmc@gmil.com

సమకాలీన ధర ప్రకటన

సమకాలీన ధర ప్రకటన. నెం. EE/HYTNR/LBNZ/10/2024-25/193, తేదీ: 01-11-2024

ప్రముఖ సంస్థల నుండి సీల్డు కవర్లలలో సమకాలీ ధరలను (కొటేషన్స్) ఈ దిగువ సంతకం చేసిన అధికారికి తేదీ 04-11-2024 లోపుగా పంపించుటకు ఆహ్వానించడమైనది. తేదీ 04-11-2024 లోపు ఉదయం 11.00 గంటల నాటికి చేరేవిధంగా పంపవలెను. సదరు కొటేషన్లను అదేరోజు ఉదయం గం. 11.30లకు తెరవబడును. ఇతర వివరాలు కార్యాలయ పనిగంటల సమయంలో కార్యనిర్వాహక ఇంజనీరువారి నుండి పొందవచ్చును.

క్ర.సం.	పనుల వివరములు	పరిమాణం	యూనిట్	మొత్తం
1	ఒక్కొక్కటీ 6.5 అడుగుల ఎత్తు, 120 కేజీల బరువుగల అల్యూమినియం లోహంతో పోతపోసిన రాధాకృష్ణుల రెండు శిల్పాలను సరఫరా చేసి ప్రతిష్టించవలెను. వెల్డింగులు కనిపించకుండా ఫినిషింగ్‌తోపాటు వాటికి తగిన రంగులు వేయవలెను. సామాగ్రి వ్యయం, దారిఖర్చులపాటు 18% జిఎస్‌టి మినహాయింపుతో రెండు విగ్రహాల ప్రతిష్టాపనను పూర్తిచేయవలెను.	1	ఒక్కొక్కటీ	
2	సంగీత వాయిద్య పరికర ప్రతిమలతోపాటు సంగీత వాయిద్యకారుల బృందం ఆరు శిల్పాలను సరఫరా చేసి ప్రతిష్టించవలెను. ఇవన్నీ ఒక్కొక్కటీ 3.5 అడుగుల ఎత్తుతో 70 కేజీల బరువుతో అల్యూమినియం లోహముతో పోతపోసి ఉండవలెను. వెల్డింగ కనిపించని ఫినిషింగ్ ఉండాలి. విగ్రహానికి తగిన రంగులు వే

ఫోకస్ సైన్స్

భూమి బరువు ఎంత?

పాటు, ఖగోళ శాస్త్రవేత్తలు ఖగోళ శాస్త్ర వస్తువుల యొక్క ఇతర లక్షణాలను వాటి పరిమాణం, ద్రవ్యరాశి, కూర్పు వంటి స్పెక్ట్రోస్కోపీతో సహా వివిధ పద్ధతులను ఉపయోగించి కొలవవచ్చు, ఇందులో వస్తువు ద్వారా విడుదలయ్యే కాంతి వర్ణపటాన్ని విశ్లేషించడం జరుగుతుంది. మొత్తంమీద, ఖగోళ వస్తువులను అధ్యయనం చేయడానికి మరియు కొలవడానికి అనేక రకాల సాంకేతికతలు, సాధనాలు ఉపయోగపడతాయి.

భూమి బరువు దాని ద్రవ్యరాశిని సూచిస్తుంది. 13,170,000,000,000,000,000,000,000 పౌండ్లు లేదా దాదాపు 5.97 x 10^24 కిలోగ్రాములు. ఇది భారీ మొత్తం, కానీ బరువు, ద్రవ్యరాశి రెండు వేర్వేరు భావనలు అని గమనించడం ముఖ్యం. బరువు అనేది ఒక వస్తువుపై గురుత్వాకర్షణ శక్తి యొక్క కొలత, అయితే ద్రవ్యరాశి అనేది ఒక వస్తువులోని పదార్థం యొక్క కొలత. ఉపగ్రహాలు, చంద్రుడు వంటి ఇతర వస్తువులపై భూమి గురుత్వాకర్షణ క్రమాన్ని కొలవడానికి ద్రవ్యరాశిని ప్రమాణంగా తీసుకుంటారు. న్యూటన్ గురుత్వాకర్షణ నియమాన్ని ఉపగించినప్పటికీ, ద్రవ్యరాశిపై అతను ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు కాబట్టి, భూమి బరువును కొలవడం అనే గొప్ప కార్యాన్ని అతని పరిశోధనా ఫలితంగా ఆపాదించలేం. గ్రహాలు, నక్షత్రాలు, గెలాక్సీలు వంటి ఖగోళ వస్తువుల బరువును తెలుసుకోవనికి వివిధ పద్ధతులను ఉపయోగించి కొలుస్తారు. ఉదాహరణకు, సమీపంలోని నక్షత్రాలకు దూరాన్ని పారలాక్సిన్‌ను ఉపయోగించి కొలవవచ్చు, ఇందులో భూమి సూర్యుని చుట్టూ తిరిగేటప్పుడు నేపథ్య నక్షత్రాలకు సంబంధించి నక్షత్రం యొక్క స్థానం ఎలా మారుతుందో గమనిస్తారు. గెలాక్సీల వంటి సుదూర వస్తువులను రెడ్‌షిఫ్ట్ ఉపయోగించి కొలవవచ్చు, ఇది విశ్వం యొక్క విస్తరణ కారణంగా కాంతి తరంగదైర్ఘ్యంలో మార్పును గుర్తిస్తుంది. దూరంతో

భూమి బరువును కొలిచిన రహస్య శాస్త్రవేత్త!

న్యూటన్ తన గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని 1687లో ప్రచురించాడు, కానీ అతను భూమికి సంబంధించి స్థిరమైన ద్రవ్యరాశిని గుర్తించడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఆ తర్వాత 1798లో మరో ఆంగ్లేయుడు తెరపైకి వచ్చాడు. భూమి సాంద్రత (డెన్సిటీ)ని లెక్కించాడు. తద్వారా భూమి బరువును సూత్రీకరించాడు. సైన్స్ కోసం తన జీవితాన్ని అంకితం చేసినప్పటికీ, నలుగురిలోకి రావడంగానీ, గొప్పలు ప్రదర్శించడంగానీ ఇష్టంలేకపోవడంతో అజ్ఞాతంగానే ఉండిపోయాడు. అతనే 'అజ్ఞాత శాస్త్రవేత్త' హన్రీ కావెండిష్. వాస్తవానికి ఆయన భౌతిక, రసాయన శాస్త్రవేత్త. కానీ, నిత్యం ఖగోళ సంబంధించిన విషయాలను కూడా అధ్యయనం చేసేవాడు. ఎన్నో రంగాల్లో కీలక పరిశోధనలు చేసినప్పటికీ, తన సిద్ధాంతాలను ప్రచురించడానికి ప్రయత్నించలేదు. కావెండిష్ పరిశోధనల్లో చాలా భాగం తన తోటి శాస్త్రవేత్తలకు కూడా చెప్పలేదు. వాటిపై చర్చించలేదు. కావెండిష్ మరణించిన చాలాకాలం తర్వాత, 19వ శతాబ్దం చివరిలో జేమ్స్ క్లార్క్ మాక్స్‌వెల్ అనే శాస్త్రవేత్త చొరవతో కావెండిష్ అధ్యయనాలు వెలుగు చూశాయి. అతను రాసుకున్న పత్రాలను మాక్స్‌వెల్ పరిశీలించాడు. ఎంతో మంది పేరుతో చెలామణి అవుతున్న ఎన్నో సూత్రాలను తొలుత ప్రతిపాదించిన శాస్త్రవేత్త కావెండిష్ అయినప్పటికీ, అతనికి ఆ గౌరవాన్ని ఇవ్వకపోవడాన్ని గమనించాడు. 'పరస్పర నిష్పత్తుల రిక్టర్ సూత్రం', 'ఒహామ్స్ థియేరీ', 'పాక్షిక ఒత్తిళ్ల డాల్టన్ సిద్ధాంతం', 'కూలంబ్ సూత్రం'తో సహా 'విద్యుత్ వాహక సూత్రాలు', 'చార్లెస్ వాయువుల నియమం' వంటి ఎన్నో ఆవిష్కరణలను, సిద్ధాంతాలు, సూత్రీకరణలు వేరువేరు శాస్త్రవేత్తల పేర్ల మీద చెలామణి అవుతున్న వైనాన్ని మాక్స్‌వెల్ బయటపెట్టాడు. వాతావరణంలో గాలి కూర్పు, వివిధ వాయువుల గుణాలు, నీటి సంశ్లేషణ, విద్యుత్ ఆకర్షణ వికర్షణ నియంత్రణ సూత్రం తదితర అంశాల ఆధారంగా ఆయన భూమి సాంద్రతను కొలిచేందుకు ప్రయత్నించాడు. ఇప్పుడు ఆ ప్రయోగాన్ని 'కావెండిష్ ఎక్స్‌పరిమెంట్'గా పిలుస్తున్నారు. నీటి సంద్రత కంటే భూమి సాంద్రత 5.48 రెట్లు అధికమని కావెండిష్ కనుగొన్నాడు. విజ్ఞాన, ఖగోళ శాస్త్రాలకు అతను చేసిన కృషికి గౌరవార్థంగా సుప్రసిద్ధ కేంబ్రిడ్జి యూనివర్శిటీలోని భౌతిక ప్రయోగశాలకు 'కావెండిష్ లాబరేటరీ' అని పేరు పెట్టారు. బతికి ఉన్నప్పుడు అజ్ఞాతంగానే ఉండిపోవాలనుకున్న గొప్ప శాస్త్రవేత్త మరణానంతరం ఎనలేని పేరుప్రఖ్యాతులు సంపాదించాడు.

విశ్వం వయసు ఎంత?

కొన్ని వందల సంవత్సరాలుగా శాస్త్రవేత్తలను, ఖగోళ పరిశీలకులను వేధిస్తున్న ప్రశ్న ఇది. బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం కూడా ఈ విషయంలో స్పష్టతనివ్వలేకపోతున్నది. అయితే, విశ్వం వయసు 27 బిలియన్ సంవత్సరాలుగా ఒట్టావా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ప్రకటించారు. తమ పరిశోధనలో ఈ విషయం వెల్లడైనట్టు తెలిపారు. ఆస్ట్రోఫిజికల్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయన పత్రాన్ని అనుసరించి, డార్క్ మేటర్ లేదా డార్క్ ఎనర్జీ ఉనికి లేనేలేదు. దశాబ్దాల పరిశోధనల అనంతరం ఈ నిర్ధారణకు వచ్చినట్టు శాస్త్రవేత్తల బృందానికి నేతృత్వం వహించిన భౌతక శాస్త్ర ప్రొఫెసర్ రాజేంద్ర గుప్తా ఆ నివేదికలో పేర్కొన్నారు. మొత్తం మీద 'కాంతి సిద్ధాంతం', 'అనురూప కాస్మాలజీ చక్రం' (కన్‌ఫార్మల్ సైక్లిక్ కాస్మాలజీ/ సిసిసి) సిద్ధాంత చెల్లుబాటుపై కొత్త అధ్యయనం అనుమానాలకు తావిస్తున్నది. ఈ రెండు సిద్ధాంతాలకు కాలం చెల్లిందనే అభిప్రాయాన్ని కలిగిస్తున్నది. డార్క్ మేటర్ నుంచి కాంతి కూడా ప్రయాణించలేదని ఇప్పటి వరకూ శాస్త్రవేత్తలంతా అంగీకరించిన సిద్ధాంతం. అదే విధంగా విశ్వం నిరంతరం విస్తరిస్తునే ఉందని, కాబట్టి విశ్వ వైశాల్యాన్ని ఊహించడం కూడా అసాధ్యమని సిసిసి సిద్ధాంతం స్పష్టం చేస్తున్నది. అసలు డార్క్ మేటర్ అనేది లేదని కొత్త అధ్యయనం పేర్కొంటున్నది. విశ్వం నిరంతరం విస్తరిస్తున్నదని సాధారణ సాపేక్ష సిద్ధాంతం ఆధారంగా ప్రముఖ కాస్మాలజీ శాస్త్రవేత్త రోజర్ పెన్‌రోజ్ ప్రతిపాదించాడు. విశ్వ అధ్యయనంలో అదే ప్రామాణికంగా కొనసాగుతున్నది. కానీ, కొత్త అధ్యయనాన్ని అనుసరించి, స్థిరాంకాలు మారవచ్చు. అదే నిజమైతే, చిన్న కణాల నుంచి అతిపెద్ద గెలాక్సీల వరకూ అనేకానేక అంశాలపై మనకు ఉన్న అవగాహన కూడా మారుతుంది. కొత్త సిద్ధాంతాలు తెరపైకి వస్తాయి. 'టైర్డ్ లైట్' సిద్ధాంతాన్ని అనుసరించి అంతరిక్షంలో ప్రయాణించే సమయంలో కాంతి తన వేగాన్ని, శక్తిని క్రమంగా కోల్పోతుంది. కానీ, అడ్డంకులుగానీ, డార్క్ మేటర్ వంటి ప్రతిబంధకాలుగానీ లేనప్పుడు కాంతి శక్తి క్షీణించే అవకాశాలు ఉండవు. ఒట్టావా వర్శిటీ శాస్త్రవేత్తల నూతన పరిశోధనలు ఇలాంటి ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. వీటికి సమాధానాలు ఎప్పుడు లభిస్తాయన్నదే ప్రశ్న.

పోటీ కోసం ఇవి

(గ్రూప్స్‌కు సిద్ధమవుతున్న వారికోసం)

- వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
  స్విట్జర్లాండ్
- బంగారానికి రసాయన చిహ్నం ఏది?
  ఔ
- సాపేక్ష సిద్ధాంతాన్ని ఎవరు స్థాపించారు?
  ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
- హిరోషిమాపై వేసిన అణు బాంబు పేరేమిటి?
  లిటిల్ బాయ్
- సుషీ దేనిలో చుట్టబడి ఉంటుంది?
  సముద్రపు పాచి
- వేగాన్ని కొలవడానికి ఉపయోగించే పరికరం పేరు ఏమిటి?
  స్పీడోమీటర్
- ధ్వని తరంగాలు ఏ రకమైన తరంగాలు?
  రేఖాంశ తరంగాలు
- ఎలక్ట్రాన్‌లను ఎవరు కనుగొన్నారు?
  జెజె థామ్సన్
- గొంగళి పురుగులు సీతాకోకచిలుకలుగా మారుతాయి
  నిజమే
- పెద్దలకు మొత్తం 34 దంతాలు ఉంటాయి.
  తప్పు
- మేలో 30 రోజులు ఉన్నాయి.
  తప్పు
- న్యూయార్క్ అమెరికా రాజధాని.
  తప్పు
- సిండ్రెల్లా క్యారేజ్ బంగాళాదుంపగా మారుతుంది.
  తప్పు
- 250లో సగం 125
  నిజమే
- ఉష్ట్రపక్షి కన్ను దాని మెదడు కంటే పెద్దది.
  నిజమే
- జెల్లీ ఫిష్ 95% నీరు.
  నిజమే
- మొక్కలు మనకు ఆక్సిజన్ ఇస్తాయి.
  నిజమే
- బబుల్ గమ్‌లో రబ్బరు ఉంటుంది.
  నిజమే
- సాయంత్రం 8 గంటలు ఉదయం 8 గంటలు అని వ్రాయబడింది.
  తప్పు
- బేకన్ చంద్రునిపై తినే మొదటి భోజనంలో భాగం.
  నిజమే
- బచ్చలికూర నిజానికి ఇరాన్ నుండి వచ్చింది.
  నిజమే
- పుచ్చకాయలు వాస్తవానికి ఆస్ట్రేలియా నుండి వచ్చాయి.
  తప్పు
- పొగాకును పూర్తిగా నిషేధించిన ప్రపంచంలో మొదటి దేశం ఏది?
  భూటాన్
- జ్ఞానపీఠ అవార్డు ఏ రంగానికి సంబంధించినది?
  సాహిత్యం
- భారతదేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఏది?
  మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు
- చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సదస్సులో స్వామి వివేకానంద ఎప్పుడు ప్రసంగించారు ?
  1893 క్రీ.శ.

వ్యవసాయ కార్మికులకు రాష్ట్రప్రభుత్వ హామీలు అమలు చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలమల్లేష్ డిమాండ్

ప్రజాపక్షం/షాబాద్ : వ్యవసాయ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాల మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అంజయ్య అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కరంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సంవత్సరానికి రూ. 12 వేలు ఖాతాలో వేస్తామని హమీ ఇచ్చి మరిచిపోయిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేయకపోతే రాష్ట్ర వ్యప్తంగా పోరాటానికి కార్యచరణ సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ డిసెంబర్ 7,8 తేదిలో వ్యవసాయ కార్మిక సంఘం సమితి సమావేశాలు శంషాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ నిరుపేదలకు న్యాయం జరిగే వరకు నిరంతరం కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జ్ పామెన భీంభరత్ మద్దతు తెలిపి పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దల జంగయ్య, నాయకులు రామస్వామి, నాగిరెడ్డి, ప్రభులింగం, సత్తిరెడ్డి, జంగయ్య, మంజుల, సుధీర్, రఘురాం, మధు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే మెస్‌చార్జీల పెంపు

ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గసభ్యుడు ఇటికాల

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : గత 14 ఏళ్లుగా అర్ధాకలితో అరకొర సౌకర్యాలతో కాలం వెళ్లదీస్తున్న వసతి గృహాల విద్యార్థులకు ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన ఎఐఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ మూడు నుంచి ఏడు తరగతుల విద్యార్థులకు రూ. రూ.1330, ఎనిమిది నుంచి పది తరగతుల విద్యార్థులకు రూ.1540, ఇంటర్ నుంచి పిజి వరకు విద్యార్థులకు రూ.2,100 మెస్ చార్జీలు, మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు రూ.175 వరకు, ఎనిమిది నుంచి పది తరగతుల విద్యార్థులకు రూ.275 వరకు, మూడు నుంచి ఏడవ తరగతి విద్యార్థులకు రూ.150 వరకు, ఎనిమిది నుంచి పదవ తరగతి విద్యార్థుల వరకు రూ.200 వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచడం ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితమేనన్నారు. చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వసతిగృహాల భవనాలకు మరమ్మతులు చేయించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డైట్‌బిల్లులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, వంశీ, రాకేష్, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

నాడు, నేడు కార్మికులకు అండ ఎఐటియుసి

దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి : నాడు, నేడు కార్మికులకు అండగా ఎఐటియుసి ఉంటుందని, వారి హక్కులు, సమస్యలపై పోరాటంలో ముందుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ ఎఐటియుసి 1920వ సంవత్సరంలో ఆవిర్భవించి అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మిక కుటుంబాలకు, కార్మికుల శ్రేయస్సుకు గత శతాబ్ది సంవత్సరాల నుండి ఎన్నో రకాల పోరాటాలను నిర్వహిస్తూ వస్తుందన్నారు. ఎఐటియుసి ఆవిర్భావంతో అనేక విప్లవాత్మక పరిణామాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. ఎఐటియుసి పోరాటాలకు గణనీయమైన చరిత్ర ఉందని అన్నారు. దేశంలోని మహోన్నత వ్యక్తుల సమ్మేళనం ఎఐటియుసి అన్నారు. 78వ సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఎఐటియుసి అనేక పోరాటాలను నిర్వహించి కార్మిక చట్టాలు, హక్కులను సాధించిందదని గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఎఐటియుసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గురుదాస్ గుప్తా 5వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమరయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ గెద్దాడి నగేష్, నాయకులు విజయలక్ష్మి , వంగా వెంకట్, గెనో మని, కిష్టాఫర్, బత్తుల సత్యనారాయణ, బత్తుల సురేష్, సోమయ్య, దండు ఆదినారా యణ, ప్రమీల, వెంకటేశ్వరరావు, గోనె సురేష్, లఘుపతి, నేరెళ్ళ రమేష్, కొన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు హరిస్తున్న పాలకులు

ఖమ్మం : దశాబ్దాల పాటు కార్మిక లోకం పోరాడి సాధించుకున్న హక్కులను పాలకులు హరిస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బిజి క్లెమెంట్ ఆరోపించారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం రోటరీ నగర్ పర్ణశాల వద్ద ఎఐటియుసి పైలాన్ వద్ద బిజి క్లెమెంట్ ఎఐటియుసి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో క్లెమెంట్ మాట్లాడుతూ 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐటియుసి కార్మికులకు అనేక హక్కులు సాధించిపెట్టిందన్నారు. విరామం ఎరుగని పోరాటాలతో ముందుకు సాగుతున్న ఎఐటియుసి ఎప్పుడు కార్మికుల పక్షానే నిలబడిందన్నారు. స్వాంత్ర్యానికి పూర్వమే దేశంలో ఆవిర్భవించిన తొలి కార్మిక సంఘం ఎఐటియుసి అని బిజి క్లెమెంట్ తెలిపారు. ఒకే పనికి ఒకే వేతనం కోసం ఎఐటియుసి డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికుల హక్కుల సాధనకు, వేతనాల పెంపునకు ఎఐటియుసికి మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివ రామకృష్ణ, ఏఐటియుసి నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పాటి అప్పారావు, పిల్లి రమేష్, పేరబోయిన మోహన్‌రావు, ఎండి జాకీరుద్దీన్, పిట్టల మల్లయ్య, మల్లేష్, ఇబ్రహీం, రావుల శ్రీనివాస్, పాషా, బోడ వీరన్న, ఎస్‌కె పాషా, చంద్రం, కెవిఆర్ చౌదరి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఏర్పడ్డ మొదటి సంఘం

నల్లగొండ టౌన్: దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఎఐటియుసి అని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. ఎఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం దేవేందర్‌రెడ్డి నల్లగొండలో ఎఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఐటియుసినాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల కోసం నిరంతరం రాజీని సమరశీల పోరాటాలు నడుపుతుందన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కెఎస్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి విశ్వనాథుల లెనిన్, ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుండె రవి, కార్యదర్శి రేవల్లి యాదయ్య, జి నరేందర్ జి.యాదయ్య, పుల్లారావు, దుబ్బాక యాదయ్య, కంభంపాటి జానయ్య, ఎండి యూసుఫ్, ఎస్‌కె మదార్, అంజయ్య,లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

105 ఏళ్లుగా కార్మిక లోకానికి అండ

కోదాడ: కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి 105 ఏళ్లుగా అండగా నిలబడి పోరాటాలు నిర్వహిస్తోందని సంఘం రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎఐటియుసి 105వ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎఐటియుసి స్వాంతంత్రానికి ముందే ఏర్పడి ఆనాటి నుండి నేటి వరకు ఢిల్లీ నుండి గల్లీదాక కార్మికుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మిలిటెంట్లు పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె లతీఫ్, కొండలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు షేక్ జానీ, వెంకటేష్, తిరపయ్య, నాగరాజు, రేవూరి సత్యనారాయణ, వీరభద్రచారి, స్వామి, ఎస్‌కె జాని, జి.కుమార్, మోషిన్, నర్సింహ్మారావు, ఉప్పతల శ్రీనివాస్, షేక్ రహిమాన్, పాపా నాయక్ పాల్గొన్నారు.

దేవరకొండ : భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కోరింది కేవలం ఎఐటియుసి మాత్రమేనని ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ్మా అన్నారు. ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో ఎఐటియుసి జెండాను పల్లె నర్సింహ్మా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఆవిర్భావ సభలో ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణకు, సమస్యలపై పోరాటాలకు ఎఐటియుసిని మరింత బలపరిచేందుకు కార్మికులు ముందుకు రావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి పల్లా రంగారెడ్డి, ఎఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు నీల వెంకటయ్య, పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు మైనోద్దిన్, మల్లయ్య, బుచ్చయ్య, వీరయ్య, మహేష్, కృష్ణయ్య, నర్సింహ్మా, వెంకటేష్, సైదులు, మధు, గోవర్ధన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం..

నల్లగొండ...

కోదాడ...

దేవరకొండ...

పెరిగిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర

న్యూఢిల్లీ : దీపావళి పండుగ వేళ దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై మరో భారం మోపింది. పెట్రో ధరలు తగ్గుతాయంటూ లీకులిస్తూ వస్తున్న బిజెపి సర్కార్.. గ్యాస్ సిలిండర్ ధరను మాత్రం పెంచింది. వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కిలోల ఎల్‌పిజి సిండర్‌పై మరో రూ.62 బాదింది. దీంతో ఢిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1802కు చేరింది. పెరిగిన ధరలు వెంటనే అమల్లోకి వస్తాయని దేశీయ చమురు కంపెనీలు ప్రకటించాయి. అయితే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధర జోలికి మాత్రం వెల్లకపోవడం కాస్త ఊరటనిచ్చే అంశం. తాజా పెంపుతో హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ.2028కి పెరిగింది. కోల్‌కతాలో రూ.1911.50, ముంబయిలో రూ.1754.50, చెన్నైలో రూ.1964.50గా ఉన్నది. కాగా, వాణిజ్య అవవసరాలకు వినియోగించే సిలిండర్ ధర గత కొన్ని నెలలుగా పెరుగుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఇక డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 14 కిలోల ఎల్‌పిజి సిలిండర్ ధర రూ.803గా ఉండగా కోల్‌కతాలో రూ.829, ముంబయిలో రూ.802.50, చెన్నైలో రూ.818.50, విజయవాడలో రూ.827.50గా ఉన్నది. హైదరాబాద్‌లో మాత్రం పై అన్ని నగరాల్లో కంటే అత్యధికంగా రూ.855కు లభిస్తున్నది.

తూర్పు లడాఖ్ సరిహద్దులో..
ఇక 'సాధారణ గస్తీ'

న్యూఢిల్లీ : తూర్పు లఢఖ్‌లో రెండు వివాదాస్పద సరిహద్దు మైదాన ప్రదేశాల నుండీ భారత్–చైనా సైన్యాలు వెనక్కు వెళ్ళిపోయిన తర్వాత సాధారణ గస్తీ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. సైనికవర్గాలు ఈ విషయం చెప్పాయి. సాధారణ గస్తీ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, కార్యవిధాన పద్ధతులను త్వరలో నిర్ధారించి పూర్తిస్థాయిలో గస్తీను పునరుద్ధరిస్తారు. 2020 ఏప్రిల్‌నెల తర్వాత తిరిగి మళ్ళీ ఇప్పుడే ఈ సాధారణ గస్తీ కార్యకలాపాలను సైన్యం పునరుద్ధరించింది. శుక్రవారంనాడు వివాదాస్పద డెమ్చోక్ ప్రాంతంలో ముందుగానే సాధారణ గస్తీ ప్రారంభం కాగా, దెస్పాంగ్‌లో కొంచెం ఆలస్యంగా గస్తీ ప్రారంభమవుతుంది. అక్టోబరు 25 నుండీ వారం రోజులపాటు ఇరు దేశాలూ తమ తమ సైన్యాలను వెనక్కు పూర్వపుస్థానాలకు మళ్ళించే ప్రక్రియను శాంతియుతంగా, విజయవంతంగా పూర్తిచేశాయి. ఇరు దేశాల సైన్యాలను వెనక్కు మళ్ళించే ప్రక్రియ పూర్తయిన తర్వాత భారత్–చైనా సైనికులు దీపావళి సందర్భంగా స్వీట్లను ఇచ్చిపుచ్చుకున్నారు. ఐతే సైన్యం పూర్తిగా పూర్వస్థానాలకు చేరుకుందా? లేదా? అనే పర్యవేక్షణ ఇంకా కొనసాగుతోందని కూడా భారత సైనిక వర్గాలు తెలియజేశాయి. ఇతర వివాదాస్పద ప్రాంతాల గురించి రెండు దేశాల ప్రతినిధులమధ్య కమాండర్లస్థాయిలో చర్చలు కొనసాగుతాయని కూడా వర్గాలు తెలియజేశాయి. గడచిన ఏడు వారాలుగా భారత్–చైనా దేశాలమధ్య జరిగిన ఎడతెగని చర్చల ఫలితంగా సేనల ఉపసంహరణ ఒప్పందాన్ని ఖరారు చేశామని భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అక్టోబరు 21న ఢిల్లీలో మీడియాకు చెప్పారు. అనంతరం రెండు రోజులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ–చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మధ్య 'బిక్స్' సదస్సు సందర్భంగా ద్వైపాక్షిక సంభాషణల్లో ఒక అంగీకారం కుదిరాక సేనల ఉపసంహరణ ప్రక్రియ చురుగ్గా కొనసాగింది.

దీపావళి తర్వాత ఢిల్లీలో గాలి నాణ్యత 'వెరీ పూర్'!

న్యూఢిల్లీ : దీపావళి పర్వదిన వేడుకల తర్వాత ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. కాలుష్యమేఘం ఢిల్లీని కమ్ముకోవడంతో దేశరాజధాని నగరంలో గాలి నాణ్యతా ప్రమాణ సూచీ (ఎక్యూఐ) శుక్రవారంనాడు 362 పాయింట్లకు పెరిగిపోయింది. ఢిల్లీలో గాలి నాణ్యతా ప్రమాణాలు ''వెరీ పూర్'' కేటగిరీకి దిగజారడంతో పరిస్థితి తీవ్రస్థాయికి చేరుకుంది. అక్టోబరు 31వ తేదీ గురువారంనాడు ఢిల్లీలో ప్రజలు దీపావళి పర్వదినం చేసుకున్నారు. టపాసులు కాల్చడంతో గడచిన ఇరవైనాలుగు గంటల్లో గాలిలో నాణ్యతా ప్రమాణాలు రికార్డుస్థాయిలో క్షీణించిపోయాయి. గాలిలో నాణ్యతా ప్రమాణాలు 330 పాయింట్లుగా నమోదైంది. 2022 లో ఇదే పర్వదినం తర్వాత గాలి నాణ్యత 312 పాయింట్లుగా నమోదుకాగా, 2023లో 218 పాయింట్లుగా నమోదైంది. కానీ ఈసారి గతంకంటే ఏకంగా 80 పాయింట్లు అధికంగా గాలిలో నాణ్యతా ప్రమాణాలు క్షీణించిపోయాయి. శుక్రవారం ఉదయం తొమ్మిదిగంటల సమయానికి తీసిన లెక్కల ప్రకారం గాలి నాణ్యత 362 పాయింట్లుగా నమోదైంది. ఢిల్లీ మహానగర వ్యాప్తంగా విస్తరించి ఉన్న మొత్తం 39 గాలి నాణ్యతా కొలమాన కేంద్రాలకుగాను 37 కేంద్రాలలో కాలుష్యం తీవ్రతస్థాయి ఒకేవిధంగా నమోదైంది. గంట గంటకూ ఢిల్లీలో గాలి నాణ్యతా ప్రమాణాల కొలమాన వివరాలను తెలియజేసే ''సమీర్ యాప్'' సమాచారం ప్రకారం అలీపూర్ ప్రాంతంలో గాలి నాణ్యత 355 పాయింట్లకు క్షీణించగా, ఆనంద్ విహార్‌లో 396 పాయింటకు దిగజారింది. అశోక్ విహార్‌లో 389, ఆయా నగర్‌లో 351, బవనలో 396, బురారిలో 394, మథుర రోడ్‌లో 371 పాయింట్లుగా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఒక ప్రకటనలో తెలియజేసింది.

జీరో నుండి 50 పాయింట్లు నమోదైతే గాలి నాణ్యతా ప్రమాణాలను ''గుడ్'' కేటగిరీగా పరిగణిస్తారు. 51 నుండి 100 వరకూ నమోవైతే 'సంతృప్తికరం'గా భావిస్తారు. 101 నుండి 200 పాయింట్ల మధ్య గాలి నాణ్యత నమోదైతే 'ఓ మోస్తరు'గా 'మధ్యస్థం'గా పరిగణిస్తారు. 201 నుండి 300 మధ్య పాయింట్లు నమోదైతే ''పూర్''గానూ, 301 నుండి 400 పాయింట్లు నమోదైతే ''వెరీపూర్''గానూ 401 నుండి 450 పాయింట్ల మధ్య నమోదైతే ''తీవ్రం''గానూ, 450కి పైబడి నమోదైతే ''అతి తీవ్రపరిస్థితి''గానూ పరిగణిస్తారు.

ఝార్ఖండ్‌లో తొలి విడత బరిలో 685 మంది అభ్యర్థులు

రాంచి : జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతల్లో జరగనున్నాయి. తొలి విడతలో 43 నియోజకవర్గాల్లో ఈనెల 13వ తేదీన పోలింగ్ జరగనుంది. అక్టోబరు 18 నుంచి 25వ తేదీ వరకు మొత్తం 805 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వాటిని స్క్రూటీని చేసిన తరువాత ఎన్నికలు అధికారులు 743 నామినేషన్లను అనుమతించారు. అయితే అక్టోబరు 31వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగా, ఉపసంహరణ తరువాత తొలి విడత ఎన్నికల బరిలో 685 మంది అభ్యర్థులు నిలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. జెమ్‌షెడ్‌పూర్ పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా 28 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జగన్నాథ్‌పూర్‌లో అత్యల్పంగా 8 మంది బరిలో నిలిచారు. 2019లో జరిగిన ఎన్నికల్లో కూడా 43 నియోజకవర్గాల్లో దాదాపు 633 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా, 81 సీట్లు ఉన్న జార్ఖండ్ అసెంబ్లీకు రెండ దశల్లో ఈనెల 13న, 20వ తేదీన పోలింగ్ జరగనుంది. రెండవ విడతలో 38 స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. మొత్తంగా 634 ముగిసింది. మొత్తంగా 634 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇదిలా ఉండగా, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడానికి ముందే పోలీసుల తనిఖీల్లో రూ. 121.14 కోట్ల నగదు, ఇతర వస్తువులు పట్టుబడినట్లు జార్ఖండ్ ఎన్నికల ముఖ్య అధికారి (సిఇఒ) కె. రవికుమార్ మీడియాకు వెల్లడించారు. ఖుంటిలో అత్యధికంగా రూ. 3.03 కోట్ల నగదు, వస్తువులు, గిరిధిలో రూ. 2.80 కోట్ల నగదు, తూర్పు సింఘభంలో రూ. 1.97 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. అదే విధంగా దాదాపు రూ. 1.14 కోట్ల నగదును నామ్‌కుం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంచిలో ఉన్న పాఠశాలలో స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై 22 ఎఫ్‌ఆర్‌లు దాఖలయ్యాయని, నిబంధనల ప్రకారం వాటిపై చర్యలు తీసుకుంటామని కుమార్ తెలిపారు.

'వన్ నేషన్–వన్ ఎలక్షన్' దేశ వికాసానికి దోహదం

ఏటా ఎన్నికల వల్ల దేశ ప్రగతి కుంటుపడుతుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : వన్ నేషన్ – వన్ ఎలక్షన్ దేశ వికాసానికి దోహదం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. ఏటా ఎన్నికల వల్ల దేశ ప్రగతి కుంటుపడుతోందని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతికి అడ్డుగోడలా ఉందనే ఆర్టికల్ 370ని తొలగించామని తెలిపారు. ఉమ్మడి పౌరస్మృతి దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక భాషల అభివృద్ధికి కేంద్రం అండగా ఉంటుందని వెల్లడించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు బయటి, లోపలి శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో ఐక్యతా విగ్రహం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ క్రమంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన ఏడు దశాబ్దాల తర్వాత ఒకే దేశం, ఒకే రాజ్యాంగం అనే సంకల్పం నెరవేరినందుకు యావత్ దేశం సంతోషంగా ఉంది. ఇదే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దేశ ప్రజలు ఇచ్చే అతిపెద్ద నివాళి. ఒకే దేశం ఒకే ఎన్నికలు కోసం మా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇది దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది. ప్రస్తుతం భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలిచింది' అని పేర్కొన్నారు.

గత 70 ఏళ్లుగా బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పేరును జపించే వారు దాన్ని చాలా సార్లు అవమానించారని ప్రధాని మోదీ ఆరోపించారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన 70ఏళ్ల తర్వాత మొదటిసారిగా జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి భారత రాజ్యాంగంపై ప్రమాణం చేశారని పేర్కొన్నారు. 'ఒకే దేశం ఒకే గుర్తింపు' అయిన ఆధార్ గురించి ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అలాగే గతంలో ఉన్న అనేక పన్ను వ్యవస్థలను రద్దు చేసి 'వన్ నేషన్ వన్ ట్యాక్స్ సిస్టమ్' ను తీసుకొచ్చాం. అలాగే విద్యుత్ రంగాన్ని బలోపేతం చేశాం. 'వన్ నేషన్ వన్ హెల్త్ ఇన్సూరెన్స్' నదుపాయాన్ని ప్రవేశపెట్టాం. ఈసారి జాతీయ ఐక్యతా దినోత్సవం అద్భుతమైన యాదృచ్ఛికతను తెచ్చిపెట్టింది. దీపావళి పండుగ రోజే ఐక్యతా దినోత్సవం పండగను జరుపుకుంటున్నాం. కులాల ప్రాతిపదికన దేశాన్ని విభజించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. దేశ అభివృద్ధి వ్యతిరేకంగా వారు పనిచేస్తున్నారు. నక్సలిజం అడవుల్లో నశించి, అర్బన్‌లో పుట్టుకొస్తోంది. అర్బన్ నక్సల్స్‌ను గుర్తించి వారి ముసుగును తొలగించాలి' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున 'జాతీయ ఐక్యతా దినం' పేరుతో కేంద్ర ప్రభుత్వం ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. గుజరాత్‌లోని కేవడియాలో జరిగిన ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. పటేల్ భారీ విగ్రహాన్ని సందర్శించి అంజలి ఘటించారు.

బిబేక్ దెబ్రాయ్ కన్నుమూత

ఆయన ఒక 'ఉన్నతమైన మేధావి' అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంతాపం

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి ఆర్థిక సలహామండిలికి అధ్యక్షులుగా వ్యవహరిస్తోన్న ప్రముఖ ఆర్థికవేత్త బిబేక్ దెబ్రాయ్ (69) శుక్రవారం మరణించారు. ప్రధానమంత్రి ఆర్థికసలహా మండలి(ఇఎసిపిఎం)కు చెందిన ఒక సీనియర్ అధికారి ఈ విషయాన్ని వెల్లడించారు. తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను గురువారం రాత్రి ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చికిత్స కోసం చేర్పించారు. బిబేక్ దెబ్రాయ్ సబ్ అక్యూట్ ఇంటెస్టినల్ అబ్‌స్ట్రక్షన్ (ఎస్ఐఒ) కారణంతో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. అంతేకా కుండా ఆయన హైపర్‌టెన్షన్, డయాబెటిస్ మెల్లిటస్‌తో కూడా బాధపడుతు న్నారని ఢిల్లీ ఎయిమ్స్‌కు చెందిన అధికార వర్గాలు తెలియజేశాయి. బిబేక్ మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన సంతాపం తెలియజేశారు. ఆయ నొక 'ఉన్నతమైన మేధావి' అని కీర్తించారు.దెబ్రాయ్ అందించిన సేవలకు గుర్తిం పుగా 2015లో పద్మశ్రీ అవార్డు దక్కింది. ప్రఖ్యాత ఆర్థికవేత్త బిబేక్ దెబ్రాయ్ విద్యాభ్యాసం నరేంద్రపూర్‌లోని రామకృష్ణ మిషన్ స్కూల్‌లో, కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కాలేజీలో, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో, కేంబ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజీలో కొనసాగింది. ఆయన కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కాలేజిలో, పుణేలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోలిటిక్స్, ఎకనామిక్స్‌లో, ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్‌లో, ఆర్థిక మంత్రిత్వ శాఖ డైరెక్టర్‌గా పనిచేసి మంచి గుర్తింపుతెచ్చుకున్నారు .జూన్ 5, 2019వరకు బిబేక్ దెబ్రాయ్ నీతి ఆయోగ్ సభ్యులుగా కూడా ఉన్నారు. అంతేకాకుండా అనే క పుస్తకాలకు రచయితగా, సంపాదకులుగా కూడా వ్యవహరించారు. పలు దినపత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. పరిశోధనా పత్రాలు, ప్రసిద్ధ ఆర్టికల్స్ రాశారు. బిబేక్ మృతికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజికమాధ్యమం 'ఎక్స్'లో తన పోస్ట్‌లో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బిబేక్ ఉన్నతమైన మేధావి మాత్రమే కాదు బహుముఖీన ప్రజ్ఞాశాలిగా శ్లాఘించారు. ఆర్థిక శాస్త్రం, చరిత్ర, కల్చర్. పోలిటిక్స్, ఆధ్యాత్మిక తదితర ఏ రంగాలలోనైనాఅపార విజ్ఞానగని అని కొనియాడారు. భారతదేశ మేథో రంగంలో ఆయన తనదైన ముద్రవేశారని ప్రస్తుతించారు. పబ్లిక్ పాలసీల రూపకల్పనలో ఆయన తనదైన విశిష్ట గుర్తింపును దక్కించుకున్నారని కీర్తించారు. ఆయన తన విధానాలతో యువతకు అత్యంత చేరువయ్యారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్లాఘించారు. డాక్టర్ బిబేక్ దెబ్రాయ్ తనకు చాలా ఏళ్లుగా పరిచయస్తులని, ఆయన అకడమిక్ విషయాలలో లోతైన దృష్టితో అధ్యయనం చేసేవారని, ఆయన మరణం అత్యంత బాధాకరమని ప్రధానమంత్రి మోదీ వ్యాఖ్యానిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

దేశీయ విక్రయాల్లో రెండోసారి అత్యధిక జిఎస్‌టి వసూళ్ళు

అక్టోబరులో రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు

న్యూఢిల్లీ : దేశీయ విక్రయాలలో వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్ళు ఏడాది తర్వాత అక్టోబరునెలలో రెండోసారి గతంకంటే అత్యధికస్థాయిలో నమో ద య్యాయి. అక్టోబరులో స్థూల జిఎస్‌టి వసూళ్ళు రూ.1.87 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇంతకుముందు మొట్టమొదటిసారి 2023 అక్టోబరులో రూ.1.72 లక్షలకోట్లు జిఎస్‌టి వసూళ్ళు చేయగా, ఏడాది తర్వాత మళ్ళీ ఇప్పు డు రెండు రోజులక్రితం ముగిసిన అక్టోబరునెలలో ఈ వసూళ్ళు ఇంకా ఎక్కువ గా 8.9 శాతం మేరకు అంటే రూ.1,87,346 కోట్లు వసూలు చేశారు. కాగా ఇందులో కేంద్ర జిఎస్‌టి కింద రూ.33,821కోట్లు వసూలు కాగా, రాష్ట్రాల జిఎ స్‌టి రూ. 41,864 కోట్లు వసూలైంది. సమగ్ర వస్తుసేవల (ఐజిఎస్‌టి) మొత్తం రూ.99,111 కోట్లు కాగా, అక్టోబరులో రూ.12,550 కోట్లు సుంకం కింద వసూలు చేశారు. 2024 అక్టోబరునెలకు సంబంధించి ఈ వస్తుసేవల పన్ను రెం డోసారి అత్యధికంగా నమోదుకాగా, మొత్తంగా చూసినప్పుడు 2024 ఏప్రిల్ నెలలో రూ. 2.10 లక్షలకోట్లు వస్తుసేవల పన్ను వసూలైంది. సమీక్ష చేసినప్పు డు ఆ నెలలో దేశీయ విక్రయ లావాదేవీలలో వస్తుసేవల పన్ను రూ. 1.42 లక్ష లకోట్ల వసూళ్ళతో 10.6 శాతానికి పెరిగింది. అదేవిధంగా దిగుమతులపై పన్ను ఆదాయం నాలుగూశాతం పెరిగి రూ.45,096 కోట్లుగా నమోదైంది. అదేవిధంగా అదేనెలలో రూ.19,306 కోట్లు రిఫండ్ జరిగి ఏడాదికాలంలో వృ ద్ధి 18.2 శాతానికి పెరిగింది. రిఫండ్ సర్దుబాట్లు పూర్తి చేసిన తర్వాత స్థూల వస్తుసేవల పన్ను వసూలు ఎనిమిదీ శాతానికి పెరిగింది. ఈ మొత్తం రూపా యిలలో 1.68 లక్షలకోట్లుగా నమో దైంది. పండుగ పర్వదినం కూడా కలిసి రావడంతో భారీ ఎత్తున జిఎస్‌టి వసూ ళ్ళు ఎంతో సంతృప్తికరంగా జరిగాయని డెలోయిట్ ఇండియా భాగస్వామి ఎంఎస్.మణి వ్యాఖ్యానించారు. ''దేశీయ సరఫరాలే ఈ వసూళ్ళకు ప్రధానం. అనేక పెద్ద రాష్ట్రాలలో జిఎస్‌టి ఆదాయాలు తొమ్మిదీశాతంకంటే ఎక్కువగా నమోదయ్యాయి. వీటిలో కొన్ని రాష్ట్రాలతోపాటు చాలా చిన్న రాష్ట్రాలలో ఈ వసూళ్ళలో సగటు పెరుగుదల సంభవించింది. ఇది కొంత ఆందోళన కలిగించే విషయం'' అని ఎం.ఎస్.మణి అన్నారు. కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతా రామన్ అధ్యక్షతన గల జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం నిర్ణీత ప్రకారం ఈనెల లోనే జరుగుతుంది. మంత్రుల బృందం (జిఓఎం) చేసిన పలు సిఫార్సులను కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు. సుమారు 100కు పైగా వస్తువులపై రేట్ రేషనలైజేషన్ (పన్నులు పెంచడం లేదా తగ్గించడం) కింద మార్పులు చేర్పులు చేస్తారు.

3 నుంచి ప్రియాంక ఎన్నికల ప్రచారం పునరుద్ధరణ

వయనాడ్ : కేరళలోని వయనాడ్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, యుడిఎఫ్ అభ్యర్థి ప్రియాంకాగాంధీ వాద్రా ఈనెల 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని పునరుద్ధరించనున్నారు. ఆదివారం ఆమె తన సోదరుడు, ప్రతిపక్షనేత రాహుల్‌తో కలిసి బహిరంగసభలు, కార్నల్ సమావేశాల్లో పాల్గొనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఆ రోజున ఉదయం 11 గంటలకు మనంతవాడిలోని గాంధీ పార్క్ వద్ద తన సోదరుడితో కలిసి సంయుక్తంగా బహిరంగ సభలో పాల్గొనున్నారు. అనంతరం మూడు వేర్వేరు చోట్ల కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తారు. సంయుక్త బహిరంగసభకు అదనంగా రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా అరీకోడ్‌లో బహిరంగసభ నిర్వహిస్తారని కాంగ్రెస్ తన ప్రచార యాత్రను విడుదల చేసింది. ఇదిలా ఉండగా, ప్రియాంక వయనాడ్ నియోజకవర్గానికి ఒక అతిథిలా వస్తారు, వెళ్తారు అని ఆమె ప్రత్యర్థి అభ్యర్థుల విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎన్నికల ప్రచారాన్ని పునరుద్ధరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, తన సోదరుడు రాహుల్‌గాంధీ మాదిరిగానే ప్రియాంక గాంధీ కూడా వయనాడ్‌కు అతిథిలా వచ్చి వెళ్తారని ఎల్‌డిఎఫ్ సత్యం మోకెరీ విమర్శించారు. నియోజకవర్గంలో నిలకడగా ఉండలేరన్నారు. అదే విధంగా బిజెపి అభ్యర్థి నవ్య హరిదాస్ కూడా మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి వచ్చే పండుగ సీజన్‌లాగా ప్రియాంకా గాంధీ వస్తారని, రోడ్‌షోలు నిర్వహిస్తారన్నారు.

విజింజం నౌకాశ్రయానికి షరతులు వద్దు

కేంద్రానికి రాసిన లేఖలో కేరళ సిఎం పినరయి విజయన్ అభ్యర్థన

తిరువనంతపురం : విజింజం సముద్ర నౌకాశ్రయానికి కేంద్ర ం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వి.జి.ఎఫ్) కింద కేరళ రాష్ట్రానికి చెల్లించాల్సిన రూ.817.80కోట్లను తిరిగి చెల్లించాలనే షరతు విధించకుండా విడుదల చేయాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన శుక్రవారం నాడు ఆర్థికమంత్రికి రాసిన ఒక లేఖలో ఈ విషయమై అభ్యర్థించారు. ఆర్థిక వ్యవహారాల శాఖ నెలకొల్పిన సాధికార కమిటీ నెట్ ప్రజెంట్ వ్యాల్యూ (ఎన్‌పివి) పద్ధతిన రాబడి వాటాను తిరిగి చెల్లాంచాలనే షరతు విధించకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. ఇలా చేసినట్లయితే రాష్ట్ర ఖజానాకు రూ.10,000నుంచి రూ.12,000 కోట్ల మొత్తంలో పెద్ద నష్టం వాటిల్లుతుందని తెలియజేశారు. మొత్తం ప్రాజెక్ట్ పెట్టుబడి రూ.8,867 కోట్లలో రూ.5,595 కోట్ల కేరళ రాష్ట్రం తన వనరులను పెట్టుబడిగా పెడుతోందన్నారు. చిన్న రాష్ట్రమైన కేరళ ఆర్థిక పరిస్థితిని, పరిమితమైన ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకుని మంత్రి ఈ విషయమై అభినందించాలన్నారు. ఈ పెట్టుబడి మొత్తం కూడా కేరళ రాష్ట్రం విషయంలో గొప్ప త్యాగం కిందనే పరిగణించాలన్నారు. ఎన్‌పివి ప్రాతిపదికన తిరిగి చెల్లించాల్సిన రూ.817.80 కోట్ల మొత్తం కేరళ రాష్ట్రానికి దాదాపు రూ.12,000 కోట్ల మేరకు పెద్ద మొత్తంలోనే నష్టం కలిగించి రాష్ట్రానికి గుదిబండగా మారునున్నదని సిఎం పినరయి విజయన్ ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని టుటికోరిన్ పోర్ట్ అయిన విఒసి ట్యూటికోరన్ పోర్ట్‌కు విజిఎఫ్ కింద తిరిగి చెల్లించాలనే షరతు ఏమీ విధించలేదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అదే నిర్మాణాత్మక పద్ధతిలోనే అంతర్జాతీయ సముద్ర నౌకాశ్రయం విజింజంకు కూడా వర్తింపజేయాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యమంత్రి పినరయి చేసిన అభ్యర్థననే కేరళ రాష్ట్ర ఓడరేవుల మంత్రి వివిఎన్.వాసవన్ కూడా కొట్టాయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో లేవనెత్తారు.విజిఎఫ్ కింద తిరిగి చెల్లింపు అనే షరతు విధించడం ద్వారా కేంద్రం కేరళ రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారాన్ని మోపవద్దని మంత్రి వాసవన్ కోరారు.

భారత ఆర్థికవృద్ధిని కుదిపేస్తున్న 'అదానీ గ్రూప్' గుత్తాధిపత్యం

కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఇన్‌ఛార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేష్ ఆరోపణాస్త్రాలు నియంత్రించడంలో 'మోదానీ' ప్రభుత్వం వైఫల్యం చెందిందని ధ్వజం

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్‌వల్ల పెరిగిపోతున్న గుత్తాధిపత్యం భారత దేశ అస్థిరమైన ఆర్థికవృద్ధి, నిరుద్యోగ సంక్షోభం తదితర ఐదు సమ్మేళనాలకు కారణమవుతోందని కాంగ్రెస్ పార్టీ ధ్వజమెత్తింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి ఇన్‌ఛార్జి కమ్యునికేషన్స్ జైరాం రమేష్ 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణ అస్త్రాలను సంధించారు. సెప్టెంబరు 2022 'ఆప్ క్రోనాలజీ సమాయియే' పేరిట ఆయన పోస్ట్ చేశారు. అయితే ప్రతిపక్ష పార్టీ వ్యాఖ్యలు వెలువడ్డ కొద్దిరోజుల అనంతరం అదానీ గ్రూప్ స్పందించింది. ఓరియెంట్ సిమెంట్ లిమిటెడ్‌కు చెందిన సికె బిర్లా గ్రూప్ సంస్థను రూ.8,100 కోట్లకు తీసుకున్నది వాస్తవమేనని అంగీకరించింది. కాగా, జైరామ్ రమేష్ మాట్లాడుతూ..సెప్టెంబరు 2022న మొదానీ అంబుజా సిమెంట్స్‌ను కొనుగోలు చేశారు. దేశంలో ఎసిసి రెండవ అతిపెద్ద సిమెంట్‌గా అవతరించేందుకు మోదానీ కృషి చేశారు. అదానీ 2023లో సంఘీ ఇండస్ట్రీని కొనుగోలు చేశారు. అది భారత దేశంలో అతిపెద్ద సింగిల్ లొకేషన్ సిమెంట్ యూనిట్. జూన్ 2024లో అదానీ పెన్నా సిమెంట్స్‌ను కొనుగోలు చేశారు. అది దక్షిణ భారతదేశంలోని మిగతా ప్రాంతంలో ప్రత్యామ్నాయ మార్కెట్ షేర్‌ను ఇస్తోంది. అక్టోబరు 2024లో అదానీ ఓరియెంట్ సిమెంట్‌ను కొనుగోలు చేశారు. అదనపు 2శాతం మర్కెట్ షేర్‌ను అది ఆర్జించింది. వద్రాజ్ సిమెంట్, అదానీ సౌరాష్ట్ర సిమెంట్‌ను అంతేకాకుండా సిమెంట్ వ్యాపారంలో పేరొందిన జయప్రకాష్ అసోసియేట్స్‌ను కూడా తీసుకునేందుకు అదాని అన్వేషిస్తున్నారు. పెరిగిపోతున్న గుత్తాధిపత్యం మూలంగా అదానీ గ్రూప్ సహా ఐదు పెద్ద సమ్మేళనాలు భారతదేశ అస్

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
PRAJAPAKSHAM
శనివారం, నవంబరు 02

'మహా' ఎన్నికల రణక్షేత్రం

ఈనెల 20న పోలింగ్ జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు పాలక, ప్రతిపక్ష కూటములు రెండూ తుది సన్నాహాల్లో ఉన్నాయి. 288 అసెంబ్లీ సీట్లకు మొత్తం సుమారు 10,500 నామినేషన్‌లు దాఖలైనాయి. స్వతంత్రులను అలా వుంచితే రెండు కూటముల నుంచీ తిరుగుబాటు అభ్యర్థులున్నారు. దాదాపు అందరికీ నచ్చ జెప్పామంటున్నాడు ప్రతిపక్ష మహా వికాస్ అగాఢి (ఎంవిఎ) నాయకుడు సంజయ్ రౌత్. తమ మహాయుతి కూటమిలో కొన్ని స్నేహపూర్వక పోటీలు తప్పకపోవచ్చునంటున్నాడు ఉపముఖ్యమంత్రి దేవేంద్ర పడ్నావీస్ (బిజెపి). సోమవారం నామినేషన్‌ల ఉపసంహరణ గడువు ముగిసిన తదుపరిగాని స్పష్టత వచ్చే అవకాశం లేదు.

మనదేశంలోని 28రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ తదుపరి రెండవ పెద్ద రాష్ట్రం మహారాష్ట్ర. 9 కోట్ల కుపైగా ఓటర్లతో 48లోక్‌సభ సీట్లు, 288 అసెంబ్లీ సీట్లు కలిగిన రాష్ట్రం. బిహార్, తమిళనాడులు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపి పార్టీలను చీల్చి శివసేన, కాంగ్రెస్, ఎన్‌సిపిలతో కూడిన ఎంవిఎ ప్రభుత్వాన్ని రెండేళ్లక్రితం కూల్చి, శివసేన చీలికగ్రూపు నేత ఏక్‌నాథ్ షిండెను వ్యూహాత్మకంగా ముఖ్యమంత్రి పీఠం ఎక్కించి 'మహాయుతి' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరిచిన బిజెపికి ఏప్రిల్–మే లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు బుద్ధి చెప్పారు. బిజెపి ఎంపిలను 23 నుంచి 9కి తగ్గించారు. శివసేన 7, ఎన్‌సిపి 1స్థానంతో కూటమి మొత్తం 17స్థానాలకు పరిమితమైంది. కాగా ఇండియా కూటమిలో కాంగ్రెస్ 13, శివసేన(యుబిటి)9, ఎన్‌సిపి(శరద్ పవార్)8, మొత్తం 30 స్థానాల్లో విజయం సాధించాయి. కాబట్టి ఆ లెక్కన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంవిఎ(ఇండియా కూటమి) సునాయాసంగా గెలుపొందాలి. అయితే పార్లమెంటు – అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు భిన్నంగా ఓటు చేస్తున్న దృష్ట్యా రెండు కూటముల మధ్య చావో–రేవో అనే ట్లుగా హోరాహోరీ పోటీకి రంగం సిద్ధమైంది.

ఈ ఎన్నికల్లోని ప్రత్యేకతలు :1) రెండు పార్టీల్లో చీలికవల్ల ప్రధాన పార్టీల సంఖ్య 4 నుంచి 6కు పెరిగింది. రెండు కూటముల్లోనూ ముఖ్యంగా మూడేసి పార్టీలున్నాయి. పాలక మహాయుతిలో పెద్ద పార్టీ అయిన బిజెపి 148సీట్లకు పోటీచేస్తూ, మరో 4సీట్లు చిన్న పార్టీలకు కేటాయించింది. కాగా షిండె నాయకత్వంలోని శివసేన (దీనికి అధికారిక గుర్తింపు లభించింది) 80, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్‌సిపి (దీనికీ అధికార గుర్తింపు లభించింది) 57సీట్లకు పోటీ చేస్తున్నా యి. కాగా ప్రతిపక్ష ఎంవిఎ భాగస్వాములైన కాంగ్రెస్ 103, శివసేన(యుబిటి) 96, ఎన్‌సిపి (శరద్‌పవార్) 87సీట్లకు పోటీచేస్తూ, ఆరు సీట్లను సమాజ్‌వాదిపార్టీ, పెజెంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ, వామపక్ష పార్టీలకు కేటాయించాయి. 2)మహాయుతి కూటమిలో అత్యధిక స్థానాలకు పోటీచేస్తున్న బిజెపి అసెంబ్లీలో ఏకైక పెద్దపార్టీ స్థానాన్ని, తద్వారా ముఖ్యమంత్రి పీఠాన్ని ఆశిస్తున్నది. మహాయుతి ప్రభుత్వం ఏర్పాటునాడే పడ్నావీస్ తొలుత ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అయితే కేంద్ర నాయకత్వం ఆదేశాలతో ఉపముఖ్యమంత్రి పదవితో సంతృప్తి చెందాడీ మాజీ ముఖ్యమంత్రి. ఆ మాటకొస్తే ముఖ్యమంత్రి పదవిపై పేచీతోనే బిజెపి బాల్‌థాక్రే కాలంనుండీ శివసేనతో ఉన్న రాజకీయ, హిందూత్వ బంధాన్ని తెంచుకుంది. శివసేన – బిజెపి పొత్తుల్లో రెండవ స్థానంలో ఉండిన బిజెపి బాల్‌థాక్రే మరణానంతరం హిందూత్వ ఛాంపియన్‌గా మొదటి స్థానానికి వచ్చి ముఖ్యమంత్రి పదవిని ఒకసారి పొందింది, రెండోసారి తిరస్కరణకు గురైంది. అది ఈ ఎన్నికల్లో ఆ ఆధిక్యస్థానాన్ని ఆశిస్తున్నది. బిజెపి పట్టుదలకుపోతే మిత్రపక్షాలుగా పంచనచేరిన షిండె, అజిత్ పవార్ ఏమంటారో! 3) బిజెపి ఆ ఆధిపత్యంకోసమే 100 బహిరంగ సభలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రధాని మోదీ కనీసం 8 సభల్లో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మొదలు డజన్‌లకొద్దీ కేంద్రమంత్రులు మహారాష్ట్ర నాల్గుచెరగులా దున్నేస్తారు. హర్యానా ఎన్నికల సందర్భంలో పక్కనపెట్టబడిన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్టార్ కాంపెయినర్లలో చోటు దక్కించుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌తో లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపికి ఏర్పడిన పొరపొచ్చాలు సర్దుబాటు చేసుకున్నారనటానికి ఇది ప్రబలమైన సూచన. కాంగ్రెస్ కూడా రాహుల్ గాంధి, ఖర్గే, ప్రియాంక వాద్రా తదితర కేంద్ర నాయకత్వాన్ని పూర్తిస్థాయిలో రంగంలో దించనుంది. మహారాష్ట్రతోపాటే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఝార్ఖండ్ పరిణామంలో, ప్రభావంలో చిన్న రాష్ట్రమైనా అక్కడా ఇండియా కూటమినుండి అధికారం కైవసం చేసుకునేందుకు బిజెపి కొన్ని నెలల ముందునుంచే తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఏమైనా, మహారాష్ట్ర ఫలితాలే దేశ రాజకీయ యవనికపై ప్రభావం చూపుతాయి. నవంబర్ 23న ఫలితాలకోసం వేచిచూదాం!

చైనా పెట్టుబడులకు గేట్లు తెరిచిన మోడీ సర్కార్

సంఘ్‌పరివార్‌కు ఎదురు దెబ్బ! కార్పొరేట్ సత్తానా మజాకా!!

ఎం. కోటేశ్వరరావు

నాలుగు సంవత్సరా ల క్రితం మనదేశంలో చైనా వ్యతిరేక ఉన్మాదం తారాస్థాయిలో ఉంది. చైనా వస్తువులను బహిష్కరించి దాన్ని మనకా ళ్ల దగ్గరకు తెచ్చుకోవాలని అనేకమంది వీరంగం వేశారు. ఇప్పుడు అలాంటి దృశ్యాలు, రాతలు ఎక్కడా కనిపించవు. అక్టోబరు చివరి వారంలో కొన్ని పత్రికలు, వెబ్‌సైట్ల లో వచ్చిన వార్తల శీర్షికలు కొంతమందికి ఆనందం, ఆసక్తి కలిగిస్తే మరి కొందరికి ఆందోళన కలిగించవచ్చు. 2020 సంవత్సరంలో జరిగిన సరిహద్దు ఉదంతాల అనంతర అనుమానాల నుంచి బయటపడి లడక్ సరిహద్దు ప్రాంతంలో సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు భారత చైనా ప్రభుత్వాలు నిర్ణయించాయి, ఆ మేరకు చర్యలు కూడా ప్రారంభమయ్యాయి. రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సమావేశం సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు షీ జింపింగ్ ఈమేరకు కరచాలనం చేసి ఆమోద ముద్రవేశారు. ఇది రెండు దేశాలకూ శుభసూచికం. వేల కోట్ల రూపాయలను సరిహద్దుల్లో వృధా చేయనవసరం లేదు.

''భారతచైనాల సామరస్యత కొరకు భారత సిఇఓలు ఎందుకు ఒత్తిడి చేశారు'' (2024 అక్టోబరు 24) బిజినెస్ చెఫ్ డాట్‌కాం విశ్లేషణ శీర్షిక. పదాల తేడాతో అంతర్జాతీయ వార్తా సంస్థ బ్లూమ్‌బెర్గ్ ఇచ్చిన ఇదే వార్తకు మరికొంత విశ్లేషణను జోడించి జాతీయ పత్రికలు, టీవీ ఛానల్స్ కొన్నింటిలో దర్శనమిచ్చింది. ఇదే సమయంలో '' పావురాల మధ్య గండుపిల్ల '' అంటూ చైనా వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు మరోశీర్షికతో వచ్చిన వార్తా విశ్లేషణలో చైనా పెట్టుబడుల గురించి భారత మాజీ రాయబారి హెచ్చరిక గురించి రాశారు. ఈ అంశంలో ఏం జరుగుతోంది? ఎవరు దిగి వచ్చారు, ఎవరు వెనక్కు తగ్గారన్నది పాఠకులకే వదలి వేద్దాం.

గాల్వన్‌లోయలో పెద్ద ఉదంతం జరిగిన తరువాత మన దేశం చైనా పెట్టుబడులపై ఆంక్షలు విధిం చి అవి రాకుండా అడ్డుకుంది. ఇప్పుడు మన కార్పొరేట్ శక్తులు ఎందుకు చైనాతో సంబంధాల పునరుద్ధరణకు నరేంద్రమోడీ మీద ఒత్తిడి తెస్తున్నారు? చైనా సోషలిస్టు వ్యవస్థ అంటే అభిమానమా, కమ్యూనిజం అంటే ప్రేమా ?కానే కాదు, పక్కా వాణిజ్య ప్రయోజనాలే! పెట్టుబడుల మీద ఆంక్షల సడలింపు గురించి కొద్దినెలల క్రితమే మన అధికారం యంత్రాంగం లీకులు వదిలింది. దానిమీద ప్రతికూల ప్రచారం, వ్యతిరేకత తలెత్తకుండా రాజకీయ నాయకత్వం తగిన జాగ్రత్తలు తీసుకున్నది. చైనా పెట్టుబడులను అనుమతించేందుకు కేంద్రం నిర్ణయించినట్లు ఈ ఏడాది వెల్లడించిన ఆర్థిక సర్వేలో పేర్కొన్న అంశాలే సూచన ప్రాయంగా వెల్లడించా యి. అయితే సరిహద్దు వివాదం చర్చలు కొనసాగుతున్న తరుణంలో తలుపులు బార్లా తెరిస్తే తప్పుడు సంకేతాలు వెళతాయన్న భయంతో చైనా వ్యతిరేకులను చల్లబరిచేందుకు, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కలిగించేందుకు చూస్తున్నారు. సరిహద్దులో పూర్వపు స్థితిని పునరుద్ధరించేందుకు రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. వచ్చిన వార్తల ప్రకారం ఇరుదేశాల పరువుకు భంగం కలగకుం డా గతంలో ఎవరు ఎక్కడ ఉంటే అక్కడకు వెనక్కు తగ్గాలన్న ఒప్పందం కుదిరింది. ఆ మేరకు తట్టాబుట్టా సర్దుకోవటం ప్రారంభమైంది. చైనాతో సాధారణ స్థితికి మన సంబంధాలు రాకూడదని కోరుకుంటున్న అమెరికాకు ఇది మింగుడుపడటం లేదు. దానికి తక్షణ స్పందన అన్నట్లుగా ఖలిస్తానీ ఉగ్రవాది హత్యలో మన ప్రమేయం ఉందని ఆరోపిస్తున్న కెనడాకు మద్దతు పలుకుతున్న వైనాన్ని చెప్పవచ్చు.అంతర్జాతీయ రాజకీయాల్లో ఏది సూటిగా ఉండదు.

ఇటీవలి ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడులకు పచ్చజెండా ఊపారు. దీని మీద కేంద్ర ప్రభుత్వంలో ఉన్న విభేదాలను ఉపయోగించుకొనేందుకు వెంటనే మనదేశంలో చైనా రాయబారి పావులు కదిపారని చైనాలో భారత మాజీ రాయబారి గౌతమ్ బంబావాలే వ్యాఖ్యానించారు. చైనా ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ భారత ప్రధాన ఆర్థిక సలహాదారు చేసిన వ్యాఖ్యలతో పావురాల మధ్య గండుపిల్లి ని వదలినట్లయింది. ఈ విషయంలో సమన్వయం లేదని, అలాంటి ప్రకటన చేసే ముందుకు జాతీయ భద్రతా సలహాదారులను కూడా పరిగణనలోకి తీసుకొని ఉండాల్సిందని, ఎకనమిక్ సర్వే ఈ సమయంలో వ్యాఖ్యలు చేయటం ఆందోళనకరంగా ఉందని గౌతమ్ వ్యాఖ్యానించారు. టెలికమ్యూనికేషన్స్ ఇతర రంగాలలో పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని గౌతమ్ సలహా ఇచ్చారు. చైనా పెట్టుబడులపై పునరాలోచనలేదని వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ గతంలోనే చెప్పినా పరిణామాలు దానికి భిన్నంగా ఉన్నాయి. చైనాతో సఖ్యతకు కేంద్రం సుముఖంగా లేకపోతే సరిహద్దు సమస్యపై అంగీకారం కుదిరివుండేదే కాదు. రానున్న రోజుల్లో వేగం పుంజుకొనే అవకాశం ఉంది. చైనా పెట్టుబడులపై ప్రభుత్వ వైఖరిలో వచ్చిన మార్పును అర్థం చేసుకోవాలంటే ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహించే స్వదేశీ జాగరణ్ మంచ్(ఎస్‌జెఎం) గతంలో ఏం చెప్పిందో 2020జూలై ఒకటవ తేదీ ఎఎన్‌ఐ వార్త సారాంశాన్ని చూద్దాం.ఆ సంస్థ జాతీయ సహ కన్వీనర్ అశ్వనీ మహాజన్ చెప్పినదాని ప్రకారం ఇలా ఉంది.''పేటిఎం వంటి భారతీయ స్టార్టప్ కంపెనీల నుంచి చైనా పెట్టుబడులకు ఉద్వాసన పలకాలి. మన విదేశీమారకద్రవ్య నిల్వలు ఐదువందల బిలియన్ డాలర్లతో పోలిస్తే ఆరు బిలియన్ డాలర్ల చైనా పెట్టుబడులు లెక్కలోనివి కాదు. మన సంస్థలు పైచేయి సాధించటానికి ఇదొక సువర్ణ అవకాశం.చైనా పెట్టుబడులను కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకించటం లేదని నేను ప్రశ్నిస్తున్నాను. చైనా ఒక సూపర్‌పవర్ అనే వాతావరణాన్ని సృష్టిస్తున్నపుడు దాన్ని మనం దెబ్బతీయాల్సిన అవసరం లేదా? ముందుగా మన పరిశ్రమలను రక్షించుకోవాలి.'' సరిగ్గా ఈ మాటలు చెప్పిన నాలుగు సంవత్సరాల తరువాత అదే చైనా నుంచి పెట్టుబడులు తెచ్చుకోవాలని మన ఎకనమిక్ సర్వేలో రాసుకున్నాం, తగిన జాగ్రత్తలు తీసుకొని పెట్టుబడులను తీసుకోవచ్చని అదే పాలకపార్టీ పెద్దలు సెలవిస్తున్నారు. 'మేము వాణిజ్యం కావాలనుకుంటున్నాం, పెట్టుబడులను కోరుకుంటున్నాం, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకుంటాం' అని తాజాగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. అమెరికన్లను ఉద్దేశించిన ఒక సమావేశంలో ఈ మాటలు చెప్పారు. జాగ్రత్తలు తీసుకోవద్దని ఎవరన్నారు? ఇది కమ్యూనిస్టు, చైనా వ్యతిరేకతలను నిరంతరం రెచ్చగొట్టే సంఘపరివార్, దాని భావజాలానికి లోనైన వారికి చెప్పుకోరానిచోట తగిలినదెబ్బ.

'మేము వాణిజ్యం కావాలనుకుంటున్నాం, పెట్టుబడులను కోరుకుంటున్నాం, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకుంటాం' అని తాజాగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. అమెరికన్లను ఉద్దేశించిన ఒక సమావేశంలో ఈ మాటలు చెప్పారు. జాగ్రత్తలు తీసుకోవద్దని ఎవరన్నారు? ఇది కమ్యూనిస్టు, చైనా వ్యతిరేకతలను నిరంతరం రెచ్చగొట్టే సంఘ్‌పరివార్, దాని భావజాలానికి లోనైన వారికి చెప్పుకోరానిచోట తగిలినదెబ్బ.

2020 సరిహద్దు ఉదంతం తరువాత చైనా పెట్టుబడులపై ఆంక్షలు ఎదురుతన్నుతున్నాయని మన కార్పొరేట్ పెద్దలు చెప్పినట్లు, వాణిజ్య ఆంక్షలను సడలించేందుకు ప్రభుత్వం చూస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొన్నది. నిజానికి చైనా నుంచి దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు లేవు, ఈ విషయంలో మోడీ తన రికార్డులను తానే బద్దలు కొట్టారు. నిబంధనలు సడలించటం అంటే పెట్టుబడుల స్వీకరణకు ద్వారాలు తెరవటమే. గడచిన ఆర్థిక సంవత్సరంలో చైనాతో లావాదేవీలు 118.4బిలియన్ డాలర్లు కాగా అక్కడి నుంచి చేసుకున్న దిగుమతుల మొత్తం 101.7బిలియన్ డాలర్లు ఉంది. చైనా పెట్టుబడులపై ఆంక్షల కారణంగా చిప్ తయారీ వంటి ఉన్నత సాంకేతిక రంగాలతో పాటు విద్యుత్ వాహనాలు, బ్యాటరీల తయారీలో కూడా వెనుకబడుతున్నట్లు భావిస్తున్న కార్పొరేట్స్ చైనా పెట్టుబడులకు అనుమతులు ఇవ్వాలని మోడీ సర్కార్ మీద తీవ్ర ఒత్తిడి తెస్తున్నాయి. భారతీయులు యజమానులుగా ఉన్న కంపెనీలలో తొలిదశలో పదిశాతం మేరకు చైనా పెట్టుబడులను అనుమతించాలని యోచిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. గత పదిహేను సంవత్సరాలలో మనదేశ దిగుమతులలో చైనా వాటా 21నుంచి 30శాతానికి పెరిగింది. ప్రస్తుతం మొత్తం దుస్తులు, వస్త్రాల దిగుమతుల్లో చైనా నుంచి 41.5, ఎలక్ట్రానిక్, టెలికాం ఉత్పత్తులు 38.7, యంత్రాలు 38.5శాతం చొప్పున ఉన్నాయి. రసాయనాలు 28.7, ప్లాస్టిక్స్ 25, ఆటోమొబైల్ 23, ఐరన్, స్టీలు, బేస్ మెటల్ 16.6 శాతం చొప్పున దిగుమతి చేసుకుంటున్నాము. నరేంద్రమోడీ రెండవసారి అధికారానికి వచ్చిన తరువాత 2019–20లో చైనా నుంచి దిగుమతుల విలువ 8,187 కోట్ల డాలర్లుండగా 2023–24నాటికి 11,839 కోట్ల డాలర్లకు పెంచారు.(2015లో 7,166 కోట్ల డాలర్లు మాత్రమే ఉండేది.) ఇదే సమయంలో మన ఎగుమతులు చైనాకు 1,661 కోట్ల నుంచి 1,665 కోట్ల డాలర్లకు మాత్రమే పెరిగాయి. మన మేకిన్ ఇండియా ఎలా విఫలమైందో దీన్నొక ఉదాహరణగా చెప్పవచ్చు. కొన్ని కంపెనీలలో యంత్రాల అమరిక వంటి పనులకు అవసరమైన చైనా ఇంజనీర్లను గతనాలుగు సంవత్సరాలుగా మనదేశం అనుమతించని కారణంగా మన పరిశ్రమలకే నష్టం వాటిల్లింది. తాజాగా ప్రభుత్వం పదిహేను రోజుల్లో ఇ–వీసాలు ఇచ్చేందుకు నిర్ణయించటంతో పరిశ్రమలకు ఎంతో ఊరట కలిగింది.

మెరుగైన వైద్యంతో సింగరేణి కార్మికుల ప్రాణాలు కాపాడండి!

మేరుగు రాజయ్య
9441440791

''మీ కండలు కరిగించగా సృష్టించిన సిరిసంపద''!మీ గుండెలు పూర్ణిల్లగా సృజియించిన మిగులు విలువ''! మీకన్న బలవంతులు, మీకన్న ధనవంతులు, మీరెన్ని ప్రభుత్వాలు దోచుకతింటున్న యిరా!'' అన్న కవి మాటల్లో అక్షర సత్యాలు ఉన్నవి. అలాగే ప్రజాస్వామ్యంలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలకు తెల్ల ఏనుగులతో పోలిక ఉన్నది. కాని పాలకులు, యంత్రాంగం సక్రమంగా, అవినీ తి రహితంగా నిర్వహించుతే ప్రైవేటు పరిశ్రమల కంటే వెయ్యి రెట్లు మిన్నగా ఉంటాయి. దేశ సహజ సంపదలను ప్రభుత్వ పరిశ్రమల ద్వారా వికేంద్రీకరించి,వచ్చిన ఉత్పత్తి, ఉత్పాదకతలతో కార్మికులకు, ఉద్యోగులకు మెరుగైన వేతన భత్యాలు, సంక్షే మం, సాంఘిక భద్రత కల్పించిన పిదప మిగులును దేశాభివృద్ధికి ఖర్చుచేసుకోవడం జరుగుతుంది. 2024 ఆగస్ట్ నాటి లెక్కల ప్రకారం మహారత్న కంపెనీలు 14, నవరత్న కంపెనీలు 24, మినీరత్న కంపెనీలు 76 ఇంకా 157 సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్(సీపీఎస్ఇ)ఉన్నవి. అట్టి పరిశ్రమలను కేంద్ర ప్రభుత్వం వాటాల భాగస్వామ్యం పేరుతో ప్రైవేటుకు అమ్ముచున్నది.

సింగరేణి కంపెనీలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం 49 శాతం, 51శాతం నిష్పత్తిలో ఉన్నందున నవరత్న, మినీరత్న కంపెనీ హోదాను దక్కించుకోలేదు.కాని అభివృద్ధిలో, బొగ్గు ఉత్ప త్తి, ఉత్పాదకతలో మహారత్న కంపెనీ హోదాను పొందిన కోల్ ఇండియా లిమిటెడ్ కు ఉప విభాగాలైన బొగ్గు కంపెనీలకు సింగరేణి కంపెనీ ఏమాత్రం తీసిపోదు. గడచిన 2023–2024 ఆర్థిక సంవత్సరంలో 70.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో రూ.4,701 కోట్ల నికర లాభాలను సాధించింది. బొగ్గు బాయి కార్మికులకు కష్టం ఎక్కువగా ఉంటుందని అందరూ అంటారు. కాని కష్టాల వివరాలు తెలిస్తే కార్మికులపై ఇంకిం త గౌరవ భావం పెరిగే అవకాశం ఉంది. తల్లి కడుపులాంటి భూగర్భంలోకి పోయి తిరిగి పైకి రావడం మరోజన్మ ఎత్తినట్లుగా భావిస్తారు. వన్ ఇన్ ఫోర్ గ్రేడెంట్/ఏటావాలుగా అవరోహణ, ఆరోహణ క్రమంలో 300 మీటర్ల నుండి 500మీటర్ల వరకు మ్యాన్ రైడింగ్, నడక ప్రయాణంతో పనిస్థలాలకు పోవాలి. దాదాపు 19శాతం ఆక్సిజన్, 0.5 శాతం కార్బన్ డయాక్సైడ్, వెట్ బల్బు ఉష్ణోగ్రత 33.5 సెంటిగ్రేడ్ గాలి ప్రసారంతో పాటుగా బొగ్గును తొలుస్తున్న క్రమంలో కార్బన్ మోనాక్సైడ్ మిథేన్ గ్యాస్, కోల్ బ్లాస్టింగ్ పొగ, స్పాంటేనియస్ హీటింగ్, బొగ్గు దుమ్ము కమ్ముతుంటే బొగ్గు ఉత్పత్తి పనులు చేయాలి. గాలి సరఫరాలేని పనిస్థలాలలో అస్వస్థతకు గురై చనిపోయిన కార్మికులు కూడా ఉన్నారు. 2024 సెప్టెంబర్ 9న ఇందారం 1ఎ ఇంక్లైన్ లో మొదటి బదిలీలో 35 డీప్4 లెవల్, రిటన్ గులాయిలో పనిచేస్తున్న కలవేన శ్రీనివాస్ వయస్సు 33 అస్వస్థతకు గురై చనిపోయాడు. బావిలోనే చనిపోయిన నా భర్తను తీసుకువచ్చి హాస్పిటల్‌లో వైద్య చికిత్స చేస్తుంటే చనిపోయినట్లుగా తప్పుడు రిపోర్ట్ రాసినారని ఆరోపించుచు కలవేన అనిత జైపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సింగరేణి బొగ్గు గనులలోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుచున్నవి. అధికారిక లెక్కల ప్రకారంగా 2017–2020ల మధ్యకాలంలో సింగరేణి బొగ్గు గనులలో ప్రాణాంతక ప్రమాదాల్లో 37మంది చనిపోగ, సీరియస్ ప్రమాదా ల్లో 583 మంది గాయపడ్డారు. అలాగే ఒరిస్సా బొగ్గు గనుల్లో 32 మంది చనిపోగ, 26 మంది గాయపడ్డారు. జార్ఖండ్ బొగ్గు గనుల లో 34మంది చనిపోగ, 43 మంది గాయపడ్డారు. పశ్చిమ బెంగాల్ బొగ్గు గనులలో 18మంది చనిపోగ, 30 మంది గాయపడ్డారు. మధ్యప్రదేశ్ బొగ్గు గనులలో 18మంది చనిపోగ, 39 మంది గాయపడ్డారు. నిత్యమూ ప్రమాదాల సహవాసంతో కూడిన, వృత్తి సంబంధ వ్యాధులకు హేతువైన పనిస్థలాలలో పని చేస్తున్న కార్మికులకు రక్షణ ఏర్పాట్లు, మెరుగైన వైద్య చికిత్స సదుపాయాలను చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై, యాజమాన్యంపై ఉన్నది. తెలంగాణలోని ఆరు జిల్లాలలో 11 డివిజన్‌లుగా విస్తరించి ఉన్న సింగరేణిలో 9 ఏరియా హాస్పటల్స్ ఇంకా కార్మిక కాలనీలలో డిస్పెన్సరీలు ఉన్నవి. కాని ఒక్క హాస్పటల్ కూడా

గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేసే వైద్య చికిత్స లేదు. మిగతా వ్యాధులకు కూడా మెరుగైన వైద్య చికిత్సను అందించే మౌలికమైన వసతులు, డాక్టర్లు, సిబ్బంది లేరు. అరకొర మందుల లభ్యతతో, వైద్య సిబ్బందితో నెట్టుకవస్తున్న బెల్లంపల్లి ఏరియా హాస్పటల్‌ను మూసివేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవి. అధికారపార్టీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని చెప్పాడు. రామగుండం ఏరియా హాస్పటల్‌లో బెడ్ షీట్లు మార్చడం లేదని, పోషకాహారంను అందించకుండా నీళ్ల చారు, ఉడకని ఆహారాన్ని పెడుతున్నారని ఇన్ పేషెంట్స్, అటెండెంట్స్ ఆరోపించుచున్నారు. బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియా హాస్పటల్స్ కంటే ఎక్కువ వైద్య చికిత్సలు, పరీక్షలలాంటి సదుపాయాలు ఉన్న రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్‌కు పేషేంట్లను రిఫర్ చేస్తారు. పేషేంట్లు వైద్య చికిత్సలను పొందే రామకృష్ణాపూర్ ఏరియా హాస్పటల్‌లో సరిపోను వైద్యులు, సిబ్బంది, రేడియాలజిస్ట్, ఈఎన్‌టి స్పెషలిస్టు డాక్టర్‌లు లేరని కార్మికులు ఆరోపించుచున్నారు. మణుగూరు ఏరియా హాస్పటల్‌లో అనస్థీయన్, పిడియాట్రిషన్, ఆర్థో సర్జన్ డాక్టర్లు లేక కొత్తగూడెం ప్రధాన హాస్పటల్ కు రిఫర్ చేస్తున్నారని కార్మిక సంఘాలు విమర్శించుచున్నారు.

సింగరేణిలోని 11డివిజన్ ల హాస్పటల్స్ కంటే పెద్దఆస్పత్రి కొత్తగూడెంలో ఉన్న మెయిన్/ప్రధాన హాస్పటల్‌గా పేరుంది. అన్ని డివిజన్‌ల పేషేంట్లను ఈ కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సీటీ స్కాన్ మిషన్ మూలన పడితే సమయానుకూలంగా పట్టించుకునే వారే లేరని కార్మిక సంఘాలు ఆరోపించుచున్నాయి.

కంప్యూటర్ లోని ''ఇపీఆర్''(ఎంప్లాయి పర్సనల్ రికార్డ్స్)లో కార్మికుల వివరాలన్ని నిక్షిప్తం చేసి ఉంటాయి. అయినగాని కార్మికుడు పనిచేసే మెయిన్ అధికారి, డివిజన్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని పర్సనల్ అధికారి ధృవీకరణ సంతకం తీసుకురావాలి. ఈ అధికారుల పోకడల వలన రిఫర్ చేసే విధానంలో ఆలస్యం జరిగి మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నవి. కొత్తగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్.బలరాం ఐఆర్ఎస్(ఇండియన్ రెవిన్యూ సర్వీస్)కార్మికులతో ప్రత్యక్షంగా కలిసి చర్యలు తీసుకుంటున్నారు.

సింగరేణి కార్మికులు అంకిత భావంతో విధులు నిర్వహించి తీసిన బొగ్గు ఉత్పత్తి లాభాలతో కేంద్ర ప్రభుత్వం 2014— 2015 ఆర్థిక సంవత్సరం నుండి 2022–2023 వరకు రాయల్టీ ఇతరత్రా పన్నుల పేరరూ.25,949.17కోట్లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.23,138. 44కోట్లువసూలు చేసుకున్నారు. ఇంకా ''కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ ''(సిఎస్ఆర్), ''డిస్ట్రిక్ మినరల్ ట్రస్ట్ ఫండ్'' (డిఎంఎఫ్‌టి) పేర కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి, ఇతర ప్రాంతాల అభివృద్ధికి 80:20నిష్పత్తిలో 2018–2019 ఆర్థిక సంవత్సరం నుండి 2022–2023 వరకు రూ.2,940.72 కోట్లు సింగరేణి కంపెనీ చెల్లించింది. 2021 డిసెంబర్ 10 నాటి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల మీటింగ్‌లో రామగుండం మెడికల్ కాలేజీ రూ.500 కోట్లు ఇవ్వడానికి ఆమోదించారు.

2024 జూలై 20న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన ''రాజీవ్ గాంధీ సివిల్ అభయ హస్తం పథకం'' పేర యుపిఎస్‌సి(యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్)సివిల్‌లో ప్రిలిమ్స్ దశలో అర్హత పొందిన తెలంగాణ ఈడబ్ల్యూఎస్,బీసీ, ఎస్ సి,ఎస్టి విద్యార్థులకు ఒక్కొకరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేయవలసి ఉంటుంది. ఈ 2024లో దాదాపు రూ.500 కోట్లు సింగరేణి చెల్లించవలసి ఉంటుంది. సింగరేణి కార్మికులు కూడా వ్యక్తిగతంగా ప్రకృతి భీభత్సం వాటిల్లినప్పుడు దయార్ద్ర హృదయంతో స్పందించుచున్నారు. జాతీయ విపత్తుల సహాయార్థం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సహాయనిధికి అనేక సందర్భాల్లో స్పందించి ఒక రోజు వేతనాన్ని చెల్లించారు. మొన్నటికి మొన్న ఒక రోజు వేతనం రూ.10,25,65,273–18 చెక్కును 2024 సెప్టెంబర్ 19న వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్

మాధవరావుకు మాతృవియోగం

నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని

ప్రజాపక్షం/కారేపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన న్యాయవాది కారేపల్లి మండలం చీమలపాడుకు చెందిన బాగం మాధవరావుకు మాతృ వియోగం కలిగింది. బాగం భ్రమరాంబ (75) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం భ్రమరాంబ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో సిపిఐకి బాగం కుటుంబం అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. ఎన్నో నిర్బంధాలను ఎదిరించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవడంలో బాగం కుటుంబం చేసిన కృషి వెలకట్ట లేనిదన్నారు. బాగం భ్రమరాంబ సిపిఐ కార్యకర్తలను తల్లిలాగా ఆదరించి ప్రోత్సహించారన్నారు. భ్రమరాంబకు భర్త రంగయ్య, కుమారులు బాగం వెంకటనారాయణ, బాగం మాధవరావు, కుమార్తె చైతన్యలు ఉన్నారు. సిపిఐ నాయకులు ఉంగరాల సుధాకర్, వెల్పుల ధనరాజ్, కరుణాకర్, పాటి అనంతరామయ్య తదితరులు భ్రమరాంబకు నివాళులర్పించారు.

కూనంనేనికి బైరవునిపల్లి కాంగ్రెస్ నాయకుల సన్మానం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును బైరవునిపల్లి స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. మండలంలోని బైరవునిపల్లిలో సభ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగా కూనంనేనిని మాజీ ఎంపీటీసీ మరికంటి ఉమారాణి, కాంగ్రెస్ నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు, పెద్దపాక వెంకటేశ్వర్లు తదితరులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ ఆర్‌టిఎ అధికారి చంద్రకాని గోవిందరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్, కనకబండి సీతారాములు, పోలంపల్లి నారాయణ, కుంచం బిక్షం, కృష్ణ,.మల్లేబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

కార్మిక, కర్షక హక్కుల సాధకుడు గురుదాస్ దాస్‌గుప్త : భాగం

ప్రజాపక్షం/ ఖమ్మం : తుది శ్వాస వరకు కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడిన హక్కుల సాధకుడు దాస్ గుప్త అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సిపిఐ అగ్ర నాయకులు గురుదాస్ దాస్ గుప్త వర్ధంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో శుక్రవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ ఏఐటియుసి నేతగా, పార్లమెంటు సభ్యునిగా గురుదాస్ దాస్ గుప్త సాగించిన పోరాటాలు అజరామరమన్నారు. భారతదేశ కార్మిక వర్గం అనుభవిస్తున్న హక్కుల వెనక దాస్ గుప్త లాంటి యోధుల పోరాటం, త్యాగాలు దాగి ఉన్నాయన్నారు. నిస్వార్థ నేతగా కీర్తి గడించిన దాస్ గుప్త భారత కార్మిక వర్గం మదిలో చిరస్థాయిగా నిలిచిన యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, బిజి క్లెమెంట్, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ఏఐటియుసి నాయకులు గాదె లక్ష్మి నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు, యానాలి సాంబశివరెడ్డి, ఇటికాల రామకృష్ణ, బోడ వీరన్న, శ్రవణ్, మల్లేష్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎఐవైఎఫ్ శిక్షణా తరగతులు

సిపిఐ ఖమ్మం జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : రేపు జరగనున్న అఖిలభారత యువజన సమాఖ్య శిక్షణా తరగతులకు యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన సంబంధిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దండి భాస్కర్ భవన్‌లో శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖాసిం క్లాసులను బోధించనున్నారన్నారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని సిపిఐశాఖల నుంచి యువత తరలివచ్చేలా నాయకులు చూడాలన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, గణపరపు ఉపేందర్, మేళ్లచేర్వు సాయి, రామిశెట్టి ప్రదీప్, కిరణ్, సిపిఐ నాయకులు వెంపటి రాము, నాయకులు మేళ్లచెర్వు గురవయ్య, ఏర్పుల బాలు పాల్గొన్నారు.

తప్పిదాలకు తావులేకుండా ఇంటింటి సర్వే

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణపై ప్రభుత్వం ఈనెల ఆరు నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజక వర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నివాస ప్రాంతాలలో ఇండ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరి, సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లో హౌజ్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ముఖ్య ప్రణాళికాధికారి ఎ.శ్రీనివాస్, డిప్యూటీ జెడ్‌పి సిఇఒ నాగలక్ష్మి, ఆర్‌డిఒలు నర్సింహారావు, రాజేందర్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, అదనపు డిఆర్‌డిఒ నురుద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ ఆంగ్ల భాష పరిజ్ఞానం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును కలెక్టర్ తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని ప్రతి రోజు ఒకరికొకరు కొంతసేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటూ భాషను సులువుగా నేర్చుకోవచ్చునన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి చైతన్యపరిచారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకుని మాట్లాడేవిధంగా యు కెన్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని ఖమ్మంజిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పాఠశాలల్లో 80 శాతం కంటే తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన భోజనం, పాఠ్యాంశాల బోధన విధానం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్వహణపై శ్రద్ధవహించాలని వాటిని రెగ్యులర్‌గా శుభ్రం చేయించాలన్నారు. చిన్నతనం నుంచే చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలల్లో కొంత మంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లుగా గుర్తించామని వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికి సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. మత్తు పదార్థాలకు బానిసపడిన పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో డైనింగ్ హాల్ లేకపోవడం, ప్లేగ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నాయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎఎంఒ రవి, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఆర్‌డిఒను సన్మానించిన కలెక్టర్

ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ బదిలీపై తొర్రూరు ఆర్‌డిఒగా వెళ్లిన జి.గణేష్‌ను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శుక్రవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. సమర్థవంతంగా పని చేసి ఉత్తమ సేవలు అందించారని ఆర్‌డిఒ గణేష్‌ను కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, డిఆర్‌డిఒ రాజేశ్వరి, ఆర్‌డిఒలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఎఒ అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ప్రజాపక్షం/బూర్గంపాడు : అభివృద్ధి, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యమని పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మోతె గ్రామంలో జాతీయ రహదారికి నుండి గ్రామంలోకి వెళ్లేందుకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కోటి 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి కావలసిన నిధులను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు సానుకూలత వ్యక్తం చేశాకని, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా పేదలకే చేరుతాయని, ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇందిరమ ఇల్లు విషయంలో దళారుల మాట నమ్మొద్దని పారదర్శకంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే

భద్రాచలం జిల్లా కలెక్టర్ పాటిల్

ప్రజాపక్షం/భద్రాచలం : ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా, ఖచ్చితత్వంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ నెల 6 నుండి మొదలు కానున్న సర్వేలో భాగంగా శుక్రవారం పాల్వంచ మండల పరిధిలోని పునుకల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాల గుర్తింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ కేటాయించిన బ్లాక్‌ల ప్రకారం ప్రతీ ఇంటిని, ప్రతీ కుటుంబాన్ని గుర్తించాలన్నారు. 3వ తేది వరకు ఇంటింటి గుర్తింపును పూర్తి చేసి ప్రతీ కుటుంబానికి హౌస్ లిస్టింగ్ స్టిక్కర్ అంటించాలని చెప్పారు. షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతికి, వివిధ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగు పరిచేందుకు సర్వే ఉపయోపడుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలయజేసి ఇంటింటి సర్వే లో పాల్గొనేలా చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.నారాయణ, పంచాయితీ కార్యదర్శి బి.బాబూరావు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు

విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు

అదనపు కలెక్టర్ శ్రీజ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : పిల్లల సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ శ్రీజ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నిర్మూలన కోసం యాంటీ డ్రగ్ యాక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చిన్నారి కార్యక్రమం అమలుపై సర్క్యూలర్ జారీ చేయాలన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని, కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి.జ్యోతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కెవివి రెడ్డి, స్కోప్ సంస్థ డైరెక్టర్ ప్రసాద్, జాగృతి సంస్థ డైరెక్టర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ కుటుంబాలకు ప్రభుత్వం అండ

సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి

ప్రజాపక్షం/సత్తుపల్లి : మత్స్యశాఖ కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ వంద శాతం సబ్సిడీపై అందించిన 3 లక్షల 30వేల చేప పిల్లలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్‌తో కలిసి మండల పరిదిలోని బేతుపల్లి పెద్ద చెరువులో శుక్రవారం ఎమ్మెల్యే వదిలారు. కార్యక్రమంలో గిరిజన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఊకే కన్నారావు,ఉపాధ్యక్షులు పొదిలి మారేశ్వరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,కమల్ పాషా,మానుకోట ప్రసాద్,గాదే చెన్నారావు,గిరిజన మత్స్య సహకార సంఘం సభ్యులు, గంగారం, బేతుపల్లి గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత రానీయొద్దు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని సివిల్ సప్లై శాఖాధికారులను ఎమ్మెల్యే రాగమయి ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సివిల్ సప్లైశాఖ సత్తుపల్లి, మధిర, ఖమ్మం డీటిలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు కొరత ఉందని, రైతులు పండించిన పంటకు ఎటువంటి ఇబ్బంది రాకుండా గన్నీ బ్యాగులను ఏర్పాటు చేసి సకాలంలో కొనుగోళ్ళు చేసి, తరలించాలన్నారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యం పండించిన రైతులకు రూ.500బోనస్ అందిస్తుందని సకాలంలో బోనస్ రైతులకు చేరేవిధంగా చూడాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, గాదే చెన్నారావు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

మండల పరిధిలోని గంగారంలో గల మండల ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే రాగమయి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులను కలుసుకుని వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ రోగులకు అందించే సేవల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. రోగులకు అందుబాటులో ఉండలన్నారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. సరైన పద్ధతిలో టీకాలు ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట దయానంద్ విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, కమల్ పాషా, గాదే చెన్నారావు, మానుకోట ప్రసాద్ ఉన్నారు.

క్రమశిక్షణ, సమయపాలన ముఖ్యం : సిపి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పోలీస్ శాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలో హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం సిపి సునీల్‌దత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ శాఖలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తమ పరిధిలో చేయగలవాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు సహకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యమని సిపి తెలిపారు. అనంతరం హోంగార్డు ఆఫీసర్లు సిపికి వినతి పత్రం సమర్పించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తానని సిపి తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, ఎస్‌బి ఎసిపి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సిపి అభినందన

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారిణిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అభినందించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని మూడవ స్థానం సాధించి ప్రతిభ చూపిన ఖమ్మం యూనిట్ హోంగార్డు రహీమ్ కుమార్తె షేక్ ఆఫ్రిన్‌ను సిపి సునీల్ దత్ శుక్రవారం అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్ ఆఫ్రిన్ పలు అథ్లెటిక్స్ క్రీడ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించింది. రాబోయే రోజుల్లో మరిన్ని పతాకాలను సాధించాలని సిపి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు అంతా సిద్ధం

జిల్లాలో 4 ఏజెన్సీలు, 160 కేంద్రాలు

ప్రజాపక్షం/భద్రాచలం : రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్లకు జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. వానాకాలం రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ద్వారా ఎప్పటి మాదిరిగానే కొనుగోలు చేయాలని పై నుండి ఆదేశాలు రావడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కొలతల్లో కోతలు లేకుండా ఖచ్చితమైన తూకం వేయాలని ఇప్పటికే అధికారులు సంబంధిత సిబ్బందికి ఆదేశాలు చేశారు. కాగా అధికారులు ఏ గ్రేడ్ రకం, సాధారణ రకాలను కొనుగోలు చేయనున్నారు. ఈ రెండు రకాలకు వేర్వేరు కాటాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు రకాల ధాన్యం కలవకుండా తగిన చర్యలు చేపట్టారు. సన్న రకం గల ధాన్యపు సంచులను ఎరుపు రంగు దారంతో కుట్టనుండగా ఆ సంచిపై ఎస్ అనే అక్షరాన్ని బ్లూ ఇంక్ తో రాయనున్నారు. మరో ప్రక్క సాధారణ రకమైన దొడ్డు రకం ధాన్యపు సంచులను పచ్చరకం దారంతో కుట్టనున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని ప్రతీ కొనుగోలుకేంద్రానికి సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు గ్రెయిన్ కాలిపర్ యంత్రాలు, ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు ప్యాండీహాస్కర్ యంత్రాలను ఇవ్వనున్నారు. ఇప్పటికే అవి జిల్లా కేంద్రానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా తగిన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు.

4 ఏజన్సీలు 160 కేంద్రాలు... వానా కాలం పంట 5.81 మెట్రిక్ టన్నులు రావచ్చేనే అంచనాలతో కొనుగోలు చేసేందుకు అధికారులు జిల్లా వ్యాప్తంగా నాలుగు ఏజెన్సీల ద్వారా 160 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అవసరాన్ని బట్టి మరో నాలుగు నుండి ఐదు కేంద్రాలు పెంచేందుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని రకాల యంత్రాలతో పాటు ఖచ్చితమైన తూకాలు తూసేందుకు ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. వర్షాలు పడితే కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోకుండా మార్కెటింగ్ శాఖ ద్వారా టార్పాలిన్లు, అవసరాన్ని బట్టి గన్నీ బ్యాగులు అందించేందుకు సిద్ధం చేశారు.

పండించిన ధాన్యాన్ని రెండు గ్రేడ్లుగా విభజించిన అధికారులు సన్నరకాలైన ఏగ్రేడ్ ధాన్యం క్వింటాళ్లకు రూ.2320 మద్దతు ధర ఇవ్వనుండగా, దొడ్డు రకాలకు రూ.2300 చెల్లించనున్నారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల ఆధారంగా వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. సన్న రకాలు రైతుల అధికంగా పండించేందుకు ముందుకు రావడం కోసం ప్రభుత్వం క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్ల ప్రకటించింది. జిల్లాలో గననీయంగా వర్షాలు పడటంతో రైతులు పెద్ద ఎత్తున సన్నాలవైపే మొగ్గు చూపించారు. మొత్తంగా 1.61 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా ఇందులో సన్నాలు 1,54 వేల ఎకరాల్లో సాగు చేశారు. దొడ్డు రకం ధాన్యం కేవలం 7 వేల ఎకరాలకే పరిమితమైంది. అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ వస్తుండటంతో రైతులు సన్నాల సాగుకు ముందుకొచ్చారు.

సమగ్ర వివరాలతో సర్వే

* బల్దియా అదనపు కమిషనర్ జోనా

ప్రజాపక్షం/ఖిలావరంగల్: సమగ్ర వివరాలతో సర్వే చేపట్టాలని బల్ది యా అదనపు కమిష నర్ జోనా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ఈనెల 6 నుంచి 18 వరకు నిర్వహించ నున్న సామాజిక, ఆర్థిక, ఉ పాధి, రాజకీయ సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా లోని బల్దియా పరిధి ప్రాంత వార్డుల్లో సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లకు పోచ మ్మ మైదాన్ అబ్దుస్ ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులకు డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశా రు. ఈ సర్వేలో ఎంపి కైన మున్సిపల్ సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మున్సిపల్ బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఓలు షహజాది బేగం, శ్రీనివాస్, సూపరింటెండెంట్ హబీబ్, టీఎంసీ రమేశ్, ఐటీ మేనేజర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిఎం అండ్ హెచ్‌ఒకు సన్మానం

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : హనుమకొండ జిల్లా డిఎం అండ్ హెచ్‌ఒగా డాక్టర్ అప్పయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎఐటియుసి ఆధ్వ ర్యంలో శుక్రవారం ఘనంగా శాలువా తో సన్మానం చేసినారు.ఈ సంద ర్భంగా డిఎం అండ్ హెచ్‌ఒ మాట్లాడుతూ ఉద్యోగుల సమ స్యలు తప్ప కుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎన్ హెచ్‌ఎం(జాతీయ ఆరోగ్య మిషన్) కార్యక్రమాలు విజయ వంతం చేయాలనీ డిఎం అండ్ హెచ్‌ఒ ఉద్యోగులను కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా , ఏఐటియుసి హను మకొండ జిల్లా అధ్య క్షులు వేల్పుల సారంగపాణి, పల్లె దావఖాన వైద్యాధికారి పుట్ట మహేందర్ రావు మరియు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో జాతీయ ఐక్య త దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. పరిపాల న భవనం ఆవరణలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో వరం గల్ పోలీస్ కమిషనర్ ముందుగా సర్దార్ వల్లబాయి పటేల్ చిత్రప టానికి పూలమాల వేశారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని అదనపు డిసిపి రవి ప్రతిజ్ఞ చేయించారు. దేశ ప్రజలు కులమతాలకు అతీతంగా, దేశ అభివృ ద్ధిలో భాగస్వా మ్యం కావాలని, తోటి వారితో స్నేహపూ ర్వకంగా, సోద రభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని సిపి తెలిపారు. ఈ కార్యక్రమం డిసిపి రవీందర్, అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్ కుమార్, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమగ్ర సమాచార సేకరణ

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : తెలంగాణ వెనుకబడిన తరగతుల కమి షన్ చైర్మన్ , సభ్యులు నవంబర్ 2వ తేదీన (శనివారం) హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయం పది గంటల నుండి సాయంత్రం నా లుగు గంటల వరకు అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాలోని అన్ని కులాలకు సంబం ధించిన ఆసక్తి కలిగిన ప్రతి నిధులు వారి వారి కులాలలో ఉన్న సమస్యలు రాజకీయపరమైన, సామాజికపరమైన, ఆర్థిక పరమైన అభ్యర్థనలు, సల హాలు, అక్షేపణలను, తమ అభిప్రాయాలను, విజ్ఞప్తులను కమిషన్ చైర్మన్ లేదా సభ్య కార్యదర్శి పేరిట బహిరంగ విచారణ రోజున ఆరు సెట్ల కాపీ లతో పాటు ఇరువై రూపాయలు నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపరు అఫి డవిట్‌తో సమర్పించి ప్రత్యక్ష విచారణకు హనుమకొండ కలెక్టరేట్ కాన్ఫరె న్స్ హాలులో హాజరు కావలసినదిగా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

సమగ్ర వివరాలు అందజేయాలి

కలెక్టర్ రిజ్వాన్ బాష

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి కేంద్ర పథకాలతో చేపట్టిన అభి వృద్ధి పనుల సమగ్ర వివరా లును పర్యవేక్షణ బృందం అధి కారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ జిల్లా అధికారులను ఆదేశించారు. జి ల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల తీరును పర్యవేక్షణ బృందం పరిశీలిస్తున్నందున సంబంధిత అధికారులు వివరాలు అందించాలన్నారు. శుక్రవారం కలెక్ట రేట్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలు పరిశీలించేందుకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలోని డైరెక్టర్ సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్మెంట్ నుండి వచ్చిన జాతీయ స్థాయి మోనిటరింగ్ బృంద సభ్యులు జువేద్ కివీస్, జన్నిలారెన్స్‌తో పాటు జిల్లాలోని పలువురు అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం 2024 నవంబర్ 1 నుండి 8వ తేదీ వరకు జిల్లాలోని 12 కేంద్ర ప్రభుత్వ పథకాల తీరునులు పరిశీలించనున్నటు, జిల్లాలోని జనగా మ, దేవరుప్పుల, స్టేషన్‌ఘ నపూర్, కొడకండ్ల మండలాల్లోని ఐదు గ్రా మాల్లో సందర్శించడం జరుగుతుంద న్నారు. జిల్లా పరిషత్ సిఈఓ సరిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వసంత, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్, చంద్రశేఖర్, పంచా యితీ అధికారి స్వరూప పాల్గొన్నారు.

వర్షానికి నీట మునిగిన పంటలు

పొలాల్లో ఇసుక మేటలు

అధికారులను కలిసిన బాధిత రైతులు

ప్రజాపక్షం/గణపురం : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఒసి త్రీ నుండి వచ్చిన వరద నీరు సమీపం లోని పంట పొలాల్లో నుండి ప్రవహించడంతో మినుము పెసరు మిర్చి పంటలకు నష్టం వాటిల్లింది. భారీ వర్షంతో డంపింగ్ యార్డ్ నుండి ప్రవహించిన నీరు నేరుగా కోతకు గురై పంట పొలాల వైపు రావడంతో పలుచోట్ల పూతకు గురై పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బాధిత రైతులు శుక్రవారం కలెక్టర్ సింగరేణి జిఎం ఆర్డిఒ కార్యాలయాల్లో నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం సమర్పించారు.

చేతికందే దశలో నేల వాలిన వరి పంటలు

పత్తి మిర్చి పంటలకు కోలుకోలేని దెబ్బ

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మండలంలో ముందుగా నాట్లు వేసిన వరి పంటలు కోత దశకు చేరుకున్న సమయంలో భారీ వర్షాలు ఈదురు గాలులతో వరి పంట పూర్తిగా నేల వాలింది. అదేవిధంగా మిర్చి పత్తి పంట లకు భారీ నష్టం వాటిల్లింది. మిర్చి పంటల్లో ఇసుక మేటలు పెట్టి చెట్లు నేలవాలాయి గత వ్యవసాయ సీజన్ లో కూడా వరికోతల సమయంలో భారీ వర్షాలు పడి రైతులకు తీరని నష్టం జరిగింది. ప్రస్తుత సీజన్ కూడా వాతావరణం రైతులకు అనుకూలంగా లేక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది.

రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

సన్న వడ్లకు కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్

రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి : రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి నాగరాజు తెలిపారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని టేకులగూడెం గ్రామంలో దర్గా ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘ వ రెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్, ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడిం చారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏ ర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నటు, ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డ బ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపా రు. త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్‌ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బి య్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తు న్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ధాన్యం కొను గోలు కేంద్రాలను మహిళల ద్వా రా నిర్వహించేలా ఐకెపిలు, పాక్స్ వార్ల అధ్వర్య లో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి కాల్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహ రెడ్డి, పాక్స్ చైర్మన్ వనం రెడ్డి, సొసైటీ డైరెక్టర్స్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘుచందర్, కాజీపేట మండల అధ్య క్షుడు సారంపల్లి శ్రీనివాస్, మండల మహిళా అ ధ్యక్షురాలు నీలం రజినీ, మండల కిసాన్ అధ్య క్షుడు నీలం వేణు, గామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయ కులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మార్వో, రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన సర్వే

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ప్రజాపక్షం/కాజీపేట: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామా జిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుం బసర్వే)ను పకడ్బందీగా నిర్వహిం చాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్యుమరేటర్లను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురి కాలనీ, హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సర్వే కొనసాగు తున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించిన వివరాలను అధికారులతో పాటు ఎన్యు మరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమారేటర్లను ఆదేశించారు. ప్రభుత్వ మార్గ దర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచిం చారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీం దర్, తహసిల్దార్ బావ్ సింగ్, హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీ డీవో ప్రవీణ్, ఇతర అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

3న తెలంగాణ ఉద్యమ కారుల 'గర్జనసభ'

బిసి బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : ఈనెల 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు జరగ బోయే తెలంగాణ ఉద్యమకా రుల ఆకాంక్షల వేదిక ,ఉద్యమకారుల గర్జన సభ, చలో వరం గల్‌ను విజయవంతం చేయాలని బిసి బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు పిలుపునిచ్చారు. చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను శుక్రవారం అవిష్కరించారు ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ 1969 నుండి ఇప్పటివరకు తెలంగాణలోని నిరు ద్యోగులకు , రైతులకు, ప్రజలకు కష్టాలే మిగిలాయని, ఎన్ని ఉద్యమాలు చేసినా ఉద్యోగాలలో గాని, నీళ్లలో, నిధులలో, సంపదలో బిసి, ఎస్‌టి, ఎస్‌సి సబ్బండ వర్గాలకు సరైన వాటా దక్క లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ దోపిడీ వ్యవస్థ నుంచి గట్టెక్కించకపోతే మరొక తీవ్రతరమైన ఉద్యమం చేయవలసి వస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో బిసి బహుజన సంఘం నాయకులు అల్లి అజయ్ బాబు , రుద్రోజు నవీన్ , మడిపల్లి నాగరాజు గౌడ్ , పనికిల శ్రీని వాస్, ఐతమ్ నగేష్ , దార శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం/హనుమకొండటౌన్ : తెలంగాణ ఉద్యమకారు లను గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలనే డిమాండ్ తో నవంబర్ 3వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రం పబ్లిక్ గార్డెన్‌లోని వేణుమాధవ్ ప్రాంగణంలో జరుగు తెలంగాణ ఉద్యమకారుల గర్జన సభను విజ యవంతం చేయాలని తెలం గాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర కన్వీనర్ గోధు మల కుమారస్వామి పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లోజరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన సభ గోడ పత్రి కలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన దోపిడీ, అణచి వేతలపై పోరాటం చేసిన ఉద్యమకారులను, ఉద్యమ కుటుం బాలను గుర్తించి వారికి అన్ని విధాల న్యాయం చేయాలని ఆయన అన్నారు. గడిచిన ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొన్నా విధంగా ఉద్యమకారులకు అన్ని విధాలుగా సహాయం అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కా రుల జాక్ రాష్ట్ర కన్వీ నర్ అంబటి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సభకు టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల వేదిక వరంగల్ జిల్లా కన్వీనర్ కోంద్ర నర్సింగ రావు, బిఎల్‌ఎఫ్ జిల్లా నాయకులు ఇతమ్ నగేష్, ఆర్టీసీ నాయ కులు రవీందర్, తెలంగాణ సాంస్కృతిక విభాగం నాయకులు బుల్లెట్ వెంకన్న, గడ్డం శరత్, బి.సి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, తదితరులు పాల్గొన్నారు

సమగ్ర కులసర్వేకు ప్రభుత్వం ఏర్పాట్లు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి

ప్రజాపక్షం/వేలేరు : దేశంలో తొలి సారి స మగ్ర కుల సర్వే జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మాజీ ఉప ముఖ్యమం త్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. వేలేరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొ నుగోలు కేంద్రలను శాసనసభ్యులు కడియం శ్రీ హరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ ంబర్ 6 తేదీ నుంచి కుల గణన చేపట్టనున్నారని, సమగ్ర సర్వేకు అందరూ సహకరించాలని ఆయన కో రారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్ర భుత్వ లక్ష్యమన్నారు. రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీగ్రేడ్ 2,300, సన్న రకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. నవంబర్ 6వ తేది నుండి తెలంగాణ రా ష్ట్రంలో కుల గణన జరగబో తుందని పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్య, ఉపాది ఇలా అనేక రంగాల పై సర్వే జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్వే ప్రతి ఒక్కరికి ఉపయోగ పడుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ వర్గాలకు చెందాలనే అంశాలు సర్వే ప్రకారం నిర్ధారణ చేయబడుతుందని తెలిపారు. ఈ సమగ్ర సర్వేకు అందరూ సహక రించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ యాద కుమార్, తహశీల్దార్ కోమీ,మాజీ కుడా డైరెక్టర్ బిళ్ళ యాదగిరి, మాజీ సర్పంచ్ గోదల రాజి రెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, జల్తారీ సంపత్, డిసిఓ, ఎంపిడిఓ, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ జెడ్పి టిసిలు, మాజీ ఎంపిపిలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాపక్షం/హనుమకొండ : హనుమకొండ బా ల సముద్రంలోని ఎఐటియుసి జిల్లా కార్యాల యంలో105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరి గిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల సా రంగపాణి అధ్యక్షత వహించారు. తొలుత ఎఐటి యుసి జెండాను ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్య దర్శి జక్కు రాజ్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఎఐటియుసి ఆవిర్భావం జరి గిందని, ఆనా డు భారతదేశానికి స్వాతంత్రం కావాలని పో రా టం నిర్వహించిన కార్మిక సంఘం ఎఐటి యుసి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహా య కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునిగాల బిక్షపతి, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శులు రామ రాజేష్ ఖన్నా, గుంటి రాజేందర్, ఎఐటియుసి జిల్లా ఉపా ధ్యక్షు లు మాలోత్ శంకర్ నాయక్, ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు పూజారి అమృతయ, పూర్ణ చందర్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో ఏఐటియూసి జెండావిష్కరణ

ప్రజాపక్షం/హసన్ పర్తి : హసన్ పర్తి మండలం లోని ఎల్లాపూర్ రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద ఎఐటియుసి 105వ ఆవిర్భవ సందర్భంగా ఏఐ టియూసి జెండావిష్కరణ కార్యక్రమం నిర్వ హిం చారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు గా జుల రాజు,పలువురు ఎఐటియుసి, ఆటో యూ నియన్ నాయకులు జండా ఎగురవేశారు.

ఎఐటియుసి పోరాట ఫలితమే కార్మిక హక్కులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి మాత్రమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని మంజూరు నగర్‌లో ఎఐటియుసి ఆవిర్భావ దినో త్సవ వేడుకలను పురస్కరించుకొని భూపా లపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 105వ ఎఐటియుసి ఆవిర్భావ వేడుకల్లో రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ వద్ద ఎఐటియుసి పైలన్ 105వ ఆవిర్భావ వేడు కలు ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ నల్ల రమేష్ ఆధ్వర్యంలో రాజ్ కుమార్ జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎఐటియుసి బ్రాంచి నాయకులు తాళ్లపోషం అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఐటి యుసి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సింగరేణి కాల రీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధానకా ర్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హాజరై మాట్లా డుతూ, స్వాతంత్ర ఉద్యమ సమయంలో స్వాతంత్ర పోరాటంలో పాల్గొని అన్ని సంఘా లకు పెద్దన్న పాత్ర పోషించిన ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి అని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ ఆసిఫ్ భాష, బ్రాంచి కమిటీ నాయకులు కొమురయ్య, ఏరియా హాస్పిటల్ ఇంచార్జి పర్వీజ్ ఖాన్, బి.కిషన్, కేకే 6 ఇంక్లైన్ పిట్ సెక్రటర్ శ్రీనివాస్, అమీద్, క్రాంట్రాక్ట్ డ్రైవర్స్ రవి, సిరాజ్ కుమార్, శ్రీనివాస్, చిరు వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేపాలి టిబెటన్ వస్త్ర మార్కెట్ ప్రారంభం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండలోని అశోక్ హోటల్ ఎదురుగా పాత మునిసిపాలిటీ గ్రౌండ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన నేపాలి టిబెటన్ స్వెటర్ మార్కెట్ ఎగ్జిబి షన్ వరంగల్ పశ్చిమ నియోజ కవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభిం చారు. ప్రతి యేటా శీతకాలం ప్రారంభ దశ నుండి మార్చి వరకు హన్మకొండ నగర ప్రజలకు నేపాల్ టిబెటన్ వారు నాణ్యమైన అన్ని రకాల చిన్న వారి నుండి పెద్దలకు ఉపయోగ పడే ఉలెన్ తో తయారు చేసిన వివిద రకాల దుస్తు లను అతి తక్కవ ధరలకు అందించడం పట్ల ఎమ్మెల్యే వారిని అభినందిం చారు. నేపాలి టిబెటన్ రిఫ్యూజ్ హన్మకొండ వారికి ఎల్లవేళలా ఏ సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని,ఈ శీతాకాల ఉలెన్ దుస్తులను ఏ ర్పాటు చేసి న టిబెటన్ మార్కెట్‌ను సందర్శణ చేసి హన్మకొండ ప్రజలు ఉపయోగించు కోవాలని రాజేందర్‌రెడ్డి అన్నారు. పూజ కార్యక్రమం నిర్వ హించి, రిబ్బన్ కట్ చేసి ఎగ్జిబిషన్ ప్రారంభిం చారు. అనంతరం ప్రతి షాపును సందర్శించి వాటి తయారు నాణ్యతలను అడిగి తెలుసుకొని అభి నందించారు. నేపాలి టిబెటన్ సంఘ హన్మకొండ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో యన్.ఆర్.ఐ.పింగలి భగవా న్‌రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు టి.మనోహర్‌రావు, పి.రాహుల్‌రెడ్డి, యస్.ప్రణీత్‌కుమార్, వి.సతీష్, నెహ్రూ, కె.వెంకట్ పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం

ఆగమైన అన్నదాత పరిస్థితి

దెబ్బతిన్న వరి,పత్తి పంటలు

చేతికొచ్చిన పంట కన్నీటి పాలు

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి : గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాల వల్ల జిల్లా వ్యాప్తంగా 11 మండలాల్లో ఉన్న రైతులను నిండా ము ంచింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాను ప్రభావతంతో పత్తి,వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చేసిన అప్పులు కట్టలేక పండించిన పంట వర్షాలు పడటంతో రైతు చేసిన రెక్కల కష్టం కన్నీటి పాలయ్యిందని గెండెలవిసేలా రోదిస్తున్నారు. అకాల వ ర్షాలు పడటంతో అన్నదాత ఆగమైన పరి స్థితి కనబడుతుంది. ఒకపక్క పెట్టుబడి కోసం చేసిన అప్పు లు మరొకపక్క కుటుం బ భారం మోయలేక తెచ్చిన అప్పులు కట్ట లేమని బెంగతో రైతలు దిగాలు చెందుతూ అనేక మంది రైతులు మనోవేదన చెంది ఆ త్మహత్యలు సైతం చేసుకునే పరిస్థితిలు క నబడుతున్నాయి. ఈ వర్షాల వల్ల వరి గొ లుసులు నేలకొరిగి వంగి నీటి పాలై పంట లు అధిక శాతం దెబ్బతింటుంది ము ందు గా పంటలు వేసి ఇప్పటికే వరి కోత కోసి కల్లాల పై ఉన్న వడ్లు తడిసి మెలకెత్తి అన్న దాతకు తీవ్ర నష్టాన్ని మిగిల్చుతు ంది. భూ పాలపల్లి జిల్లా వ్యాప్తంగా 75.2 ఎంఎం వర్షం పడగా ఆవరేజి గా

అన్ని హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తాం

స్వర్ణగిరి క్షేత్రంలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు పూజలు

ప్రజాపక్షం/యాదాద్రి : తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు భువనగిరి పట్టణ శివారులోని మానెపల్లి హిల్స్ పై నిర్మించిన స్వర్ణగిరి క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో చేరుకొని వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చైర్మన్ మానెపల్లి రామారావు, మానెపల్లి మురళి కృష్ణ, మానెపల్లి గోపికృష్ణలు, వేద అర్చకులతో మంత్రి శ్రీధర్ బాబుకు వేదాశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ప్రజా ప్రభుత్వం దూరదృష్టితో పనిచేస్తుందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. అన్ని హామీలను ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానెపల్లి రామారావు, మానెపల్లి మురళి కృష్ణ, మానేపల్లి గొపికృష్ణ, స్వర్ణగిరి ప్రోటోకాల్ మేనేజ్ సాయిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, తోటకూర వెంకటేష్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

చాపలవేటకు వెళ్లి ఇద్దరు చిన్నారులు మృతి

ప్రజాపక్షం/వలిగొండ : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో దీపావళి పండుగ రోజు విషాదం చోటు చేసుకుంది. వలిగొండ మండల కేంద్రానికి చెందిన కళ్లెం కిరణ్ (12), కళ్లెం జీవన్(15) మండల కేంద్రంలోని మూసి బ్రిడ్జి సమీపంలో చాపలు పడుతుండగా ఇద్దరు యువకులు ప్రమాదవశత్తు అందులో మునిగి చనిపోయారు. కిరణ్ మృతదేహం గురువారం లభ్యం కాగా జీవన్ మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు, పోలీసులు గజ ఈత గాళ్లు, ఎన్టీఆర్ఎఫ్ సిబ్బందితో మూసిని గాలించి మృతదేహాన్ని వెలికి తీశారు. ఘటన స్థలానికి చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు పరిస్థితిని సమీక్షించారు. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ స్వయంగా సంఘటన స్థలంలోనే ఉంటూ గాలింపు చర్యల్లో గురువారం నుండి ఉంటూ మృతదేహాలను వెలికి తీశారు.

సమగ్ర సర్వేలో పూర్తి వివరాలు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణనలో ఎన్యూమరేటర్లు కుటుంబ సభ్యుల నుండి పూర్తి వివరాలను సేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డు కృష్ణనగర్ కాలనీలో జరుగుతున్న కుల గణన సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం తమ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యులు నిర్ణిత వివరాలను అందించి సహరించాలన్నారు. సర్వే పూర్తి అయిన ఇంటికి స్టిక్కర్లు అంటించాలని, ఇంటి జాబితా ఫారంలో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్, డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మున్సిపల్ అధికారులు ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ ఉన్నారు.

వైద్యం అందక చిన్నారి మృతి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: వైద్యుల నిర్లక్ష్యంతో సరైన సమయానికి వైద్యం అందక చిన్నారి మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన యకయ్యస్వర్ణలత దంపతుల రెండవ కుమార్తె మోడెం ఉద్ధిజ్ఞ (7)కు జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ఓ చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించారు. దీంతో పరీక్షలు నిర్వహించిన డాక్టర్ వైద్యం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఆలస్యం చేయడంతో తమ కుమార్తే మృతి చెందిందని ఆరోపించారు. దీంతో తల్లిదండ్రులు, బంధువుల రోదనకు అందరిని కంటతడి పెట్టించాయి. తమ చిన్నారి మృతికి వైద్యులే కారణమంటు కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళన నిర్వహించా రు. నిర్లక్ష్యంగా వ్యవహరించి తమ చిన్నారి మృతికి కారణమైన డాక్టర్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేయడంతో పోలీసులకు, బంధువుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. చిన్నారి మృతికి గల కారణాలను తెలుసుకోని న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో ఆందోళనను విరమించారు. చిన్నారి తండ్రి యాకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు.

ఎన్యూమరేటర్లకు వివరాలు అందించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యులు పూర్తి వివరాలు అందించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బొళ్ళ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఎన్యూమరేటర్లకు శిక్షణ, మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో మొత్తం 56 ప్రశ్నలు, 75 ఉప ప్రశ్నలు ఉంటాయని వాటిని ఎన్యూమరేటర్లు మొదటగా వారికి కేటాయించిన బ్లాక్‌లలో ఇండ్ల గణన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి రుక్నోద్దీన్, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ఎంపిఎస్ఓ సందీప్, మున్సిపల్ ఈఈ యం కిరణ్, డిలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ రెడ్డి, నర్సిమహ్మారావు, ఉపేందర్, మున్సిపల్ అధికారులు సారగండ్ల శ్రీనివాస్, ఎండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, మనోజ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుండి తరలించండి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

ప్రజాపక్షం/నల్లగొండ : సరైన తేమశాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు ,హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు, అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ఉండేందుకుగాను, ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులను కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ముందుగా ఆమె కట్టంగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ, నల్లగొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆమె ఆదేశించారు. 17 లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. శాలిగౌరారం మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ కారణంగా హమాలీలు లేరని తెలుసుకొని జిల్లా స్థాయి నుండి ఆదేశాలు లేకుండా కొనుగోలు కేంద్రం స్థాయిలో నిర్ణయాలు తీసుకోవద్దని, తక్షణమే హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కువ తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకురాగా, దానిని గమనించిన జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఈ విషయంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ ,హమాలీల సమస్య తదితర కారణాలతో ధాన్యం కొనుగోలు నెమ్మదిగా సాగుతూ ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆర్జాలబావి కొనుగోలు కేంద్రంలో 16 వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని తెలుసుకొని రోజుకు 4000 క్వింటాళ్ల చొప్పున ధాన్యాన్ని కొని తరలించే విధంగా స్థానిక ఆర్‌డిఓ అక్కడే ఉండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సౌకర్యాలతో పాటు లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా కేంద్రాల వారిగా తగు ఆదేశాలను జారీ చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ తదితరులున్నారు.

2న డిసిసి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 2న పట్టణ కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. శుక్రవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకి సంబంధించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎంపిలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ బాలు నాయక్, నాగార్జునసాగర్ ఎంఎల్ఏ కుందూరు జైవీర్ రెడ్డి, నకిరేకల్ ఎంఎల్ఏ వేముల వీరేశం, మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొంటారని తెలిపారు. అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లాలోని కాంగ్రెస్ మాజీ ఎంఎల్ఏలు,డిసిసిబి చైర్మన్, డిసిఎంఎస్ చైర్మన్, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సమగ్రంగా కుటుంబ సర్వే వివరాలు

కలెక్టర్ హనుమంతురావు అధికారులకు ఆదేశం

ప్రజాపక్షం/యాదాద్రి: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని, ధరణిలో దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చుడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం గుండాల, ఆలేరు, అడ్డగూడూర్, తహసిల్దార్ కార్యాలయాలు, ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆలేరు తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ, తాసిల్దార్‌తో కలిసి రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ధరణి పై తహశీల్దార్‌తో సమావేశం నిర్వహించారు. ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా చూడాలని తెలిపారు. సామాజిక ఆర్థిక సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికి ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్‌లను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మున్సిపల్ కమీషనర్ లక్ష్మి , మండల తహసీల్దారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/అడ్డగూడూరు: మండల కేంద్రంలో తహసీల్దార్, ఆరోగ్యకేంద్రం, ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు కార్యాలయాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి శుభ్రంగా ఉన్నందున కలెక్టర్ డాక్టర్‌ను సన్మానించారు. తదనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు కౌలు చేస్తున్న ధర్మారం గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన ఇసుక రవాణా పై వివరించారు. తాను గెలిచాను కాబట్టే రైతులకు మేలు కోసం ఇసుక రవాణా అడ్డుకొని బిక్కేరులో చెక్ డాంలు పూర్తి చేయించాను ఇప్పుడు బిక్కేరులో చెక్ డాంలు చెరువులను తలపించేలా రెండు పంటలకు నీళ్ళు పుష్కలంగా ఉన్నాయి అలాగే బునాదిగాని కాల్వకోసం రూ.267 కోట్లు మంజూరు చేయించానని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కృష్ణారెడ్డి, ఎంపిడిఓ శంకరయ్య, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణా, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, ఎంపిఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు అనిత, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్డిఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీడీవో రాములు నాయక్, డిప్యూటీ తాసిల్దార్ షాపియుద్దీన్, ఆర్ఐలు మల్లికార్జున్ రావు, వెంకటేశ్వర్లు, ఏపీఎం పకీరయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా సర్వే : కలెక్టర్ త్రిపాఠి

ప్రజాపక్షం/ శాలిగౌరారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సామాజిక, ఆర్థిక, కులగణనలను పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా పరిధిలోని శాలిగౌరారం మండలంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా వల్లాల గ్రామంలో సర్వే సిబ్బంది చేస్తున్న పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, సర్వే సిబ్బందికి సూపర్వైజర్లు అందుబాటులో ఉండాలని, సర్వే సమయంలో తలెత్తే సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని సర్వే సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం శాలిగౌరారం మార్కెట్ లో ధాన్యం కొనుగోళ్ల వివరాలను సివిల్ సప్లై అధికారులు డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిఎం హరీష్ ,సివిల్ సప్లై డిటి జ్యోతిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది చూసుకోవాలని, ధాన్యం కొనుగోలను వేగవంతం చేసి ఎగుమతులు, దిగుమతులను త్వర త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదాములలో సివిల్ సప్లై ఆధ్వర్యంలో చేస్తున్న ధాన్యం ఎగుమతులు, దిగుమతులు, నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన కొనుగోలు కేంద్రాల సిబ్బంది పైన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. కలెక్టర్ వెంట మండల స్పెషల్ ఆఫీసర్ మాన్య నాయక్ , ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి , తహసిల్దార్ పి యాదగిరి , సూపర్వైజర్లు అజహారుద్దీన్ , రాజు , రాంబాబుతో పాటు ఏపీఎం జానకి , ప్యాక్స్ సిఈఓ నిమ్మల ఆంజనేయులు ఉన్నారు.

మూగజీవాలను పూజించడంలో యాదవులే అగ్రస్థానం

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: యాదవ కులస్తులు అన్ని వర్గాల వారితో సఖ్యతగ ఉంటూ కల్మషం లేని మనస్తత్వం కలిగి ఉంటారని మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.గురువారం నల్లగొండలోని ఎన్‌జి కళాశాల మైదానంలో నిర్వహించిన సదర్ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. శ్రీకృష్ణుడి కాలం నుంచి గోవులంపు గోవులను పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మూగజీవాలను పూజించడంలో యాదవులు ముందుంటున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సదరు ఉత్సవాన్ని అధికారికంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమన్నారు. పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ ఉత్సవం జిల్లాలకు కూడా వ్యాపించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి , సదరుత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు మద్ది శ్రీనివాస్ యాదవ్, పిల్లి రామరాజు యాదవ్,అల్లి సుభాష్ యాదవ్, గంగుల చందు వంశీ యాదవ్, గోవర్ధన్, ఏడుకొండలు, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ , గోగుల శ్రీనుయాదవ్ , మామిడి పద్మ, కునుంకుంట్ల రాజు యాదవ్, అల్లి వేణు యాదవ్, గుండెబోయిన మల్లయ్య యాదవ్, వెంకన్న యాదవ్, బొడ్డు శివలింగం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడాలి

ప్రజాపక్షం /నల్లగొండ టౌన్: ప్రెస్ క్లబ్ అంటే జర్నలిస్టుల ఔన్నత్యాన్ని కాపాడడంతోపాటునల్గొండ బాధిత ప్రజలకు అండగా నిలవాలని సీనియర్ జర్నలిస్టులు గార్ల పాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్ అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలో జరిగిన ప్రెస్‌క్లబ్ సర్వ సభ్య సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రధాన మీడియా, చిన్న పేపర్లు, డెస్క్ జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో /జర్నలిస్టులు అనే వ్యత్యాసం లేకుండా అందరికి ప్రెస్‌క్లబ్ అండగా నిలవాలని వారు సూచించారు. ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నారని వారు తెలిపారు. అనంతరం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. తమ పట్ల విశ్వాసం ఉంచి నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సహచర జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. పని చేసే మీడియా సంస్థ తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి సమన్యాయం అందిస్తామని, జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు, తెలంగాణ మీడియా అకాడమీ సహకారంతో జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేందుకు తమ వంతుగా ప్రయత్నం చేస్తామని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

నత్త నడకన ధాన్యం కొనుగోలు కేంద్రాలు..

తడిసి ముద్దయిన మొలకలు ఎత్తిన ధాన్యం..పట్టించుకోని సంబంధిత అధికారులు

కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతున్న రైతులు

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి పండించి దాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తుంటే మ్యాచర్గా రాలేదని, లారీలు అందుబాటులో లేవం టూ అధికారులు జాప్యం చేయడంతో మండల వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షానికి వరి ధాన్యం మొత్తం తడిసి ముద్దయి మొలకలు వచ్చాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చందనపల్లిలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రానికి రెడ్డి కాలనీ, పెద్ద సూరారం, చిన్న సూరారం, ఖాజీ రామారావు రైతులు తాము పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి 20 రోజులు అవుతున్నా ఇంతవరకు కొనుగోలు చేయలేదని, ఒక పక్క ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో ధాన్యం తడిసి కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాల్సిందిగా పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. గత 20 రోజులుగా కొనుగోలు కేంద్రంలో నిరీక్షిస్తున్నప్పటికీ రోజుకో కారణం చెబుతున్నారని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పండించిన పంట అంతా నీటి పాలైందని అదేవిధంగా తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

గత 20 రోజులుగా ఎదురుచూస్తున్నాం: రైతు వెంకన్న

తాము ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి గత 20 రోజులుగా నిరీక్షిస్తున్నప్పటికీ రోజుకో సాకు చెబుతూ ధాన్యాన్ని తూకం వేయడం లేదని సూరారం గ్రామానికి చెందిన రైతు వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.

మొలకలు వచ్చిన వడ్లను కూడా కొనుగోలు చేయాలి: మహిళా రైతు శైలజ

తాము పండించిన పంట నిన్న కురిసిన భారీ వర్షాలకు వరి ధాన్యం అంతా నీటి పాలయ్యిందని చందనపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు చింతకాయల శైలజ ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లన్ని తడిసి ముద్దయి మొలకలు రావడంతోపాటు రంగు మారాయని, తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు.

వర్షానికి తడిసిన ధాన్యం

ప్రజాపక్షం/ముత్తారం: మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని ఎలా అమ్ముకోవాలంటూ ఆందోళన చెందుతున్నారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు, ముత్తారం,శాత్రజ్ పల్లి గ్రామాల తోపాటు తదితర గ్రామాల్లో ప్రస్తుతం వరిధాన్యం కలాల్లో ఉంది. వర్షానికి తడిసిపోయింది. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. మూడు రోజులుగా వర్షాలు కురవడంతో కళ్ళంలో ఆరబెట్టిన ధాన్యం తడిసి రైతన్నను నిండా ముంచివేసింది.

ఇళ్లకు సర్వే స్టిక్కర్లు

ప్రజాపక్షం/ముత్తారం : నవంబరు 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండల వ్యాప్తంగా ప్రారంభం కానుంది. కాగా ముత్తారం మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సర్వేకు సంబంధిత స్టిక్కర్లు ఇండ్లకు అంటించే పనిలో నిమగ్నమయ్యారు. నవంబర్ 6 నుండి ప్రారంభమయ్యే ఈ సర్వేలో ప్రతి ఒక్కరికి150 నుండి175 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించనున్నారు. అంగన్వాడీ టీచర్లు సత్యవతి, సుమతి తో పాటు తదితరులున్నారు.

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ సర్వే సిబ్బందికి సూచించారు. ఈ నెల 6 నుండి ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ప్రభుత్వం చేపట్టింది. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం జరుగుతున్న సర్వే పనితీరును ఆర్డీవో శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 1 నుండి 3 వరకు సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లను అతికించి 6 నుండి 18 వరకు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తారని పేర్కొన్నారు.తహశీల్దార్ ప్రసాద్, ఎంపిడివో చంద్రశేఖర్, ఆర్ఐ రేవంత్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, పంచాయతీ సిబ్బంది రుక్మాజీ ఉన్నారు.

సర్వేపై తనిఖీ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: తంగళ్లపల్లి మండలం తాడూరు, బద్దెనపల్లిలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇం టింటికుటుంబసర్వే)ను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ శుక్రవారంతనిఖీ చేశారు.జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసచారి, ఎంపిడివో లక్ష్మి నారాయణ, తహశీల్దార్ జయంత్ కుమార్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం / చందుర్తి : మండలం లోని మూడపల్లి గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.ఆసుపత్రిలో చికిత్స పొందిన గ్రామానికి చెందిన ఐదుగురికి రూ.2,74,500 విలువ గల చెక్కులను అందజేశారు. కిషన్ సెల్ మండల అధ్యక్షులు బానాల రవీంధర్ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పుల్కం మోహన్,డైరెక్టర్ పుల్కం లచ్చయ్య,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు అండ

ప్రజాపక్షం/వేములవాడ :రాజన్న సిరిసిల్ల జిల్లావేములవాడ రూరల్ మండలం లింగంపల్లిలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు బొల్లారం, హనుమాజీపేట గ్రామాల్లోని రైతులతో కలిసి ప్రారంభించారు. రైతులకు సహకార సంఘాలు అండగా ఉంటాయని పాక్స్ చైర్మన్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ రైతులు అమ్మడానికి ఇబ్బందులు పడకుండా సొసైటీ సంఘాలు కొనుగోలు చేస్తున్నాయన్నారు. వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతారావు,డైరెక్టర్లు సురేందర్, సంజీవ్ రెడ్డి, ప్యాక్స్ సెక్రెటరీ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లు సామ కవితతిరుపతి రెడ్డి, విజయశ్రీనివాస్ రెడ్డి, లచ్చయ్య, రైతులు, తదితరులుఉన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు శ్రీ నిజ

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మండలంలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థిని బి శ్రీనిజ ఎంపికైందని ప్రిన్సిపాల్ గిరిజ, తెలిపారు.ఈ నెల 2 నుండి ఆసిఫాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీనిజ పాల్గొంటుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యాయురాలు ఎర్రవెల్లి స్వప్న రావు అభినందించారు.

కార్మికుల హక్కుల సాధనలో ఎఐటియుసి ముందంజ

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో 105వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు జెండాను ఆవిష్కరించారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడారూ. కార్మికుల హక్కుల సాధనలో ఎఐటియుసి ముందంజలో ఉంటుందన్నారు. ప్రతి కార్మికునికి ఈఎస్ఐ,పిఎఫ్‌సౌకర్యం, బోనస్ చెల్లింపులు జరగాలన్నారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, నాయకులు పోచమల్లు, రాజన్న, రామస్వామి, రమేష్, మల్లేశం, రాజేష్, శివలింగం, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి

మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: ప్రభుత్వ విద్యా రంగ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని శర్మనగర్‌లో గల బిసి గురుకుల పాఠశాలలో ఆయన పర్యటించి మాట్లాడారు. ప్రభుత్వం డైట్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సంధర్భంగా విధ్యార్థులతో కలిసి దీపావళి వేడుకల్లో ఆయన శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. గత పదిసంవత్సరాలుగా ఓపెన్‌మార్కెట్‌లో అనేకంగా ధరలు పెరిగినప్పటికీ విధ్యార్థులు మెస్ చార్జీలు పెరగలేదని తెలిపారు. 3 నుంచి 7వ తరగతి విధ్యార్థులకు రూ.950 నుంచి రూ.1330 పెరిగిందని, 8 నుంచి 10 వ తరగతి విధ్యార్థులకు రూ. 1100 నుంచి రూ.1540 వరకు పెరిగిందన్నారు.ఇంటర్‌నుంచిపీజి విధ్యార్థులకు రూ.1500 నుంచి రూ.2100 వరకు పెంచారన్నారు. కాస్మోటిక్ చార్జీలు 3 నుంచి 7 వ తరగతి విధ్యార్థులకు రూ.55 నుంచి రూ.175 వరకు పెంచారని తెలిపారు. జాతీయ రాష్ట్రస్థాయిలో ఆటల్లో రాణించేలా విధ్యార్థులను తీర్చిదిద్దేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రైవేట్ బిల్డింగ్‌లో నడిచే గురుకులాలకు50శాతంఅద్దెలు చెల్లించాలన్నారు. ఇప్పటికే సగానికిపైగా అద్దెలను రూ.100 కోట్లు విడుదల చేశామన్నారు.

వ్యాపారస్తులకు ఇబ్బందులు రానివ్వను

కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాలతోమంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీధి వ్యాపారస్తులు, తోపుడు బండ్లు, ఫుట్‌పాత్ దుకాణాలలకు సైతంట్రాఫిక్‌సమస్య అధికంగా ఉండడం, డ్రైనేజీ సమస్య మదీనా కాంప్లెక్స్ , అన్నపూర్ణ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలన్నారు.అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో సౌకర్యాలు వ్యాపార కేంద్రాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ట్రాఫిక్ సమస్యలు తదితర వాటిపై వ్యాపారస్తులతో మంత్రి చర్చించారు. వ్యాపార సంఘాలు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. వ్యాపారస్తులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గంజాయి, మత్తు పదార్థాలపై నిఘా

సిద్దిపేట జిల్లా కమిషనర్ బి.అనురాధ

ప్రజాపక్షం/హుస్నాబాద్ :హుస్నాబాద్ డివిజన్ పరిదిలో మహిళలపై, పిల్లలపై ఏలాంటి ధుచర్యలు జరగకుండ ప్రత్యేక చర్యలు చేపట్టాలని అలాగే గంజాయి, మత్తుపదార్థలపై ప్రత్యేక నిఘూ పెంచాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ పోలీస్ అధికారులకు సూచించారు. శుక్రవారం అమె హుస్నాబాద్ డివిజన్ కేంద్రంలో డివిజన్ స్థాయి పోలీస్ అధికారులతో ఎసిపి కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అమె మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి నీతి నిజాయితో పని చేస్తే ప్రజలలో మంచి పేరు వస్తుందని అన్నారు. అలాగే ఈవ్ టీజింగ్, అడపిల్లలపై అత్యాచారాలు, మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. డివిజన్‌లో సంతలు జరిగే ప్రదేశాల్లో యూనిఫారంలో ప్రజలతో కల్సి ఉండాలని కోరారు. అక్రమ ఇసుక దంద జరగకుండ పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. హుస్నాబాద్, చేర్యాల పట్లణాల్లో ట్రాఫిక్ నిబంధనలు పటిష్టం చేయాలని సూచించారు. సిసి కెమెరాల పనితీరు మెరుగు పరచాలని, గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాహకులపై కేసులు పెట్టి బైండోవర్ చేయాలని అన్నారు. నిజాయితీగా పనిచేయని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అనురాధ హెచ్చరించారు. ఎసిపి వాసాల సతీష్, హుస్నాబాద్ సర్కిల్ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్‌బిఐ సిఐ కిరన్, శ్రీధర్‌గౌడు, ఎస్ఐలు రామకృష్ణ, మహేశ్, రాజు, విజయభాస్కర్, షెక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

ప్రజాపక్షం/ఇల్లందకుంట: ఇల్లందకుంట మండలంలోని మర్రివానిపల్లి గ్రామంలో క్షేత్రసందర్శనలో భాగంగా వర్షం కారణంగా పంట నష్టపోయిన పొలాలను శుక్రవారం మండల ఏఈవో మమత పరిశీలించారు. ఈ సంధర్భంగా దెబ్బతిన్న పంటలను నేల కొరికిన వరిపైరును పరిశీలించారు. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు కళల గణపతిరెడ్డి, బోడ మహేందర్, తిరుపతిరెడ్డితో పాటు తదితరులున్నారు.

బిసి రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌ది మోసపూరిత వైఖరి

బిసి కమిషన్ చైర్మన్‌కు వినతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: బిసిల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానిది మోసపూరిత వైఖరి అని బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ మేరకు బిసి కమిషన్ పబ్లిక్ హియరింగ్‌పై తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రం సమర్పించారు. చట్టప్రకారం చెల్లుబాటు కాని పద్ధతిలో కులగణన చేస్తున్నారన్నారు. బిసిలపై కాంగ్రెస్ కుట్రపన్నారని, కేవలం రాజకీయంగా ఓటు బ్యాంకుగా వాడుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. రెగ్యులర్ బిసి కమిషన్ ఏర్పాటు చేయకుండా బిసి రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లడం చెల్లదన్నారు. బిసి కులగణన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఒక ప్రహసనం మాత్రమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలను అంతిమంగా మోసం చేయాలన్న కుట్రతోనే చట్టప్రకారం చెల్లుబాటు కాని పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. రెగ్యులర్ బిసి కమిషన్లు ప్రత్యేక చట్టం ద్వారా విద్యా ఉద్యోగాల్లో మాత్రమే బిసిల కులాల జాబితా తయారీ, రూపకల్పన, అమలులో ఉన్న రిజర్వేషన్ల సమీక్ష, వివిధ అంశాలపై నివేదికలను అందిస్తారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో బహున వర్గాలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే బిసిల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసిలకు రిజర్వేషన్లు 42 శాతం ఇస్తామని చేస్తున్న ప్రయత్నాన్నిమద్దతు ఇస్తూనే ప్రభుత్వ మోసపూరిత వైఖరిని ఎండగడుతున్నామన్నారు. బిఆర్ఎస్ మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, మున్సిపల్ చైర్మన్‌లు రుద్రరాజు, రాజేశ్వర్‌రావు,తదితరులున్నారు.

సామాజిక, ఆర్థిక, కుల సర్వేకు సహకారం

రాజన్నసిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి / వేములవాడ : హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలుకాగా, బోయినిపల్లి మండల కేంద్రంలోని 11వ వార్డు, వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ రూరల్ అచ్చన్నపల్లిలో చేపట్టిన సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమారేటర్ బ్లాక్‌లోని ఐదు ఇండ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారులను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా 1నవంబర్ 2024 నుండి 3నవంబర్ 2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఎంపిడివోలు జయశీల, రాజీవ్ మల్హోత్ర, ఎంపివో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు తప్పనిసరి

ఎంఎల్‌సి అభ్యర్థి డా.వి.నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణంలో పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు.ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానన్నారు. స్కిల్ డెవలప్‌మెంట కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానన్నారు.

భార్యను హతమార్చిన భర్త అరెస్టు

డిఎస్‌పి ఉమామహేశ్వరరావు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో భార్య హతమార్చిన భర్త రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ ఉమామహేశ్వర రావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన వెలుమల రమేష్ (35)సం,, అతనికి 2015 వ సంవత్సరంలో రాయికల్ మండలం, అల్లిపూర్ గ్రామానికి చెందిన సునీత(26) తో వివాహం జరిగింది. వారికి ఒక కూతురు(8) ఒక కొడుకు (6) రమేష్ ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళుతూ జీవనం సాగించేవాడు, నెలరోజుల క్రితం రమేష్ , దుబాయ్ నుంచి తిరిగి గ్రామానికి వచ్చాడు, అప్పటి నుండి తన భార్య సునీతను, ఎవరితోనో అక్రమ సంబంధం ఉందని అనుమానించేవాడు, ఆ అనుమానం తోతరుచూభార్య సునీతను కొడుతుండేవాడు, ఇరుగు పోరుగు స్థానికులు వారి వద్దకు వచ్చి నచ్చజెప్పేవారు. అనుమానం ఎక్కవ అవ్వడంతో బుధవారం ఉదయం: 9:20 నిమిషం రమేష్ తన భార్య సునీత ను గోడవ పెట్టుకుని ముక్కపై, ఎడమ కన్ను, పై పిడిగుద్దులు గుద్ది ఆమె గోంతు నొక్కి హతమార్చాడు. మృతురాలి సునీత, తండ్రి మందుల గంగారాజం, పోలీసులకు ఫిర్యాదు చేశాడు, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు రమేష్, ముత్యంపేట ఘగర్ ఫ్యాక్టరీలో తల దాచుకున్నాడని సమాచారం తెలవడంతో కోరుట్ల సీఐ. సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, వారి సిబ్బందితో కలిసి ముత్యంపేట ఘగర్ ఫ్యాక్టరీ వద్ద పట్టుకొని విచారించారు. సునీతను గొంతు నొక్కి హత్య చేశానని నేరం ఒప్పుకోవడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పి ఉమామహేశ్వర్ రావు తెలిపారు. ఈ హత్య కేసును త్వరగా ఛేదించిన కోరుట్ల సిఐ సురేష్ బాబు, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమారష్, సిబ్బందిని డిఎస్పి ఉమామహేశ్వర్ రావు అభినందించారు.

కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం క్షేమం

నేడు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్

ప్రజాపక్షం/ముత్తారం :పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన 51 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.అయితే వీరిలో ముగ్గురు ఇంటర్మీడియట్ చదువుతున్న రేవతి, సునీత, రక్షత కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతోహైదరాబాదు అపోలో ఆస్పత్రికి మూడురోజుల క్రితం తరలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి క్షేమంగానే ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉంటే వారిని శనివారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేస్తారని అధికారులు తెలిపారు.

గడ్డి మందు కారణమా..?

ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గత నెల 27న విద్యార్థులు 51 మంది తీవ్ర అస్వస్థత కు గురైన సంగతి తెలిసిందే.విద్యార్థుల అస్వస్థతకు ప్రధాన కారణం కేజీబీవీ పాఠశాలల ఆవరణలో గడ్డి మందు పిచికారి చేశారని.. అదే గడ్డిని విద్యార్థినులతో తొలగింపచేశారని, అందుకే విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని కొందరు విద్యార్థులు చెప్పడంతో అధ్యాపకుల తీరుపై కొందరు తల్లిదండ్రులు మండిపడ్డారు. నిలదీశారు.

కొరవడిన జిల్లా విద్యాధికారి పర్యవేక్షణ?

ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల తీరుపై పట్టనట్లుగా చూడటమే మరొక కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ముత్తారం మండల వ్యాప్తంగా హైస్కూల్లో 8, ప్రైమరీ పాఠశాలలు 19, యుపిఎస్ పాఠశాలలో 3, ప్రైవేట్ హై స్కూల్ 1, ప్రైవేట్ ప్రైమరీ పాఠశాలలు మూడు ఉన్నవి. అందులో ఒకటి ఆదర్శ పాఠశాల మరొకటి కస్తూర్బా గాంధీ పాఠశాల అయితే జిల్లా విద్యాధికారి మాత్రం ఈ పాఠశాలల వసతులపై తనిఖీలు చేసిన సందర్భాలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల వసతులు, పరిసరాల పరిశుభ్రత, నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యతోపాటు తదితర అంశాలపై జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా నిరుపేద కుటుంబానికి చెందిన తాము తమ పిల్లలను చదువుల కోసం కస్తూర్బా గాంధీ హాస్టల్ కి పంపిస్తే తమ పిల్లలతో పనులు చేయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. పనులు చేయించిన ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదే విషయంపై మండల విద్యాధికారిని వివరణ కోరగా వారు ఫోన్ లో స్పందించలేదు. అనంతరం ఎంఈఓను వివరణ కోరగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో అనారోగ్యానికి గురైన మిగతా ముగ్గురు హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో క్షేమంగానే ఉన్నట్లు, ఈరోజు సాయంత్రం లేదా ఉదయం డిశ్చార్జి అవుతారని, విద్యార్థుల వెంటే కస్తూర్బాగాంధీ పాఠశాల ఎస్ఓ స్వప్న ఉన్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని కోరారు.

ప్రజాపక్షం ఎఫెక్ట్

విద్యార్థులతో పనులు 'ప్రజాపక్షం' ముందే చెప్పింది

ముత్తారం మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులచే పనులు చేయిస్తున్నారనే విషయాలను 'ప్రజాపక్షం' దినపత్రికలో నెల క్రితమే వార్త కథనం ప్రచురితమైనవిషయం తెలిసిందే. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ లేని ప్రదేశంలో విద్యార్థులచే చెట్లను నరికించి అడ్డుగా దడి కట్టించారు. అదే సమయంలో విద్యార్థులతో పనిచేస్తున్న దృశ్యాన్ని ప్రజాపక్షం కెమెరాలో బంధించి వార్త కథనం ప్రచురించింది. కానీ జిల్లా విద్యాధికారి పాఠశాల ఉపాధ్యాయులను మందలించారే తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఉపాధ్యాయులపై ఆ రోజే చర్యలు తీసుకుని ఉంటే ఈ రోజు ఇలా జరిగేది కాదని పలువురు జిల్లా విద్యాధికారి తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, తగిన జాగ్రత్తు తీకోవాలని వారు సూచిస్తున్నారు.

గ్రామీణ రహదారుల నిర్మాణంతో ప్రజారవాణా సులువు

కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాల/దండేపల్లి: గ్రామీణ రహదారుల నిర్మాణంతో ప్రజా రవాణా సులువు అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. దండేపల్లి మండల పరిధిలో రహదారులు, వంతెన నిర్మాణ పనులకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేం సాగర్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మారుమూల గ్రామాలను మండల, జిల్లా కేంద్రానికి అనుసంధానిస్తూ రహదారుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, దండేపల్లి మండల పరిధిలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని చింతపల్లి గ్రామంలో చింతపల్లి నుండి ముత్యంపేట (గుర్రాల బాట) వరకు రూ.1 కోటి 10 లక్షలు, చింతపల్లి నుండి నెల్కి వెంకటాపూర్ వరకు రూ.1 కోటి 30 లక్షల అంచనా వ్యయంతో సిఆర్ఆర్ నిధులతో బిటి రోడ్లు, నర్సాపూర్ గ్రామంలో నెల్కి వెంకటాపూర్ నుండి నర్సాపూర్ రోడ్డుపై 1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో సిఆర్ఆర్ నిధులతో వంతెన నిర్మాణం, గూడెం గ్రామంలో గూడెం చెక్ పోస్ట్ నుండి గోదావరి పుష్కర ఘాట్ వరకు అంచనా వ్యయం 90 లక్షల రూపాయల సిఆర్ఆర్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం, సదానందయ్య ఆలయం నుండి గూడెం బైపాస్ వరకు అంచనా వ్యయం 1 కోటి రూపాయల సిఆర్ఆర్ నిధులతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రానికి రహదారులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జాగర్లముడి ప్రసాద్, మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్, మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు గడ్డం నాగరాణి త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసులు అన్ని రంగాల్లో ముందుండాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : ఖానాపూర్ మండలంలోని సింగపూర్ (గోండుగూడా) గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవంలో పాల్గొన్న,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ పటేల్‌కు దండారి ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 15000 చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విసర్ నుండి దీపావళి వరకు గోండు ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో దండారి పండుగ జరుపుకుంటారన్నారు. ఇలాంటి పండగలోనే కాకుండా అన్ని రంగాల్లో ఆదివాసులు అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ సందర్భంగా,ఎమ్మెల్యే ప్రజలతో గుస్సాడి నృత్యాలు చేసి ఆహ్లాద వాతావరణం నెలకొల్పారు.ఈ కార్యక్రమంలో డిటీడిఓ అంబాజీ,డిసిఎంఓ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి,ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,కాంగ్రెస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు దయానంద్,ఎంపివో రత్నాకర్‌రావు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పనులు నిలిపివేయాలి

కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్: కాగజ్నగర్ మండలంలోని నందిగుడా గ్రామంలో అటవీ శాఖ అధికారులు చేపడుతున్న సర్వేని తక్షణమే నిలిపివేయాలి గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం కాగజ్ నగర్ మండలం నందిగూడా రైతులు తాము సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీ శాఖ అధికారులు సర్వేను చేపట్టొద్దని కలెక్టరేట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేసి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నందిగూడా గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న మా భూములు రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉన్నాయని బౌండరీలు పెడుతున్నారని, తక్షణమే సర్వేని నిలిపివేయాలని కోరారు. సర్వే నం. 13/1 నుండి 13/30 వరకు, 44/1 నుండి 44/25బి వరకు పట్టాలు ఉన్నాయని వాటికి రైతుబంధు డబ్బులు కూడా అందుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆటవీశాఖ అధికారుల సర్వేతో రైతుల కుటుంబాల్లో ఆందోళన నెలకొందని, పూర్వీకుల నుండి వ్యవసాయం చేసుకొంటున్న రైతులను జిల్లా కలెక్టర్ సర్వేని నిలిపివేసేందుకు ఉత్తర్వులు జారీ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సోమయ్య, లక్ష్మణ్, భీమయ్య, సుధాకర్, కేశవ్, మధుకర్, నారాయణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోదావరిలో స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు మృతి

ప్రజాపక్షం/మంచిర్యాల/చెన్నూర్: మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని దుగ్నేపల్లి గ్రామంలో పండగ పూట విషాదం చోటుచేసుకుంది. దీపావళి నోముల కోసం కుటుంబంతో కలిసి స్నానానికి వెళ్లి గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతు అయ్యారు. దీంతో ఆ గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. శుక్రవారం ఉదయం గోదావరి స్నానానికి వెళ్ళిన దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కొండ అశ్విత్ (19), దాసరి సాయి (16) గల్లంతు అవగా విషయం తెలుకున్న సిఐ రవీందర్ ఘటన స్థలానికి వెళ్లి గజ ఈతగాళ్ల సహాయం తో గోదావరి లో గాలింపు చేపట్టారు. సాయంత్రం సమయంలో గళ్ళంతైన వారి మృతదేహాలు వెలికితిశారు. కొండ అశ్విత్ (19) కిష్టంపేట డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా, దాసరి సాయి (16) కరీంనగర్ ఎస్ఆర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారు. మృత్తుల తల్లి దండ్రులు కొండ పోచయ్య, శోభ, దాసరి కృష్ణ, మధులత ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు.

ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాపక్షం/బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలో గురువారం ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడి, దేశ ప్రజల్లో తనదైన ముద్రను వేశారని ఇందిరా స్ఫూర్తితో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మాసాని శేఖర్ రెడ్డి, మంత్రి గణేష్, మాజీ జడ్పిటిసి కొత్తకొండ భాస్కర్, నాయకులు హన్మాండ్లు, మాసాని శ్రీనివాస్ రెడ్డి, బండి సాయిలు యాదవ్, అంబర్ సింగ్, భానుగౌడ్, యూనుస్, ఆనంద్, సాయిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఎంఎల్ఎ వినోద్ అనుచరులకు మావోల హెచ్చరిక

ప్రజాపక్షం/బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ అనుచరవర్గం, రౌడీయిజం, గుండాయిజం, భూకబ్జాలకు పాల్పడుతున్నారని వారిపై తిరుగుబాటు చేసి ఉద్యమించాలని మావోయిస్టు సింగరేణి కోల్ బెల్ట్ కమిటి కార్యదర్శి ప్రభాత్ గురువారం లేఖను విడుదల చేశారు. కెసిఆర్ నియంత పాలనను, బిఆర్ఎస్ నాయకుల అరాచకాలను సహించలేని ప్రజలు రాష్ట్రంలో మార్పును కోరుకున్న క్రమంలో నియోజకవర్గంలో దుర్గం చిన్నయ్య ఆకృత్యాలను సహించలేక ప్రత్యామ్నాయంగా గడ్డం వినోద్ ను గెలిపించి రాజకీయ భిక్షను పెట్టారని మావోల లేఖలో తెలిపారు. ప్రజలకు కృజ్ఞతలో నియోజక వర్గ అభివృద్ధికి ప్రజల సమస్యను పరిష్కారానికి కృషి చేయాల్సిన ఎంఎల్ఎ వినోద్ ఆకలిగ ఉన్నా అనుచరులను బిఆర్ఎస్ వలస వాదులైన దోపిడి దొంగల ముఠాను పార్టీలో చేర్చుకున్నారని ఆరోపించారు.

బెల్లంపల్లిలోని 17 దండారి బృందాలకు రూ.15వేలు పంపిణీ

ప్రజాపక్షం/కాసిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి దీపావళి కానుకగా ఆదివాసి దండారి బృందాలకు 1.50 కోట్లు మంజూరు చేయగ బెల్లంపల్లి నియోజకవర్గంలోని 17 దండారి బృందాలకు శుక్రవారం బెల్లంపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ గడ్డం వినోద్ ఒక్కో దండారి బృందానికి 15వేల రూపాయలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటిడిఒ మడవి గంగారం, కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, ఆదివాసీ నాయకులు ఆడ జంగు, సోయం సూరు, ఆత్రం జంగు, గ్రామ పటేళ్లు, దండారి నిర్వాకులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి రైతన్న ఆగమాగం

ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండలం పరిధిలోని నస్కల్ గ్రామంలో రెండు గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా అతి భారీ వర్షం కురవడంతో వరి ధాన్యం ఆరబెట్టిన రైతులు ఆగమాగం అవుతూ వర్షం వరదల కు ధాన్యం కొట్టుకపోవటం వల్ల లబోదిబోమంటున్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసి వారం రోజులు గడుస్తున్న వరి ధాన్యాన్ని కాంటా చేయకపోవడంతో ఎండిన వడ్లు కూడా తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలే వర్షానికి ముందు వరికోసి ధాన్యం ఎండకు ఆరబెట్టుకొని కాంట వేసే సమయంలో అకాల వర్షం వల్ల మళ్ళీ రైతుకు తీరని బాధనే మిగిలిందని వారు అంటున్నారు. ఎండిన వడ్లు వెంటవెంటనే తరలిస్తే ఇంత నష్టం జరిగేది కాదని రైతులు వాపోతున్నారు. రాబోయే రోజులలో ఎండిన వడ్లను తొందరగా కాంటచేసి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

ప్రణాళికా బద్ధంగా ఇంటింటి సర్వే చేపట్టాలి

కలెక్టర్ వల్లూరి క్రాంతి

ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: ప్రణాళిక బద్ధంగ ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు సంగారెడ్డిలోని శివాజీ నగర్ ,సంగారెడ్డి మండల పరిధిలోని ఇరిగిపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొన్ని ఇండ్లను సందిర్శించిన వారి కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమగ్ర సర్వే లో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక ,ఆర్థిక ,విద్య ఉద్యోగ రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు ,సూపర్వైజర్లు బ్లాక్ ల వారిగా ఇండ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సంగారెడ్డి మన్సిపల్ పరిదిలోని అన్ని ఏర్పాట్లు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. సర్వే కోసం అవసరమైన ఇంటి జాబితా ఫారాలు , స్టిక్కర్లు కలెక్ట్రరేట్ ద్వారా తీసుకోవాలన్నారు. ఇంటి జాబితతా ప్రక్రియను ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మాలో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. ఇంటి జాబితా ఫార లో అన్ని ప్రశ్నలకు నమోదు చేయాలని సూచించారు. ఇంటింటి సర్వే ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం కలెక్టర్ ఇరిగిపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు నమోదు తక్కువగా ఉండటం చూసి ఉపాద్యాయులపై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులునమోదు పెంచడానికి ఉపాద్యాయులు సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, మండల ప్రత్యేకాదికారి ఖాసీం బేగ్, తహసీల్దార్ దేవదాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

ప్రజాపక్షం/మంచిర్యాల/నెన్నెల: మండలంలో గురువారం రాత్రి కురిసిన ఆకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మంచిర్యాల జిల్లా రైతు సంఘం కార్యదర్శి కొండు బానేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతు గత రెండు రోజులుగా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలుల వలన పంట నేలమట్టం అయిందని, రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి వేసిన పంట చేతికందే సమయంలో అర్ధాంతరంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే దిక్కు తోచని స్థితిలో రైతులు దిగులు చెందుతున్నారని, నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పంటనష్టాన్ని వ్యవసాయ అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని డిమాండ్ చేశారు. పత్తికి ఎకరాకు 40వేల రూపాయలు, వరికి ఎకరకు 20వేల రూపాయలు, పెంపుడు జంతువులు మరణిస్తే ఒకదానికి 30వేలరూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు గంట అనిల్, దుర్గం మొండయ్య, కొండు సాయి కుమార్, సునార్కర్ లింగయ్య, దుర్గం ఇస్తారి, మిరం పోశం, సాగర్, దేవయ్య, లింగన్న, దుర్గం పోచమ్మ, మల్లేష్, దుర్గం రాజం, సునర్కర్ శంకర్, దుర్గం పాల్గొన్నారు,

గృహ నిర్బంధంలో అఘోరి

ప్రజాపక్షం/మంచిర్యాల/నెన్నెల: గత కొన్ని రోజులుగా తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన అఘోరి నాగసాధువు ప్రస్తుతం మంచిర్యాల జిల్లాకు చేరడంతో జిల్లాలో టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. మహిళా అఘోరీ తాను శుక్రవారం ఆత్మార్పణ చేసుకుంటానని ప్రకటించిన నేపథ్యంలో పోలీసులు ఆమెను గృహ నిర్బంధంలో ఉంచారు. ముత్యాలమ్మ గుడి వద్ద ఆత్మార్పణం చేసుకుంటానని అఘోరి మాత ప్రకటించిన నేపథ్యంలో ఇంట్లో నుంచి బయటకు రాకుండా పోలీసుల భద్రత ఏర్పాటు చేశారు. గత నెల 29న మహిళా అఘోరీ సంచలన ప్రకటన చేశారు. నవంబర్ 1 శుక్రవారం ఉదయం 9గంటలకు ముత్యాలమ్మ ఆలయం దగ్గర లోక కల్యాణం కోసం ఆత్మార్పణ చేసుకుంటానని ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యి ఆమెను సొంత గ్రామమైన మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం కుశ్నపల్లికి భారీ భద్రత మధ్య తరలించి తల్లిదండ్రులకు అప్పగించారు. స్వంత గ్రామానికి తీసుకువచ్చిన పోలీసులు అఘోరిని గృహ నిర్బంధంలో ఉంచి బయటకు రాకుండ భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. గ్రామం లోకి బయట వారు రాకుండ గ్రామంలో పోలీస్ ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. భక్తులు తరలిరావడం ఆందోళన నేపథ్యంలో అఘోరి ఆత్మార్పణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని భక్తులు చెబుతున్నప్పటికీ అఘోరీ మాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించకపోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. శుక్రవారం రాత్రి అఘోరి కుటుంబ సభ్యులను బెల్లంపల్లి ఎంఎల్ఎ కలిసి వారి సమస్యలను తెలుసుకోనున్నారని ప్రచారం జోరుగా సాగుతుంది.

తప్పిదాలకు తావు లేకుండా పక్కాగా ఇంటింటి సర్వే

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈనెల 6 నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాలో రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవ్వగా క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. బోధన్ మున్సిపల్‌లోని రాకాసిపేట్‌తో పాటు లంగ్డాపూర్ గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలించారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. అధికారులకు, కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్ట్‌ంగ్ చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బంధీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 6 నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్‌మహాతో, మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ తహసీల్దార్ విఠల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/మనోహరాబాద్: మండల కేంద్రమైన మనోహరాబాద్ లో యువ నాయకుడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు, మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మైనంపల్లి రోహిత్ కు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ జావిద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగులపల్లి వెంకటరెడ్డి, మద్దూరి నాగరాజు గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలేవీ...?

జిల్లాలో కోకొల్లలుగా అవినీతి అధికారులు..

విచారణ పేరుతో పక్కదారి పట్టిస్తున్న ఉన్నతాధికారులు...!

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : జిల్లాలోని ప్రజలకు జవాబుదారులుగా ఉండవలసిన అధికారులు..ఆస్తులు కూడగట్టుకునేందుకు ప్రభుత్వమిచ్చే జీతాలు సరిపోవని అక్రమంగా అడ్డ దారులు వెపు అడుగులు వేస్తూ,అందిన కాడికి దోచుకునేందుకు జిల్లాలో అధికారులు చేస్తున్న అవినీతి బాగోతం ఇంత అంతకాదు. ఈ విషయమై అనేకసార్లు వాస్తవాలను ప్రజాపక్షం ప్రతిక ద్వారా ప్రచురించినా జిల్లాస్థాయి అధికారులపై ప్రజాసంఘాల,యూనియన్లు కలెక్టర్లకు విన్నవించుకున్నా కనీసం వారిపై చర్యలు కూడా తీసుకోకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అంగన్వాడీ టీచర్ల వద్ద ఆయల వద్ద నుండి నెల నెలకు వెయ్యి రూపాయల నుండి 2000 వరకు వసూలు చేసిన అధికారిపై ఇంతవరకు చర్యలు తీసుకుకపోవడం పట్ల వారితోపాటు జిల్లా అధికారులకు ఏమైనా మునుపులు ఉంటాయా అనే భావన ప్రజలలో కలుగుతుంది. గతంలో ఆ అధికారిపై డిటిడబ్ల్యు విచారణ చేపట్టినా చర్యలు తీసుకోకపోవడం, అదనపు కలెక్టర్ కు ఈ బాధ్యతలు ఇచ్చి విచారణ చేయించినా ఆ అధికారిపై ఇంతవరకు ఏ చర్య తీసుకున్నారని జవాబుదారీగా లేకపోవడం పట్ల ముదుపులు ఏమైనా ముట్టాయా.. అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. గిరిజన శాఖలో కూడా అక్రమ డిప్యూటేషన్లు,అక్రమ ఏజెన్సీల ద్వారా అధికారులు దోచుకుంటున్నారని బలమైన ఆధారాలతో పాటు కథనాలు ప్రచురించినప్పటికీ జిల్లా యంత్రాంగం ఆ వైపు కన్నెత్తి చూడక పోవడం, గతంలో జిల్లా డిపిఆర్ఓ నకిలీ ఎస్.టి కుల ధ్రువీకరణ పాత్రాలతో ఉద్యోగం చేస్తుందని,మంచిర్యాల జిల్లా నుండి వాస్తవాలను ప్రచురించిన విచారణ పేరుతో సాగదీసి, అధికారిని ఇతర జిల్లాకు బదిలీపై పంపారు. విద్యాశాఖ కార్యాలయంలో అక్రమ డిప్యూటేషన్లపై ఉపాధ్యాయ సంఘాలు అనేక సార్లు ఫిర్యాదులు చేసిన కనీసం దర్యాప్తు జరిపి వాస్తవ వాస్తవాలను తెలుసుకొని చర్యలు తీసుకున్న సందర్భాలు కూడా లేవు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఫర్టిలైజర్ యజమాన్యాల వద్ద నుండి అక్రమంగా డబ్బులు తీసుకుని, అధిక ధరలకు ఫర్టిలైజర్స్ అమ్ముతున్నారని, రైతుల శ్రమను దోచుకుంటున్నారని రైతు సంఘాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేసినా వ్యవసాయ శాఖ అధికారి పై కనీసం దర్యాప్తు కూడా చేపట్టని పరిస్థితి, ఇలా చెప్పుకుంటూ పోతే జిల్లాలో అనేక అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

కలెక్టర్లకు ప్రజా సంఘాలు, వివిధ సంఘాల, యూనియన్లు ఫిర్యాదులు చేసినా తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. జిల్లా అధికారులు అవినీతికి పాల్పడినా కాపాడుకునేందుకే అధికారులు అధికారులకు అండగా నిలిచారా.. సాయపడుతున్నారని విమర్శలు కూడా లేకపోలేదు. నిర్మల్ జిల్లాలో విపరీతమైన కరప్షన్ జరుగుతుందని, అనేకసార్లు ఏసీబీ అధికారులు కూడా దాడులు చేసిన సందర్భాలు లేకపోలేదు. ఒక్క నెలలోనే రెండు సార్లు జిల్లాలో ఏసీబీ తాసిల్దార్ కార్యాలయలపై దాడులు చేసి అరెస్టు చేసిన సందర్భలు, స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కూడా తప్పుడు పత్రాలు ఉన్నా, సరైన పత్రం లేకపోయినా రిజిస్ట్రేషన్లు చేస్తూ అక్రమంగా దోపిడి జరుగుతున్నా కనీసం ఆ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించి అధికారులపై చర్యలు తీసుకున్న దాఖలు లేవు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు కబ్జాలకు కలెక్టర్లే కారణమంటూ సామాన్య ప్రజలు బేంబేలెత్తి మొరపెట్టుకున్నా సమస్యలు పరిష్కారం జరగడం లేదు, హైకోర్టు నోటీసులతో తొలగించిన సందర్భాలు, ఎస్సారెస్పీ ప్రాజెక్టులో ముంపుకు గురైన గ్రామాలలో అక్రమంగా దాదాపు 100 ఎకరాలపైగా డివన్ పటా భూములను బినామీ పేర్లతో పట్టాలు చేయించుకున్నారని, ఆయా రాజకీయ పర్టీలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కరించకపో

రాష్ట్రంలో రెండు రోజులు వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం వరకు ఎండ ఉండగా మూడు గంటల తర్వాత వాతావరణంలో భారీ మార్పు కనిపించింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఆకాశం మే ఘావృతమైంది. దీంతో చిరుజల్లులుగా ప్రారంభమైన వర్షం గంట పాటు ఎకధాటిగా కురిసింది. కూకట్‌పల్లి, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీ, సికింద్రాబాద్, మల్కాజిగిరి, బోయిన్‌పల్లి, బేగంపేటలో వర్షం దంచికొట్టింది. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, మెహిదీపట్నం, మలక్‌పేట్, చార్మినార్, ఒ యు, మణికొండ ప్రాంతాల్లోనూ భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భా రీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నీరు రోడ్లపై నిలిచిపోయింది. బంజారాహిల్స్, పంజాగుట్టలలో భారీ వర్షం కురవడంతో వరద నీరు రోడ్లపైకి చేరి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నేటి లాంచీ ప్రయాణం షురూ..

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. ప్రయాణికుల కోసం టూర్ ప్యాకేజీకి సంబంధించిన ఇతర వివరాలు, బుకింగ్ కోసం ttps://tourism.telangana.gov. in/ వెబ్ సైట్‌ను సందర్శించి, పూర్తి వివరా లు తెలుసుకోవాలని సూచించారు. సోమశిల నుంచి శ్రీశైలం వరకు అలాగే నాగర్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు సింగిల్ రైడ్‌తో పాటు రౌండప్ క్రూయిజ్ జర్నీ ధరలను నిర్ణయించారు. ఈ రెండు వేర్వేరు ప్యాకేజీలకు ఒకే రకమైన టికెట్ ధరలే వర్తిస్తాయని తెలిపారు. సింగిల్ జర్నీలో పెద్దలకు రూ.2000, చిన్నారులకు రూ.1,600, రౌండప్ (రానుపోను) జర్నీలో పెద్దలకు రూ.3,000, పిల్లలకు రూ.2,400 గా ధరను నిర్ణయించారు. ఈ ప్యాకేజీలో లాంచీ ప్రయాణంతోపాటు టీ, స్నాక్స్ అందించనున్నారని తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com